RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:152 హైదరాబాద్, శుక్రవారం,13 డిసెంబర్ 2024 పేజీలు: 12 వెల: 1.00

## జమిలి ఎన్నికలకు

# కేంద్ర కేబినెట్ ఆమోదం





: జమిలి ఎన్నికలకు సంబంధించి మరో ముందడుగు పడింది. వీటికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే (జమిలి ఎన్నికల ముసాయిదా బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం ఉందని సంబంధిత వర్గాల సమాచారం. దీంతో కీలక బిల్లులు సభ ముందుకు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో 13, 14 తేదీల్లో తప్పనిసరిగా సభకు హాజరు కావాలని తమ ఎంపీలకు భాజపా, కాంగ్రెస్‌లు విప్ జారీ చేశాయి.

జమిలి ఎన్నికలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతోన్న వేళ.. దీనిపై ఏకాభిప్రాయం సాధించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. విస్తృత సంప్రదింపుల కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీ కి ఈ బిల్లును సిఫార్సు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. దీని ద్వారా వివిధ రాష్ట్రాల శాసనసభ స్పీకర్లతోనూ సంప్రదింపులు జరిపేందుకు ప్రభుత్వం ఆసక్తిగా ఉన్నట్లు సమాచారం. దీంతోపాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అన్ని భాగస్వామ్య పక్షాలకు అవకాశం కల్పించనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

పార్లమెంటు నుంచి పంచాయతీ వరకు అన్ని ఎన్నికలనూ ఒకేసారి నిర్వహించడంపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో రూపొందించిన నివేదికను భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు ఈ ఏడాది మార్చిలో అందించారు. అనంతరం కోవింద్ కమిటీ ఇచ్చిన సిఫార్సులకు కేంద్ర మంత్రివర్గం ఈ సెప్టెంబరులోనే పచ్చజెండా ఊపింది. తాజా పార్లమెంటు సమావేశాల్లోనే ఈ బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టాలని భావిస్తోన్న ప్రభుత్వం.. తాజాగా కేంద్ర కేబినెట్‌లో ఆమోదముద్ర వేసింది.

దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల ప్రతిపాదనలను 30కిపైగా పార్టీలు సమర్థించగా.. కాంగ్రెస్ సహా 15 పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. ఈ ప్రతిపాదన ఆచరణాత్మకమైనది కాదని కాంగ్రెస్ పేర్కొంటోంది. తమ పార్టీ జమిలి ఎన్నికలకు మద్దతివ్వడం లేదని, ప్రజాస్వామ్యం మనుగడ సాగించాలంటే ఎప్పుడు అవసరమైతే అప్పుడు ఎన్నికలు నిర్వహించాలని వాదిస్తోంది.

# సీఎం రేవంత్ ఆ కేసులు వాపస్ తీసుకోవాలి

నందినగర్: లగచర్ల విషయంలో రేవంత్ రెడ్డి తన కిరీటం పడిపోయినట్లు వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. బేషజానికి పోకుండా లగచర్ల కేసులు ఎత్తేసి.. రైతులను విడుదల చేయాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఇవాళ( గురువారం) నందినగర్‌లోని తన నివాసంలో మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ఈగోకు పోవటంతో.. గిరిజన రైతుల ప్రాణాలకు మీదకొచ్చిందని అన్నారు. జైల్లో ఉన్న



హీర్యానాయక్‌కు గుండెపోటు వస్తే.. కుటుంబ సభ్యులకు తెలియనీయకుండా ఉంచటం దారుణమని అన్నారు. గుండెపోటు వచ్చిన వ్యక్తిని అంబులెన్స్‌లో తీసుకురాకుండా.. బేడీలు వేసి ఆస్పత్రికి తీసుకురావటం అమానవీయమని చెప్పారు. తీవ్రవాదులకు మాత్రమే బేడీలు వేయాలన్న నిబంధన ఉందని.. రైతులకు కాదని ఆవేదన వ్యక్తం చేశారు. బేడీల అంశాన్ని గవర్నర్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పరిగణలోకి తీసుకోవాలని తెలిపారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జోక్యం చేసుకుని .. కేసులు వాపస్ తీసుకునేలా రేవంత్‌రెడ్డిను మందలించాలని అన్నారు. లగచర్ల రైతులు జైల్లో మగ్గుంతుంటే.. రేవంత్ జైపూర్ విందులు, వినోదాల్లో మునుగుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి ప్రెస్టేజ్‌కి పోయి పట్నం నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేయించారని మండిపడ్డారు.

అదానీ, అల్లుడు కోసం పేదల భూములను రేవంత్ రెడ్డి గుంజుకుంటున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి అనే అహంకారితో గిరిజన, దళిత రైతులు నెల రోజుల నుంచి జైల్లో మగ్గుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. హీర్యానాయక్ , రాఘవేంద్ర, బసప్పకు అనే రైతుల ఆరోగ్యం క్షీణిస్తోందన్నారు. తనమీద దాడి జరగలేదని స్థానిక కలెక్టర్ హుందాగా వ్యవహరించారని చెప్పారు. రైతుల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని స్వయంగా కలెక్టర్ దాడి జరగలేదని చెబుతున్నారని అన్నారు. లగచర్ల రైతులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మానవీయకోణంలో నిర్ణయం తీసుకోవాలని కేటీఆర్ తెలిపారు.

కలెక్టర్‌పై దాడి ఎలా జరిగిందంటే..

కాగా.. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం లగచర్ల, పోలేపల్లిలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం వెళ్లిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై గ్రామస్తులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనకు సంబంధించి బీఆర్ఎస్ నేతలతోపాటు పలువురిపై పోలీసులు ఇప్పటికే కేసులు నమోదు చేశారు. జిల్లా కలెక్టర్‌పై దాడికి దిగేలా ప్రజలను రెచ్చగొట్టిన వ్యక్తిని పోలీసులు గుర్తించారు. నిందితుడు పట్నం నరేందర్ రెడ్డి ప్రధాన అనుచరుడు సురేశ్ అని పోలీసులు స్పష్టం చేశారు. ఈ దాడి జరిగే సమయానికి ముందు పట్నం నరేందర్ రెడ్డితో పదుల సంఖ్యలో ఫోన్ కాల్ చేసి సురేశ్ మాట్లాడినట్లు పోలీసులు తెలిపారు. ఇక పట్నం నరేందర్ రెడ్డి సైతం.. ఓ వైపు సురేశ్‌తో మాట్లాడుతూనే.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌తో ఫోన్లో మాట్లాడినట్లు తెలుస్తోంది. ఈ అంశాన్ని వెలుగులోకి తీసుకు వచ్చేందుకు డీజీపీ ఇప్పటికే సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారు. పట్నం నరేందర్ రెడ్డికి ప్రధాన అనుచరుడుగా ఉన్న సురేశ్‌పై ఇప్పటికే అత్యాచారం కేసుతో సహా వివిధ కేసులు సైతం నమోదయ్యాయి. అయితే గతంలో సురేష్‌పై నమోదు అయిన కేసులను తొలగించేందుకు పట్నం నరేందర్ రెడ్డి కీలకంగా వ్యవహరించినట్లు పోలీసుల విచారణలో బహిర్గతమైంది.

# రైతుకు బేడీలు వేయాల్సిన అవసరం

# ఏమొచ్చింది?.. సీఎం సీరియస్



హైదరాబాద్: లగచర్ల దాడి కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న రైతు హీర్యానాయక్‌కు సంగారెడ్డి జైలులో వైద్య పరీక్షల సమయంలో ఛాతీనొప్పి వచ్చింది. జైలు నుంచి ఆస్పత్రికి తరలిస్తుండగా రైతు హీర్యానాయక్‌కు బేడీలు వేసి తీసుకెళ్లిన ఘటనపై సీఎం రేవంత్ తీవ్రంగా స్పందించారు. రైతుకు బేడీలు వేసి ఆస్పత్రికి తీసుకెళ్లాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులతో మాట్లాడిన సీఎం.. ఘటనపై ఆరా తీశారు. విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు. ప్రజాప్రభుత్వం ఇలాంటి చర్యలను సహించదని హెచ్చరించారు. హీర్యా నాయక్‌కు మెరుగైన వైద్యం అందించాలని సీఎం ఆదేశించారు.

ఛాతీనొప్పి రావడంతో రైతు హీర్యానాయక్‌కు మొదట సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందించారు. ప్రస్తుతం హీర్యానాయక్ ఆరోగ్యం నిలకడగా ఉందని సంగారెడ్డి ఆసుపత్రి సూపరింటెండెంట్ అనిల్ కుమార్ తెలిపారు. హార్ట్ బీట్ కొంచెం తక్కువగా ఉందని, గతంలో కూడా గుండె నొప్పి వచ్చిందని చెప్పడంతో మెరుగైన చికిత్స కోసం పంజాగుట్ట నిమ్స్‌కు రిఫర్ చేశామని చెప్పారు. నిమ్స్ ఎమర్జెన్సీ విభాగంలో రైతుకు చికిత్స అందిస్తున్నారు.

పోలీసుల తీరుపై కేటీఆర్ ఆగ్రహం

రైతు హీర్యానాయక్‌కు గుండెనొప్పి వస్తే బేడీలు వేసి జైలు నుంచి ఆసుపత్రికి తరలించడం క్షమార్హం కాదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. అంబులెన్స్‌లో తీసుకురావాల్సిన వ్యక్తిని బేడీలు వేసి తీసుకురావడం ఏ మేరకు సబబని ప్రశ్నించారు. రైతులను కస్టడీలో చిత్రహింసలు పెట్టారని మేజిస్ట్రేట్ ముందు చెబితే.. కుటుంబ సభ్యులను కూడా కొడతామని బెదిరించారని కేటీఆర్ ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాట వినకపోవడమే వారు చేసిన తప్పా? అని నిలదీశారు.

అన్నం పెట్టే రైతుకు బేడీలు వేస్తారా?: హరీశ్‌రావు

దేశానికి అన్నం పెట్టే రైతన్నకు బేడీలు వేశారని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనారోగ్యంతో ఉన్న రైతుకు బేడీలు వేసి ఆసుపత్రికి తీసుకెళ్లడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. రైతు హీర్యానాయక్ ఉగ్రవాదా? దోపిడీ దొంగా? అని ప్రశ్నించారు. రైతుల భూములు లాక్కుంటారు.. తిరగబడితే అరెస్టులు చేస్తారని ఆరోపించారు.

# మోహన్‌బాబు మరో ఆడియో విడుదల..

# నిజ జీవితంలో నటించాల్సిన అవసరం లేదు



హైదరాబాద్: తాను జర్నలిస్ట్‌ను కొట్టాలని దైవసాక్షిగా అనుకోలేదని సినీ నటుడు మోహన్‌బాబు అన్నారు. ఈ మేరకు గురువారం ఓ ఆడియో ప్రకటన విడుదల చేశారు. తన ఇంట్లోకి దూసుకొచ్చేది జర్నలిస్టులా కాదా? అన్న విషయం తనకు తెలియదన్నారు. జరిగిన ఘటన పట్ల చింతిస్తున్నట్లు ( ప్రకటించారు.

"కుటుంబ సమస్యల్లో ఎవరైనా జోక్యం చేసుకోవచ్చా? ప్రజలు, రాజకీయ నాయకులు ఆలోచించాలి. పత్రికా సోదరులు నాలుగు రోజుల నుంచి మా ఇంటి ముందు మనుషులు, వ్యానులు పెట్టుకుని ఉండటం ఎంత వరకూ కరెక్ట్. దయ చేసి నా సమస్యను నేను పరిష్కరించుకుంటానని చెప్పాను. సమస్యను పెంచుకుంటూ పోవద్దని కోరాను. మీడియా వారిపై దాడి చేయాలని దైవసాక్షిగా అనుకోలేదు. నా ఇంట్లోకి దూసుకొచ్చేవాళ్లు మీడియా వాళ్లా? ఇంకా ఎవరైనా ఉన్నారో నాకు తెలియదు. మీడియాను అడ్డుపెట్టుకొని నాపై దాడి చేసే అవకాశం ఉందని ఆలోచించా. మైకు తీసుకొచ్చి నా ముఖంపై పెట్టారు. కొద్దిగా ఉంటే నా కంటికి దెబ్బ తగిలేది. చీకట్లో ఘర్షణ జరిగింది. నేను కొట్టిన దెబ్బ అతనికి తగిలింది. మీడియా ప్రతినిధికి తగిలిన దెబ్బకు నేను బాధపడుతున్నాను. ఆ మీడియా ప్రతినిధి నాకు తమ్ముడి లాంటివాడు. అతని భార్యాబిడ్డల గురించి ఆలోచించా. నా బాధ గురించి ఎవరూ ఆలోచించలేదు. నేను సినిమాల్లో నటిస్తాను తప్ప నిజ జీవితంలో నటించాల్సిన అవసరం నాకు లేదు."

"నాకున్న ఒక్కటే ధైర్యం.. సాహసం. నీతిగా, ధర్మంగా బతకాలన్నదే నా ఆలోచన. గేటు బయట అసభ్యకరంగా ప్రవర్తించి కొట్టి ఉంటే నాపై 50 కేసులు పెట్టుకోవచ్చు, నన్ను అరెస్టు చేసుకోవచ్చు. నేనే పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి అరెస్టు అయ్యే వాణ్ని. నా ఇంట్లోకి వచ్చి నా ఏకాగ్రతను, ప్రశాంతతను భగ్నం చేశారు. నా బిడ్డే (%ఖీఅష్ట్రబ ఖీఅశీ%) నా ప్రశాంతతను చెడగొడుతున్నాడు. మేం కూర్చొని మాట్లాడుకుంటాం. ఏదో ఒక రోజు మా సమస్య పరిష్కారం అవుతుంది. కుటుంబసభ్యుల గొడవకు మధ్యవర్తులు అవసరం లేదు. నేను ఎన్నో సేవా కార్యక్రమాలు చేశాను. అవన్నీ మరిచిపోయి నేను కొట్టిన విషయం ప్రస్తావిస్తున్నారు. నేను కొట్టిన విషయం తప్పే, కానీ ఏ సందర్భంలో కొట్టానో ఆలోచించాలి. మీకు టీవీలు ఉండొచ్చు, నేను కూడా రేపు టీవీ పెట్టొచ్చు. నేను మీడియా ప్రతినిధిని కొట్టినందుకు చింతిస్తున్నాను. (%వీశీష్ట్రుఅ దీుఎబాౌ్ఖఎ శీఅ వీవఎఱు%) నేను కొట్టింది వాస్తవమే, అసత్యం కాదు" అని మోహన్‌బాబు అన్నారు.

# హైదరాబాద్‌లో భారీ దోపిడీ..

# ఇంట్లోకి చొరబడి 2.5కిలోల బంగారం అపహరణ



హైదరాబాద్: దోమలగూడ పరిధి అరవింద్ కాలనీలో భారీ దోపిడీ జరిగింది. బంగారం వ్యాపారి ఇంట్లో నుంచి 2.5 కిలోల బంగారం ఎత్తుకెళ్లారు.

సినీ ఫక్కీలో వ్యాపారి రంజిత్, అతని సోదరుడి ఇళ్లలోకి చొరబడిన 10 మంది దుండగులు కత్తులు, తుపాకులతో బెదిరించారు.

లాకర్‌లోని రూ. 2.5 కిలోల బంగారం, మూడు ఫోన్లు, ఐ ట్యాబ్, సీసీటీవీ డీవీఆర్ అపహరించారు. దుండగుల దాడిలో వ్యాపారి రంజిత్‌కు గాయాలయ్యాయి.

భారత శక్తి
VOICE OF INDIAN

## ఉపరాష్ట్రపతిపై అవిశ్వాసమా

రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ సభలో అత్యంత పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని ఇండియా కూటమి పార్టీలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. రాజ్యసభ ఛైర్మన్‌గా వ్యవహరించే ఉపరాష్ట్రపతిపై ఈ విధంగా అవిశ్వాసాన్ని ప్రకటించడం దేశ చరిత్రలో ఇదే మొదటిసారి. ఈ తీర్మానం నెగ్గడానికి కావలసిన బలం విపక్షాలకు లేకపోయినా, పార్లమెంట్ విలువలను కాపాడడానికి, రాజ్యాంగ పరిరక్షణ, సభ్యుల హక్కుల కోసం ఈ నిర్ణయం తీసుకోవలసి వచ్చిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (ఇన్‌ఛార్జి కమ్యూనికేషన్స్) జైరాం రమేశ్ అభిప్రాయాన్ని వెలిబుచ్చడం ఈ సందర్భంగా గమనించవలసి ఉంది. ఇది వ్యక్తులకు వ్యతిరేకంగా కాదని, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం జరుగుతున్న పోరాటమని ఇండియా కూటమి నేతలు స్పష్టం చేస్తున్నారు. ఈ నిర్ణయం బాధాకరమే అయినా పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అవిశ్వాసం పెట్టినట్టు ఇండియా కూటమి పేర్కొంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 67 (బి) ప్రకారం కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్ (రాజ్యసభ) తీర్మానం ద్వారా ఉపరాష్ట్రపతిని పదవి నుంచి తొలగించవచ్చు. అయితే తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు సభలోని సభ్యుల్లో మెజారిటీ ఆమోదించాల్సి ఉంటుంది. తీర్మానాన్ని ప్రతిపాదించడానికి కనీసం 50 మంది సభ్యులైనా ఉండాలి. అయితే ఇండియా బ్లాక్‌కు చెందిన 60 మందికి పైగా సభ్యులు ఈ తీర్మానంపై సంతకాలు చేశారు. సంతకాలు చేసిన వారిలో రాష్ట్రీయ జనతాదళ్, తృణమూల్ కాంగ్రెస్, సిపిఐ, జార్ఖండ్ ముక్తి మోర్చా, ఆమ్‌ఆద్మీ పార్టీ, డిఎంకె పార్టీలకు చెందిన ఎంపిలు ఉన్నారు. అయితే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ, ఇతర పార్టీల ఫ్లోర్ లీడర్లు తీర్మానంపై సంతకాలు చేయలేదు. ఉపరాష్ట్రపతికి వ్యతిరేకంగా తీర్మానం ప్రతిపాదించడానికి ఈ ఏడాది ఆగస్టులో కూడా ప్రతిపక్షాలు ప్రయత్నించాయి. ఈ తీర్మానం రాజ్యసభతో పాటు లోక్‌సభలో కూడా ఆమోదం పొందవలసి ఉంటుంది. ఈ మేరకు ఉభయసభల్లో మెజారిటీని సాధించడం చాలా కీలకం. సాధారణంగా ప్రభుత్వంపై విశ్వాసం కోల్పోయినప్పుడు, దాని పాలనా సామర్థ్యాన్ని సవాల్ చేయడానికి ప్రతిపక్షాలకు రాజ్యాంగం కల్పించిన హక్కే అవిశ్వాస తీర్మానం. అవిశ్వాస తీర్మానం నెగ్గితే ప్రభుత్వం దిగిపోవాల్సి ఉంటుంది. కానీ ఇప్పుడు ప్రభుత్వంపై అవిశ్వాసం కాదు, రాజ్యసభ ఛైర్మన్ అయిన ఉపరాష్ట్రపతి పక్షపాత వైఖరిపైన అవిశ్వాసం. మనదేశంలో సాధారణంగా లోక్‌సభలోనే ప్రభుత్వంపై లేదా ప్రధాన మంత్రి పైన లేదా కేబినెట్ మంత్రుల పైనా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం చూస్తుంటాం. అవిశ్వాస తీర్మానానికి సభ్యులు మద్దతు ఇచ్చిన తరువాత స్పీకర్ సెలవు మంజూరు చేయవచ్చు. రాజ్యసభలో ఎన్‌డీఏకి పూర్తి మెజారిటీ ఉందని.. ఈ తీర్మానాన్ని తిరస్కరించడం ఖాయమని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు వ్యాఖ్యానించారు. 'రాజ్యసభ ఛైర్మన్ మనకు మార్గదర్శి. సభ సజావుగా నడిచేందుకు ఆయన చెప్పేది అందరూ వినాలి. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఎల్లప్పుడూ ఛైర్మన్‌ను అవమానిస్తుంటాయి' అని ధ్వజమెత్తారు. విపక్షాలకు రాజ్యాంగ నియమాలు తెలియవని.. ఉపరాష్ట్రపతిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టరాదని బీజేపీ ఎంపీ దినేశ్ శర్మ అన్నారు. 67(బీ) అధికరణ ప్రకారం అభిశంసన తీర్మానం మాత్రమే ప్రవేశపెట్టాలని చెప్పారు. ధన్‌ఖడ్‌పై ఒత్తిడి తేవడానికి విపక్షం ప్రయత్నిస్తోందన్నారు. టీఎంసీ ఎంపీ సాగరిక ఘోష్ మాట్లాడుతూ.. ఈ తీర్మానం ఆమోదానికి తగిన సంఖ్యాబలం తమకు లేదని.. కానీ ఇది పార్లమెంటరీ ప్రజాస్వామ్యం కోసం పోరాడేందుకు బలమైన సందేశంగా పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఏ వ్యక్తిపైనా తమకు ఎలాంటి వ్యతిరేకతా లేదన్నారు. లోక్‌సభలోని నిబంధనలు ప్రకారం 16వ ఎడిషన్‌లోని రూల్ 198 లోని సబ్‌రూల్ (2). (3) కింద తీర్మానంపై చర్చ కోసం ఒకటి రెండు రోజులు కేటాయిస్తుంటారు. ఆ తరువాత దీనిపై ఓటింగ్‌లో తీర్మానానికి అనుకూలంగా మెజారిటీ సభ్యులు ఓటు వేస్తే అది ఆమోదం పొందుతుంది. మనదేశంలో ఈ అవిశ్వాస తీర్మానాలు ఎక్కువగా ప్రధాన మంత్రులపైనే జరిగాయి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు లోక్‌సభలో 27 అవిశ్వాస తీర్మానాలు ప్రవేశపెట్టారు. కానీ వీటిలో ఏ ఒక్కటీ నెగ్గలేదు. అయితే 1979 జులైలో మొరార్జీదేశాయ్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా, దానిపై ఓటింగ్ జరగకముందే ఆయన ప్రధాని పదవికి రాజీనామా చేశారు. అయితే అధికారంలో ఉన్న ప్రభుత్వంపై సభలో ప్రవేశపెట్టిన విశ్వాస తీర్మానాలు మాత్రం మూడు సార్లు ఓడిపోయి ప్రభుత్వాలు పడిపోయాయి. భారత ప్రధానుల్లో ఇందిరాగాంధీ ఎక్కువ అవిశ్వాస తీర్మానాలను 15 వరకు ఎదుర్కొన్నారు. ఇందిరాగాంధీపై తొలి అవిశ్వాసాన్ని 1966లో ఆమె అధికారంలోకి రాగానే కమ్యూనిస్టు నేత హీరేంద్రనాథ్ ముఖర్జీ ప్రవేశపెట్టారు. కేవలం 61 మంది ఎంపిలే మద్దతు ఇవ్వగా, 270 మంది వ్యతిరేకించారు. 1966లోనే ఆమెపై రెండో అవిశ్వాసం వచ్చింది. తరువాత 1967, 1968( రెండు సార్లు), 1969, 1970, 1973, 1974 (రెండు సార్లు ), 1975 (రెండు సార్లు రెండోసారి ఎమర్జెన్సీ విధింపునకు కేవలం నెల రోజుల ముందు) 1976, 1978, 1981 (రెండు సార్లు), 1982 లో ఇందిరపై అవిశ్వాస తీర్మానాలు వచ్చాయి. 1976లో ఇందిర ప్రభుత్వంపై బిజెపి అగ్రనేత వాజ్‌పేయ్ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినా, కేవలం 162 మంది మాత్రమే మద్దతు ఇచ్చారు. 257 మంది వ్యతిరేకించడంతో తీర్మానం వీగిపోయింది. స్వతంత్ర భారత చరిత్రలో మొట్టమొదటిసారి చైనా భారత యుద్ధం జరిగిన తరువాత 1963లో అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జెబి కృపలానీ లోక్‌సభలో మొట్టమొదటిసారి అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. నెహ్రూ మాదిరిగానే రాజీవ్ గాంధీ, విపి సింగ్, హెచ్‌డి దేవగౌడ, అటల్ బిహారీ వాజ్‌పేయ్, మన్మోహన్ సింగ్ ఒక్కొక్కసారి మాత్రమే అవిశ్వాస తీర్మానాలను ఎదుర్కొన్నారు. దేశ చరిత్రలో 2023 ఆగస్టు వరకు 31 అవిశ్వాస తీర్మానాలు ప్రవేశపెట్టినట్టు రికార్డయింది. అప్పటి ప్రధానులు లాల్‌బహదూర్ శాస్త్రి, పివి నరసింహరావు మూడేసి సార్లు, మొరార్జీ దేశాయ్, నరేంద్ర మోడీ రెండేసి సార్లు అవిశ్వాసాన్ని ఎదుర్కొన్నారు. 1999 ఏప్రిల్‌లో అప్పటి ప్రధాని వాజ్‌పేయ్ ఒకే ఒక్క ఓటు (269-270) తేడాతో అవిశ్వాస తీర్మానంలో ఓడిపోవలసి వచ్చింది. విపిసింగ్, హెచ్‌డి దేవెగౌడ కూడా అవిశ్వాసం తీర్మానంలో నెగ్గుకు రాలేకపోయారు. 2018, 2023లో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రెండు సార్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినా బయటపడగలిగారు.

# పర్యాటకానికి ఊతమిచ్చేనా

విజయవాడ, డిసెంబర్ 12,

ఏపీ నూతన టూరిజం పాలసీని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి, ఉపాధి కల్పన లక్ష్యంగా కొత్త టూరిజం పాలసీని అమల్లోకి తెస్తున్నట్లు స్పష్టం చేసింది. సరైన ప్రోత్సాహం, నిధుల కేటాయింపుతో టూరిజాన్ని మరింత ముందుకు తీసుకెళ్లొచ్చన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. రాష్ట్రాలకు ఆదాయాన్ని తెచ్చే శాఖల్లో టూరిజం ఒకటి. సరైన మౌలిక సదుపాయాలు కల్పిస్తే టూరిజం నుంచి అధిక ఆదాయం పొందవచ్చనేదానికి కేరళ ఒక ఉదాహరణ నిలుస్తోంది. ఆ రాష్ట్ర ఆదాయంలో టూరిజంకు ప్రత్యేక స్థానం ఉంది. అలాగే ఆంధ్రప్రదేశ్ లో సైతం టూరిజం అభివృద్ధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. దేశంలోనే ప్రసిద్ధి చెందిన ఆలయాలు, బీచ్ లు, టూరిస్ట్ ప్రదేశాలకు ఏపీ కేంద్రంగా ఉంది. అయితే సరైన ప్రోత్సాహం లేక పర్యాటక అభివృద్ధికి నోచుకోవడంలేదు. గత ప్రభుత్వాలు సంక్షేమంపై దృష్టి పెట్టి, టూరిజాన్ని నిర్లక్ష్యం చేశాయనేది నిపుణుల అభిప్రాయం. టూరిజాన్ని ఆదాయ మార్గంతో పాటు ఉపాధి కల్పన వనరుగా చూడాలని ప్రభుత్వాలకు సూచిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిరుమల, శ్రీశైలం, విశాఖ బీచ్ లు, అరకు లోయ, కోనసీమ అందాలు ఇలా ఎన్నో పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి. అయితే అవసరమైన నిధులు కేటాయించి ప్రోత్సహిస్తే... కేరళ తరహాలో ఏపీ కూడా పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందుతుందనే వాస్తవం. ఆ దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుంది. రానున్న ఐదేళ్లు (2024-29) ఏపీ టూరిజం పాలసీని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసింది. రాష్ట్ర ఆర్థిక వృద్ధి, ఉపాధి కల్పన అంశాలే లక్ష్యంగా నూతన టూరిజం పాలసీని అమల్లోకి తెస్తున్నట్లు స్పష్టం చేసింది. ఏపీలో పర్యాటక ప్రాజెక్టులకు సంబంధించి మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా నూతన పాలసీ ఉంటుందని పేర్కొంది. ఎకో టూరిజం, క్రూయిజ్ టూరిజం, బీచ్ సర్క్యూట్‌లు, బ్యాక్ వాటర్ టూరిజాన్ని ప్రోత్సహించేందుకు నూతన పాలసీ అనువుగా ఉంటుందని ప్రభుత్వం తెలిపింది. ఈ రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు పర్యాటక పాలసీ ఉంటుందని తెలిపింది. పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా కల్పించడం, పర్యాటక ప్రాంతాలను మరింత అభివృద్ధి చేయడం, విదేశీ టూరిస్టులను ఆకర్షించేందుకు నూతన పాలసీని రూపొందించింది. విశాఖపట్నం, అరకు వ్యాలీ, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతి ప్రాంతాల్లో ఏడు యాంకర్ హబ్ లు ఏర్పాటు చేయబోతున్నట్లు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఇటీవల తెలిపారు. అమరావతి-నాగార్జున కొండ, విశాఖపట్నం- తొట్లకొండ ప్రాంతాల్లో బుద్ధిస్ట్ సర్క్యూట్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ద్వాదశ జ్యోతిర్లింగాలు, అష్టాదశ శక్తిపీఠాలు, శైవక్షేత్రాలు ఆలయాలను కలిపేలా 10 సర్క్యూట్ లు ఏర్పాటు చేస్తామన్నారు. కోస్టల్ టూరిజం సర్క్యూట్ లో భాగంగా విశాఖ, కాకినాడ, శ్రీకాకుళం, నెల్లూరు, మచిలీపట్నం ప్రాంతాల్లో ఐదు బీచ్ సర్క్యూట్ లు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. రివర్ టూరిజం సర్క్యూట్, 2 క్రూయిజ్ టూరిజం సర్క్యూట్ లను అభివృద్ధి చేస్తామన్నారు. శ్రీకాకుళం-విశాఖ, తూర్పుగోదావరి- గుంటూరు, కర్నూలు-నెల్లూరులలో ఎకో టూరిజం సర్క్యూట్ లు ఏర్పాటు చేస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ లో టూరిజం అభివృద్ధి మరిన్ని అవకాశాలు ఉన్నాయని నిపుణులు అంటున్నారు. సుదీర్ఘమైన సముద్ర తీరం, పచ్చని వాతావరణం, ప్రముఖ ఆలయాలు,నదుల్లో బోటింగ్, ఇతర రాష్ట్రాలు దేశాలతో సులభమైన కనెక్టివిటీ.. ఇలా టూరిజానికి అనుకూలమైన ఎన్నో అంశాలు ఏపీలో ఉన్నాయి. వీటన్నింటికీ ప్రభుత్వ ప్రోత్సాహం, నిధుల కేటాయింపు ఉంటే ఏపీలో టూరిజం మరో అడుగు ముందుకు వేస్తుం?దని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# రాజ్యసభ అభ్యర్థులలో లోకేష్ మార్క్...

కాకినాడ, డిసెంబర్ 12, (న్యూస్ పల్స్)

రాష్ట్రంలోని అధికార టీడీపీలో రాజ్యసభ స్థానాల భర్తీ తరువాత లుకలుకలు నెలకొన్నాయి. పార్టీలోని సీనియర్లకు మొండి చెయ్యి దక్కడంపై అసంతృప్తితో ఉన్నారు. టీడీపీ రాజ్యసభ స్థానాన్ని నిన్నకాక మొన్న పార్టీలోకి వచ్చిన సానా సతీష్‌కు కట్టబెట్టడంపై ఆ పార్టీలో నేతలు గరంగరంగా ఉన్నారు. మరోవైపు కొంత మంది నేతలు సానా సతీష్‌పై ఉన్న కేసుల విషయాలను ప్రస్తావిస్తున్నారువైసీపీకి చెందిన బీదా మస్తాన్ రావు, మోపిదేవి వెంకటరమణ, ఆర్.కృష్ణయ్య తమ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. దీంతో ఆ రాజ్యసభ స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ప్రస్తుతం రాష్ట్ర అసెంబ్లీలో ఉన్న బలాబలాలను బట్టి ఈ మూడు స్థానాలు అధికార టీడీపీ కూటమికే వస్తాయి. అందులో భాగంగానే కూటమిలోని మూడు పార్టీల మధ్య చర్చోపచర్చలు అనంతరం టీడీపీ రెండు, బీజేపీకి ఒక స్థానం కేటాయించారు. జనసేనకు రాజ్యసభలో స్థానం దక్కలేదు. దీంతో జనసేన నేత నాగేంద్రబాబుకు రాష్ట్ర మంత్రివర్గంలో అవకాశం కల్పించేందుకు అంగీకరించారు. కూటమి పార్టీల మధ్య ఒప్పందం కుదరడంతో టీడీపీ నుంచి బీదా మస్తాన్ రావు, సానా సతీష్‌ను, బీజేపీ నుంచి ఆర్.కృష్ణయ్యను రాజ్యసభ అభ్యర్థులుగా ప్రకటించారు. అయితే నాలుగో అభ్యర్థి ఎవరూ లేకపోవడంతో ఈ ముగ్గురు దాదాపుగా ఏకగ్రీవం అయిపోయినట్లే. ఏకగ్రీవం అయినట్లు అధికారికంగా కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటిస్తుంది. అయితే ఈ ముగ్గురులో ఇద్దరు వైసీపీ నుంచి టీడీపీ, బీజేపీలో చేరిన వారికే మళ్లీ టిక్కెట్లు ఇచ్చారు. బీదా మస్తాన్ రావు వైసీపీ నుంచి టీడీపీలో చేరగా, ఆర్. కృష్ణయ్య వైసీపీ నుంచి బీజేపీలో చేరారు. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన మోపిదేవి వెంకటరమణకు మాత్రం అవకాశం దక్కలేదు. ఆయనకు ఎమ్మెల్సీ ఇస్తారని టీడీపీ వర్గాలు తెలిపాయి. ఇందులో మరో టీడీపీ రాజ్యసభ అభ్యర్థి సానా సతీష్‌పై ఇప్పుడు సర్వత్రా చర్చ జరుగుతోంది. ఆయనకు ఏ ప్రాతిపదిక రాజ్యసభ కట్టబెట్టారని టీడీపీలోని సీనియర్లే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. టీడీపీలో రాజ్యసభ ఆశించిన సీనియర్ నేతలు యనమల రామకృష్ణుడు, కంభంపాటి రామ్మోహన్ రావు, గల్లా జయదేవ్, దేవినేని ఉమామహేశ్వరరావు, వర్ల రామయ్య, అశోక్ గజపతిరాజు, కేఈ కృష్ణమూర్తి వంటి వారికి కాదని? కొత్తగా వచ్చిన సానా సతీష్‌కు రాజ్యసభ టిక్కెట్టు ఇవ్వడంపై టీడీపీ నేతలు గరంగరంగా ఉన్నారు. మరోవైపు గత వైసీపీ ప్రభుత్వ హయంలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో ఓటమి చెందుతామని తెలిసి కూడా వర్ల రామయ్య వంటి సీనియర్ నేతతో నామినేషన్ వేయించారు. ఆయన ఆ ఎన్నికల్లో ఓటమి చెందారు. కానీ ఇప్పుడు ఆయనకు ఇవ్వడానికి అవకాశం వచ్చింది. కానీ ఆయన పేరు మాత్రం ఖరారు కాలేదు. ఇక సుజనా చౌదరి, టీజీ వెంకటేష్, సీఎం రమేష్ లాంటి వారు పార్టీ ఫిరాయించి? ఏకంగా రాజ్యసభలో టీడీపీ పక్షాన్ని బీజేపీలో విలీనం చేసిన సమయంలో కూడా టీడీపీ పక్షానే చివరి ఉన్న కనకమేడల రవీంద్ర కుమార్‌కు కూడా టిక్కెట్టు ఇవ్వలేదుసరిగ్గా అసెంబ్లీ ఎన్నికల ముందు రాజకీయాల్లో వచ్చిన సానా సతీష్‌కు రాజ్యసభ టిక్కెట్టు వరించడం అందరూ ఆశ్చర్యానికి గురవుతున్నారు. సానా సతీష్ ఎన్నికల ముందు కాకినాడ లోక్‌సభ ఎంపీగా పోటీ చేద్దామనుకున్నారు. కాకినాడ లోక్‌సభ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో భారీ స్థాయిల్లో బ్యానర్లు, భారీ పోస్టర్లతో హడావుడి చేశాడు. ఆ బ్యానర్లలోనూ, పోస్టర్లలోనూ ఏ పార్టీ అని చెప్పకుండా? టీడీపీ, బీజేపీ, జనసేన మూడు పార్టీ నేతల ఫోటోలు వేసి హల్‌చల్ చేశాడు. టీడీపీ తరపున కాకినాడ ఎంపీ టిక్కెట్టు ఇద్దామనుకున్నారు. కానీ ఈ టికెట్ ను తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌కు ఇచ్చారు. దీంతో సానా సతీష్ ఆ ఎన్నికల్లో కూటమి గెలుపు కోసం నామమాత్రంగానే పని చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత కాకినాడ జిల్లా, రాష్ట్రంలోనూ తన హవా కొనసాగించాడు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌కు సానా సతీష్ సన్నిహితుడిగా గుర్తింపు పొందాడు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వంలో



మంత్రివర్గం, నామినేటెడ్ పదవులు, టీటీడీ ఛైర్మన్ వంటి కీలకమైన పదవుల విషయంలో లోకేష్ మార్క్ ఉంది. పార్టీ లోపల, పార్టీకి అండదండగా ఉన్న వారి నుంచి ఎంత వ్యతిరేకత వచ్చినప్పటికీ? లోకేష్ పట్టుపడి తన అనుకునేవారికి ఆయా పదవులను వచ్చేటట్టు చేశారన్న చర్చ జోరుగా జరుగుతోంది. ఇందులో భాగంగానే టీటీడీ ఛైర్మన్ పదవి బీఆర్ నాయుడికి, రాజ్యసభ సానా సతీష్‌కు వచ్చాయన్న టాక్ వినిపిస్తోంది. బీఆర్ నాయుడికి టీటీడీ పదవి వచ్చినప్పుడు పార్టీలో పెద్దగా వ్యతిరేకత రాలేదు. కాకపోతే చంద్రబాబు నాయుడు సామాజిక వర్గం నుంచి కొంత మంది మాత్రమే వ్యతిరేకించారు. అందువల్లనే టీటీడీ బోర్డు నియామకం కూడా ఆలస్యంగా జరిగింది. ఇప్పుడు సానా సతీష్‌కు రాజ్యసభ టికెట్ ఇవ్వడంపై పార్టీలోనూ తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. ఇప్పటికే యనమల రామకృష్ణుడు పరోక్షంగా లేఖాస్త్రాం సంధించారు. అలాగే సీనియర్ నేతలు కూడా చంద్రబాబు, లోకేష్ నిర్ణయాలపై విమర్శనాత్మకంగా చర్చించుకుంటున్నారు. గతంలో సానా సతీష్‌కు వ్యతిరేకంగా మీడియాలో పెద్ద కథనాలే వచ్చాయి. అలాంటి వ్యక్తి ఎలా రాజ్యసభ అభ్యర్థిగా ఖరారయ్యారనేది హాట్ టాపిక్ గా మారింది?

# తమ్ముళ్ల గుప్పిట్లోనే మద్యం దుకాణాలు

గుంటూరు, డిసెంబర్ 12, (

ఏపీలో ప్రైవేట్ మద్యం దుకాణాలు వేలంలో కేటాయించి రెండు నెలలు దాటుతున్న ఇంకా పలు ప్రాంతాల్లో దుకాణాలు తెరుచుకోలేదు. ప్రతి నియోజక వర్గంలో స్థానిక నాయకులే ప్రైవేట్ మద్యం దుకాణాల్లో వ్యాపారాన్ని చేజిక్కించుకున్నారు. లాటరీలో దుకాణాలు వచ్చినా వ్యాపారాలు మాత్రం చేయనివ్వడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన మద్యం పాలసీ వివాదాస్పదంగా మారింది. అక్టోబర్ 16 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మద్యం దుకాణాలు ప్రారంభమైనా ఇంకా పలు ప్రాంతాల్లో దుకానాలు తెరుచుకోలేదు. రాజకీయు మాటున మద్యం దుకాణాలను స్థానిక నాయకుల గుప్పెట్లోకి వెళ్లిపోయాయి. పేరుకు లాటరీలో మద్యం దుకాణాలు కేటాయింపు జరిగినా వ్యాపారాలు మాత్రం స్థానిక నాయకులే నిర్ణయిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మద్యం పాలసీ రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులకు కాసులు కురిపిస్తోంది. మద్యం వ్యాపారం లాటరీల కేటాయింపులో పారదర్శకంగా జరిగినట్టు కనిపిస్తున్నా వ్యాపారాలు మాత్రం నియోజక వర్గాల వారీగా ప్రజాప్రతినిధుల అనుచరుల చేతుల్లోకి వెళ్లిపోయాయి. కొన్ని ప్రాంతాల్లో ఇంకా దుకాణాలు తెరుచుకోలేదు. కర్నూలు ప్రాంతానికి చెందిన ఓ మద్యం డిస్టిలరీ కంపెనీ తరపున ఏలూరు జిల్లాలో దుకాణాలకు టెండర్లు వేశారు. లాటరీలో ఆ సంస్థకు నాలుగు దుకాణాలు దక్కాయి. రాయలసీమ ప్రాంతం నుంచి వచ్చి తమ నియోజక వర్గంలో మద్యం వ్యాపారం చేయడమేమిటని స్థానిక నాయకుడు ఆగ్రహం వ్యక్తం చేయడంతో సీమ వ్యాపారులు వెనక్కి తగ్గారు. ఈ క్రమంలో మద్యం వ్యాపారంలో భారీ ఆదాయాన్ని ఆశించిన కొందరు వ్యక్తులు ఏలూరు జిల్లాలో లాటరీ దక్కించుకున్న కర్నూలు సంస్థతో కోట్ల రుపాయలు చెల్లించి వ్యాపార ఒప్పందాలు చేసుకున్నారువిజయవాడకు చెందిన అధికార పార్టీ నాయకుడి సిఫార్సుతో వ్యాపారం చేసేందుకు రెడీ అయ్యారు. స్థానికేతరులు ఎవ్వరు తన నియోజక వర్గంలో మద్యం వ్యాపారం చేయడానికి వీల్లేదని స్థానిక నాయకుడు తెగేసి చెప్పడంతో విజయవాడ వ్యాపారులు బిత్తర పోయారు. తమ డబ్బు తమకు ఇవ్వాలని కర్నూలు వ్యాపారుల్ని అడిగినా ఫలితం లేకపోయిందని చెబుతున్నారు. ఒప్పందాలు చేసుకునే సమయంలో ఏలూరులో ఉన్న పరిస్థితిని కర్నూలు వ్యాపారులు దాచి పెట్టడంతో డబ్బులు పెట్టిన వాళ్లు ఇరుక్కుపోయారు. లైసెన్సులు వచ్చి రెండు నెలలు దాటుతున్నా ఈ వివాదం కొలిక్కి రాలేదు. ఓ మీడియా సంస్థ యజమానికి అనంతపురంలో మద్యం దుకాణాలు లాటరీలో దక్కాయి. అయితే తమ జిల్లాలో బయటి వ్యక్తులు వ్యాపారం చేయడానికి వీల్లేదని స్థానిక యువ నాయకుడు ఆదేశించడంతో ముఖ్యమైన వ్యక్తులతో సిఫార్సులు చేయించడంతో, జిల్లాలో అడుగుపెడితే తీవ్ర పర్యావసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అవతలి నుంచి హెచ్చరికలు వచ్చినట్టు సమాచారం. తమ జిల్లాలో మద్యం వ్యాపారంలో తమను నమ్ముకున్న వాళ్లే చేస్తారని తేల్చి చెప్పడంతో మౌనంగా ఉండిపోయినట్టు తెలుస్తోంది. మద్యం దుకాణాలను లాటరీలో దక్కించుకున్న వారు ఎంతటి వారైనా , రాజకీయ నేపథ్యం , అంగబలం, అర్థబలం ఉన్నా నియోజకవర్గాల్లో ఉన్న సామంత రాజుల వంటి నేతలు చెప్పినట్టే వినాల్సిన ఉంటుంది. లైసెన్స్ వచ్చిన వారు ఏ ఇబ్బందులు లేకుండా అయా ప్రాంతాల్లో వ్యాపారాలు చేసుకోవాలంటే 30శాతం వాటా ఇవ్వాల్సిందేనని తేల్చి చెబుతున్నారు. కొన్ని చోట్ల 50శాతం వాటా కూడా వసూలు చేస్తున్నారు. మాట వినకపోతే ఎక్సైజ్ అధికారులతో నయానోభయానో ఒప్పిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రజాప్రతినిధుల అనుచరులు, సమీప బంధువులు, వ్యక్తిగత సిబ్బంది ఈ తరహా దందాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లైసెన్సులు వచ్చినా తెరుచుకోని దుకాణాలు పెద్ద సంఖ్యలో ఉన్నట్టు తెలుస్తోంది. స్థానిక నాయకులతో రాజీ కుదిరిన తర్వాత వ్యాపారాలు చేసుకునేందుకు అనుమతిస్తున్నారు. ఏపీలో 2019-24 మధ్య మద్యం దుకాణాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది. మద్యం విక్రయాలతో 2024 మార్చి నాటికి రూ. 36వేల కోట్లకు పైచిలుకు ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది. ఖర్చులు మినహాయించగా దాదాపు రూ. 30వేల కోట్లు ఖజానాకు సమకూరాయి. ప్రభుత్వ మద్యం దుకాణాలను రద్దు చేసి వాటి స్థానంలో ప్రైవేట్ దుకాణాలను ఏర్పాటు చేయడంతో పెద్ద ఎత్తున పోటీ ఏర్పడింది. ఫలితంగా ప్రతి నియోజక వర్గంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు వ్యాపారాన్ని తమ గుప్పెట్లోకి తీసుకున్నారు. మద్యం వ్యాపారం, ఇసుక విషయంలో జోక్యం చేసుకోవద్దని పదేపదే ముఖ్యమంత్రి చెబుతున్నా వాటిని నేతలు చెవికి ఎక్కించుకునే పరిస్థితులు లేవు. బెదిరింపులు, బలవంతంగా వాటాలు లాక్కోవడం వంటివి ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఒప్పందాలు కుదిరిన చోట మాత్రమే వ్యాపారాలు సజావుగా సాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.

## నాగబాబుకు సినిమాటోగ్రఫీ మంత్రి..?

విజయవాడ, డిసెంబర్ 12, (న్యూస్ పల్స్)

రాజ్యసభకు వెళ్లాలని అనుకున్న మెగా బ్రదర్ ఆశలకు ఇప్పట్లో అవకాశం లేకపోవడంతో ఏపీ మంత్రి వర్గంలోకి వస్తున్నారా? తన రెండో అన్నయ్య, మెగా బ్రదర్ నాగబాబును ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలోకి జనసేనాని, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తీసుకు వస్తున్నారా? అంటే 'అవును' అని వినబడుతోంది. మరి నాగబాబుకు ఏ మంత్రి పదవి ఇస్తున్నారో తెలుసా? ఏపీ కేబినెట్‌లోకి నాగబాబు అని ప్రకటన విడుదల చేశారు. అంటే నాగబాబుకు మంత్రి పదవి ఇస్తున్నట్లు ప్రకటించారు. శాఖ మాత్రం కేటాయించలేదు. ఆయనకు కేటాయించనున్న శాఖపై ఉత్కంఠ నెలకొంది. మెగాస్టార్ చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని స్థాపించినప్పుడు కావచ్చు... తమ్ముడు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని మొదలు పెట్టినప్పుడు కావచ్చు... మెగా అభిమానులతో నిత్యం టచ్‌లో ఉంటూ పార్టీని బలోపేతం చేసిన వ్యక్తి నాగబాబు. గత ఎన్నికల్లో జనసేన తరఫున అనకాపల్లి ఎంపీగా ఆయన పోటీ చేస్తారని బలంగా వినిపించింది. అయితే, పొత్తులో భాగంగా ఆ సీటును బిజెపికి త్యాగం చేయడంతో అప్పట్లో నాగబాబు ప్రత్యక్ష రాజకీయాలలో పోటీ చేయలేకపోయారు. నకాపల్లి ఎంపీ సీట్లు త్యాగం చేసిన అన్నయ్య నాగబాబును రాజ్యసభకు పంపించాలని పవన్ కళ్యాణ్ భావించారని వినిపించింది. కానీ, ఇప్పుడు ఆ అవకాశం కూడా లేదు. దాంతో అన్నయ్యను ఏపీ మంత్రిని చేయాలని పవన్ డిసైడ్ అయ్యారు. నాగబాబుకు ఏపీ సినిమాటోగ్రఫీ శాఖను ఇస్తున్నారని సమాచారం అందుతోంది. ప్రస్తుతం ఏపీ సినిమాటోగ్రఫీ శాఖ కందుల దుర్గేష్ దగ్గర ఉంది. దాంతో పాటు ఏపీ టూరిజం శాఖ కూడా ఆయన దగ్గర ఉంది. ఆ రెండిటిలో దుర్గేష్ దగ్గర టూరిజం ఉంచి సినిమా శాఖను నాగబాబుకు ఇవ్వనున్నారట. మరో వైపు సినిమాటోగ్రఫీ లేదంటే గనుల శాఖ ఇవ్వొచ్చని ప్రచారం జరుగుతోందిస్టార్ హీరోల సినిమాలు, భారీ బడ్జెట్ సినిమాలు విడుదలకు ముందు రెండు తెలుగు రాష్ట్రాల్లో సినిమాటోగ్రఫీ శాఖ ప్రస్తావన వస్తుంటుంది. టికెట్ రేట్లు పెంచుతూ జీవో విడుదల చేయాల్సింది సినిమాటోగ్రఫీ శాఖ దగ్గరకు నిర్మాతలు, దర్శకులు, హీరోలు వెళుతున్నారు. సినిమా వర్గాల్లో సినిమాటోగ్రఫీ శాఖకు విలువ ఉంటుంది.

=======================

# చిత్తూరు జిల్లా నుండి గిరి ప్రదక్షిణ (గిరివలం) కు వెళ్ళే భక్తులకు చిత్తూరు పోలీసు వారి ముఖ్య విజ్ఞప్తి.

తిరుపతి జిల్లా ప్రతి నిధి, డిసెంబర్ 12 (భారత శక్తి ):తమిళనాడు జిల్లా, తిరువణ్ణామలైలో, ఈ ఏడాది కార్తీక మహా దీప ఉత్సవం 13.12.2024న జరగనుంది. ఈ మహా దీపాన్ని తిలకించడానికి మరియు పవిత్ర పర్వతం చుట్టూ గిరి ప్రదక్షిణ (గిరివలం) చేయడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ప్రతీ ఏటా భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తారు.చిత్తూరు నుండి తిరువణ్ణామలైకు భారీ సంఖ్యలో భక్తుల రాకపోకలను సులభతరం చేయడం కోసం, కింది విధంగా స్పష్టమైన భద్రతా ఏర్పాట్లను తిరువన్నామలై పోలీసులు రూపొందించారు.

::తాత్కాలిక బస్ స్టాండ్స్::

చిత్తూరు మరియు తిరుపతి నుండి వెల్లూరు రోడ్ మీదుగా తిరువణ్ణామలైకి వెళ్ళే ఏపీఎస్ ఆర్ టి సి బస్సుల కోసం రెండు ప్రత్యేక బస్ స్టాండ్స్ ను “తాయి మూగంబికా నగర్ మరియు ఎ కె ఎస్ నగర్ (దీపం నగర్ జంక్షన్ సమీపం, తిరువణ్ణామలై బైపాస్ రోడ్)” నందు ఏర్పాటు చేయడం జరిగింది.

::కారు పార్కింగ్::

చిత్తూరు నుండి వెల్లూరు రోడ్ ద్వారా తిరువణ్ణామలైకి వచ్చే కార్ల కోసం 13 పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటు చేశారు. ఉదయం 07:00 గంటల నుండి, కార్లను తిరువణ్ణామలై పట్టణంలోని వెంగిక్కల్ తేంద్రల్ నగర్ వరకు మాత్రమే అనుమతిస్తారు.బస్ స్టాండ్స్ మరియు కార్ పార్కింగ్ స్థలాల మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి తిరువణ్ణామలై జిల్లా పోలీస్ హెల్ప్‌లైన్ నంబర్ 9363622330 కు వాట్సాప్ లో “హలో “ అని పంపితే, గూగుల్ మ్యాప్ ద్వారా మార్గదర్శనాలు పొందవచ్చు. తద్వారా భక్తులు తాత్కాలిక బస్ స్టాండ్లు మరియు కారు పార్కింగ్‌లకు సులభంగా చేరుకోగలరు. తాత్కాలిక బస్ స్టాండ్స్ మరియు కార్ పార్కింగ్ స్థలాల నుండి తిరువణ్ణామలై నగరానికి ఉచితంగా ప్రైవేట్ మరియు ప్రభుత్వ బస్సులు అందుబాటులో ఉంటాయి.

::భక్తులకు ముఖ్య సూచనలు::

1. రోడ్డు పక్కన ఎలాంటి వాహనాలను నిలుపరాదు. కేటాయించిన పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే పార్కింగ్ చెయ్యాలి.

2. భక్తులు క్యూలైన్ లను అనుసరించి ఆలయ అధికారులకు సహకరించాలి.

3. ఆలయ గోపురాల ముందు లేదా గిరివలం మార్గంలో ఎక్కడా కర్పూర దీపాలను వెలిగించరాదు.

4. భక్తులు తమ మొబైల్ ఫోన్లు, ఆభరణాలు మరియు ఇతర విలువైన వస్తువులను జాగ్రత్తగా సంరక్షించుకోవాలి. అనుమానాస్పద వ్యక్తులు లేదా అనుమానాస్పద వస్తువులను గమనిస్తే వెంటనే సమీపంలోని పోలీస్ అధికారులకు లేదా మే ఐ హెల్ప్ యు బూత్ పోలీసులకు సమాచారం అందించాలి.

5. గిరివలం మార్గంలోని నీటి ప్రాంతాల్లోకి ప్రవేశించరాదు. గోపురాల దగ్గర లేదా గిరివలం మార్గంలో చెప్పులు విడవకుండా కేటాయించిన పాదరక్షల కేంద్రాలలో మాత్రమే జమచేయాలి.

6. గిరివలం మార్గంలో గ్యాస్ సిలిండర్లతో వంట చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. అడవి ప్రాంతాల్లోకి సంబంధిత అధికారుల అనుమతి లేకుండా ప్రవేశించడం లేదా కొండ ఎక్కడం నిషిద్ధం.

7. భక్తులకు ఏవైనా ఆరోగ్య పరమైన సమస్యలు ఎదురైనపుడు తిరువన్నామలై పోలీసు వారు ఏర్పాటు చేసిన వైద్య శిబిరాల సహాయం పొందవచ్చు.

అత్యవసర పరిస్థితుల సమయంలో

తిరువణ్ణామలై టౌన్ క్రైం పోలీస్ స్టేషన్: 04175-222303,పోలీసు సూపరింటెండెంట్ కార్యాలయం: 9498100431,అత్యవసర సహాయం: 100,జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్: 9159616263 నంబర్ల లో సంప్రదించవలేను.

# 2 రోజుల సీఎం సదస్సుకు జిల్లా కలెక్టర్ హాజరు..!







కడప, డిసెంబర్ 12(భారత శక్తి ) : రాష్ట్ర భవిష్యత్ లక్ష్యాలు, కార్యాచరణ ప్రణాళిక.. తదితర అంశాలపై.. రాష్ట్ర సచివాలయంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సదస్సును ప్రారంభిచారు.రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు.. వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హాజరు కాగా.. ఆ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించేందుకు కడప కలెక్టరేట్ విసి హాలులో.. జేసీ అదితిసింగ్, డిఆర్వో విశ్వేశ్వర్ నాయుడు, జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిపివో రాజ్యలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు.ఈ సదస్సులో భాగంగా... భవిష్యత్ లక్ష్యాలపై కలెక్టర్లకు సీఎం దిశానిర్దేశం చేశారు. 6 నెలల పాలనలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి అంశాలపై సమీక్షించారు. శాంతి భద్రతలపై డీజీపీ, ఎస్పీలతో కూడా ఆరా తీసిన ముఖ్యమంత్రి.. స్వర్ణాంధ్రప్రదేశ్ - 2047 విజన్ డాక్యుమెంట్ ప్రజంటేషన్‌ను ఇచ్చారు. నూతనంగా తీసుకొచ్చిన పాలసీలపై జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేయడంతో పాటు.. నాలుగన్నరేళ్లు ఎలాంటి లక్ష్యాలతో ముందుకెళ్లాలని సమాలోచనలు చేశారు. అంతేకాకుండా ఆర్టీజీఎస్, వినతుల పరిష్కారం, గ్రామ, వార్డు సచివాలయాలు, వాట్సప్ గవర్నెన్స్, ప్రజల్లో సానుకూల దృక్పథం వంటి అంశాలపై చర్చించారు. వ్యవసాయం, పశుసంవర్ధక, ఉద్యాన, పౌరసరఫరాలు, అటవీ, జలవనరులు, పంచాయతీరాజ్ వంటి శాఖలపై సమీక్షించారు. గురువారం పరిశ్రమలు, ఐటీ, పెట్టుబడులు, విద్యుత్, మానవ వనరులు, రవాణా, రోడ్లు భవనాలు, గృహ నిర్మాణం, వైద్యం, ఆరోగ్యం వంటి రంగాలపై సమీక్ష నిర్వహిస్తారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. ఆరు నెలల సమయంలో జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి కాన్ఫరెన్స్ నిర్వహించడం ఇది రెండవ సారి.

# కామారెడ్డి మండలం గూడెం గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, డిసెంబర్ 12: ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో లబ్ధిదారుల సమాచారాన్ని పక్కగా సేకరించి యాప్ లో పొందుపరచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కామారెడ్డి మండలం గూడెం గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల పూర్తి వివరాలను సేకరించి యాప్ లో నమోదు చేయాలని, అవసరమైన భూమి పత్రాలు, ఆహార భద్రత కార్డు, ఇంటి యజమానురాలు ఫోటో లను సేకరించాలని, తద్వారా యాప్ లో పొందుపరాచాలని తెలిపారు. సర్వేకు ఒకరోజు ముందు ఆ గ్రామంలో చాటింపు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, తహసీల్దార్ జనార్ధన్, పంచాయతీ కార్యదర్శి, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అన్ని రాష్ట్రాల నుంచి ఎస్సీవర్గీకరణ పై అభిప్రాయాలు సేకరించాలి 2/3 మెజారిటీ తో పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందిన తరువాత ఎస్సీ వర్గీకరణ చేయాలి:దగ్గుపాటి బాబురావు,గాజుల పున్నమ్మ



నల్గొండ జిల్లా బ్యూరో (భారత శక్తి) డిసెంబర్ 12:తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల విచారణ కమీషన్ ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాల్లో ఉప వర్గీకరణపై వివరణాత్మక ఆధ్యయనం కోసం ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో బహిరంగ విచారణ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో డా”జస్టిస్ షమీమ్ అక్తర్ పాల్గొని షెడ్యూల్డ్ కులాల వారి నుండి వివిధ సంఘాల నాయకుల నుండి ప్రజాప్రతినిధుల నుండి,వినతులు స్వీకరించారు.ఎస్సీ వర్గీకరణ సమస్యలపై హుజూర్ నగర్ నియోజక వర్గం పక్షాన ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్ కి విన పత్రం దగ్గుపాటి బాబురావు గాజుల పున్నమ్మ తో కలిసి వినతపత్రం అందజేశారు వినతి పత్రంలో 2024 ఆగస్టు 1నాడు సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్ సి వర్గీకరణ తీర్పు పై రాజ్యాంగం లోని అధికరణ 341 ప్రకారం రాజ్యాంగ విరుద్ధమని తీర్పును వ్యతిరేకిస్తున్నామని, రాజ్యాంగము లో షెడ్యూల్డ్ కులాల కు కల్పించిన 15 శాతంరిజర్వేషన్లు పూర్తి గా కుల వివక్షత ఆధారంగా దేశ వ్యాప్తంగా ఉన్న (1267 )కులాల ను ఒక షెడ్యూల్డ్ కులాల జాబితా ను తయారు చేసి సమాజంలో ఉన్న ఇతర ఉన్నత వర్గాలకు సమానంగా అభివృద్ధి చెందడం కోసం ఈ రిజర్వేషన్ల ను అంబేద్కర్ రాజ్యాంగ లో కల్పించారని ఈ రిజర్వేషన్లు కుల వివక్షత ఆధారంగా చేసుకుని మాత్రమే ప్రవేశపెట్టిన రిజర్వేషన్లు మాత్రమేనని అంతేకానీఆర్థిక పరమైన రిజర్వేషన్లు కావని కావున ఎస్సీ వర్గీకరణ ను వ్యతిరేకిస్తూన్నామన్నారు. రాజ్యాంగం అమలు 26 నవంబర్ 1950 నుంచి ఇప్పటివరకు 75 సంవత్సరాలు అయినప్పటికీ ఎస్ సి ల కు కల్పించిన 15 శాతంరిజర్వేషన్లు పూర్తి గా అమలు చేయడంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని ఈ రిజర్వేషన్ల ను ఇప్పటి వరకూ పొందని వారికి ప్రభుత్వాలు రాజ్యాంగం ప్రకారం వారికి అదనంగా రిజర్వేషన్లు కల్పించి మరియు అత్యవసర చర్యల క్రింద విద్యా ,వైద్య ఆరోగ్య, ఉపాధి మరియు ఆర్థికంగా మరియు ప్రత్యక శిక్షణ తదితర వసతులను కల్పించి ఇతరుల తో పోటీ పడి సమానంగా ఎదుగుదల కు కృషి చేయాలని కోరారు ఎలాంటి అభివృద్ధి చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వాలు విఫలంచెంది ఇప్పుడు ఉన్న ఎస్సీ రిజర్వేషన్ల లను వర్గీకరణ చేయుట రాజ్యాంగ విరుద్ధమన్నారు ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగం లోని 341 ఆర్టికల్ ప్రకారం గా దేశంలో ని అన్ని రాష్ట్రాల నుంచి ఎస్సీవర్గీకరణ పై అభిప్రాయం సేకరించి 2/3 మెజారిటీ తో పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందిన తరువాత మాత్రమే ఎస్సీ వర్గీకరణ చేయాలి కానీ ఈ విధంగా రాష్ట్రాలకు అనుమతి ఇవ్వడం చట్టం ప్రకారం న్యాయ బద్ధమైనది కాదు .అందువలన ఎస్సీ వర్గీకరణ ను వ్యతిరేకిస్తున్నామని రాజ్యాంగము ప్రకారం జనాభా ప్రాతిపదికన ఎస్సీ ల కు కల్పించిన 15 శాతంరిజర్వేషన్ల ను ఇపుడు పెరిగిన ఎస్సీ జనాభా ప్రకారం 25 శాతనికి పెంచకుండా ప్రస్తుతం ఎస్సీ లకు ఉన్న 15 శాతం రిజర్వేషన్ల ను వర్గీకరణ (సబ్ క్లాసిఫికేషన్) చేయుట అన్యాయమని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి పథకాల వారిగా లబ్ది పొందిన (59) షెడ్యూల్డ్ కులాల వారిగా వివరాల పై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్రం లోని ప్రతి షెడ్యూల్డ్ కులాల అభ్యర్థి వారి అభిప్రాయాలను కమిషన్ తెలియచేయుట కు కనీసం కాల పరిమితిని 6 నెలలు పెంచాలని విజ్ఞప్తి చేయుచున్నామనిఈ వర్గీకరణ కమిషన్ ను ప్రభుత్వం అపాయింట్ చేసినట్లు ప్రతి గ్రామం లో ఉన్న షెడ్యూల్డ్ కులాల వారికి తెలియచేయుటకు విస్తృత స్థాయిలో ప్రచారం చేసి అందరి నుంచి సూచనలు మరియు అభిప్రాయాలను సేకరించాలని కోరుతున్నామని దగ్గుపాటి బాబురావు, పున్నమ్మ వినతిపత్రంలో పొందుపరిచారు.

# మృతురాలు మంద పోచమ్మ కుటుంబాన్ని పరామర్శించిన ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ మున్సిపల్ చైర్మన్







(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, డిసెంబర్ 12: ఎల్లారెడ్డి మండలంలోని అన్నసాగర్ గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంద గంగారెడ్డి భార్య మంద పోచమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో హైదరాబాద్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది.బుధవారం రాత్రి గంగారెడ్డి స్వగ్రామం అయిన అన్నసాగర్ గ్రామానికి పోచమ్మ పార్థివదేహాన్ని తీసుకువచ్చారు.విషయం తెలుసుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్రాంరెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ గురువారం అన్నసాగర్ గ్రామానికి వెళ్ళి గంగారెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.పోచమ్మ పార్థివదేహానికి పూలమాల వేసి అధైర్య పడొద్దు ధైర్యంగా ఉండాలని మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సామెల్, ఎల్లారెడ్డి మండల యూత్ ఉపాధ్యక్షులు కిరణ్, తిమ్మారెడ్డీ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జొన్నల రాజు, మాజీ ఎంపీటీసీ షేకవత్ ఆలీ, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగం శంకరయ్య, నాగేశ్వర్, గ్రామ అధ్యక్షులు కృష్ణారెడ్డి, గ్రామ యూత్ అధ్యక్షులు నజీర్, అశోక్ రెడ్డి, కాశీరామ్, గ్రామ యూత్ ఉపాధ్యక్షులు మహేష్, భీమయ్య, వెంకటపూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు నిజ్జన మహేందర్, మల్లయ్య, వెంకటరమణ, హైమద్ పాషా, సాయగౌడ్, బాలయ్య, నర్సారెడ్డి, కాశీరాం, రాజశేఖర్, సంజీవులు బుడిగేల రవీందర్, సాయిబాబా, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న 25 మంది బాలికలకు సైకిళ్లను పంపిణీ చేసిన రోటరీ క్లబ్. -సామాజిక సేవలు అందించడం అభినందనీయం, అన్న జిల్లా కలెక్టర్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, డిసెంబర్ 12: సమాజంలో సామాజిక సేవలు అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం స్థానిక రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న 25 మంది బాలికలకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోటరీ వరంగల్ సెంట్రల్ క్లబ్ రోటేరియన్ జూలూరు కృష్ణమూర్తి సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. సామాజిక సేవా దృక్పథంతో రోటరీ క్లబ్ ద్వారా విద్య, వైద్యం, పర్యావరణం వంటి అంశాలలో సమాజ చేయడం జరుగుతున్నాయని కొనియాడారు. మున్ముందు కూడా రోటరీ క్లబ్ ద్వారా సమాజ సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి రాజు, రొటీరియన్ కోరే చంద్రమౌళి వరంగల్, జి.జ్ఞాన ప్రకాష్ అసిస్టెంట్ గవర్నర్, క్లబ్ సెక్రటరీ సత్యనారాయణ, కోశాధికారి సబ్బని కృష్ణ హరి, సీనియర్ రోటీరియన్ శ్రీశైలం, ప్రోగ్రాం చైర్మన్ వి.సత్యం, ధనుంజయం, బాలకిషన్, నాగభూషణం, డి.వి. వెంకటరాజం, భాస్కర్, జైపాల్ రేడ్డి , చంద్రశేఖర్, హెచ్.ఎన్.రెడ్డి, శంకర్, విద్యార్థినులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.












# ఈ నెల 15,16 తేదీల్లో జరుగనున్న గ్రూప్ 2 పరీక్షలను పకడ్బందీగా, నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్








(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, డిసెంబర్ 12: ఈ నెల 15,16 తేదీల్లో జరుగనున్న గ్రూప్ 2 పరీక్షలను పకడ్బందీగా, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిపార్ మెంటల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ లు, రూట్ అధికారులు, ఐడెంటిఫికేషన్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంతవరకు జరిగిన గ్రూప్స్ పరీక్షలను విజయవంతం చేయడం జరిగాయని, ప్రస్తుతం జరుగనున్న గ్రూప్ 2 పరీక్షలను కూడా జాగ్రత్తగా, ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అభ్యర్థులను వేగవంతంగా నిశితంగా పరిశీలన చేసి పరీక్ష హాలులోకి పంపించాలని తెలిపారు. పరీక్షల నిర్వహణకు కేటాయించిన సిబ్బందిని వారి విధులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. శిక్షణ సమయంలో తెలిపిన వివరాలను క్షుణ్ణంగా తెలుసుకొని విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్.సి. ఓ. డాక్టర్ విజయ్ కుమార్, అడిషనల్ ఆర్.సి.ఓ. శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 14న గురుకుల హాస్టళ్ల లో ప్రత్యేక కార్యక్రమం:హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య

హనుమకొండ ప్రతినిధి(భారత శక్తి)డిసెంబర్12:

హనుమకొండ జిల్లాలోని అన్ని గురుకుల హాస్టళ్లలో ఈనెల 14వ తేదీన ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య తెలిపారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గురుకుల హాస్టల్ విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ప్రభుత్వం గురుకుల హాస్టల్ విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలను పెంచిందన్నారు. అదేవిధంగా 16 సంవత్సరాల తర్వాత ప్రభుత్వం కాస్మోటిక్ చార్జీలను 200% పెంచిందని పేర్కొన్నారు. గురుకుల విద్యార్థుల కోసం పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. గురుకుల హాస్టల్ విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందిస్తుందన్నారు. ఈనెల 14వ తేదీ నుండి అమలయ్యే నూతన డైట్, కాస్మోటిక్ చార్జీల పై జిల్లాలోని ప్రతి గురుకుల హాస్టల్ లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా,



జోనల్, మండల స్థాయి అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు. సంబంధిత గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి హాజరయ్యేలా చూడాలన్నారు. పెంచిన డైట్, కాస్మోటిక్ చార్జీల వివరాలను తెలిపేలా బ్యానర్లను ప్రతి గురుకుల హాస్టల్ లో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి గురుకుల విద్యాసంస్థ పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పెంచిన డైట్ చార్జీలకు అనుగుణంగా విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన పౌష్టిక ఆహారాన్ని తప్పనిసరిగా అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, డీఈవో వాసంతి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విన్ మోటార్స్ టివిఎస్ షో రూం 2 వ బ్రాంచ్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి



భారతశక్తి ప్రతినిధి, హనుమకొండ, డిసెంబర్ 12:విన్ మోటార్స్ టివిఎస్ షో రూం 2 వ బ్రాంచ్ ను వరంగల్ గోపాలస్వామి గుడి సమీపంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి పూజలు నిర్వహించి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విన్ మోటార్స్ టివిఎస్ షో రూం 2 వ బ్రాంచ్ ను వరంగల్ జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రజలు విన్ మోటార్స్ టివిఎస్ టూ వీలర్స్ షో రూం సందర్శించాలని కోరారు.

అనంతరం విన్ మోటార్స్ టివిఎస్ టూ వీలర్లను కొనుగోలు చేసిన కస్టమర్లకు అందజేశారు. సామాన్యులకు అందుబాటులో టూ వీలర్స్ రేట్లు ఉన్నాయని మేనేజర్ నితిన్ అగర్వాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గండ్ర వెంకట రమణ రెడ్డి దంపతులు,గండ్ర భూపాల్ రెడ్డి దంపతులు,గండ్ర అభిలాష్ రెడ్డి,మేనేజర్ నితిన్ అగర్వాల్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంగీత మొబైల్స్ స్టోర్ ను ప్రారంభించిన మంత్రి

ములుగు జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 12 (భారత శక్తి): జిల్లా కేంద్రం లో ఫస్ట్ బ్రాండెడ్ సంగీత మొబైల్ స్టోర్ ను రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ–శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క బుధవారం ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ములుగు జిల్లా కేంద్రంలోనే బ్రాండెడ్ సంగీత మొబైల్ స్టోర్ రావడం జిల్లా ప్రజలకు శుభ సూచకమని అన్నారు. సామాన్య ప్రజలకి సామాన్య ధరల్లో అందుబాటులో ఉండే విధంగా మొబైల్స్, ల్యాప్ టాప్ లు,టీవిలు యాక్సెసరీస్, సులభ వాయిదా పద్ధతిలో కూడా చెల్లించే విధంగా కస్టమర్లకు వెసలు బాటు కల్పిస్తూ సంగీత మొబైల్స్ స్టోర్ ఆఫర్స్ అందిస్తుందన్నారు.ములుగు జిల్లా ప్రాంత ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తెలిపారు. సంగీత మొబైల్ స్టోర్ తెలంగాణ రాష్ట్ర వ్యాపార యజమాని రాజేష్ కట్ల మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలోనే 8 వందలు అవుట్ లెట్స్ కలిగి ఉన్నామని తెలంగాణలో 178 వ షోరూం ములుగులో ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగీత మొబైల్స్ సేల్స్ హెడ్ ప్రవీణ్ కుమార్, ఏఎస్ఎం కమలాకర్, కేటగిరీ హెడ్





వినోద్ కుమార్, సంగీత స్టోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-2 పరీక్షలు పగులుతుందిగా జరిగేలా చర్యలు : జిల్లా కలెక్టర్

## - 2195 అభ్యర్థులు,09 పరీక్ష కేంద్రాలు





ములుగు జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 12 (భారతశక్తి) : ఈనెల 15,16 తేదీల్లో జరగనున్న టీజీపీఎస్సీ గ్రూప్ -2 పరీక్షలను సాఫీ జరిగేలా అందరూ సమిష్టిగా కృషిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో టిజీపీఎస్సీ గ్రూప్–2 పరీక్షల నిర్వహణపై రీజినల్ కోఆర్డినేటర్స్, పోలీస్ నోడల్ ఆఫీసర్స్, చీఫ్ సూపరింటెండెంట్స్, డిఓ, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, జాయింట్ రూట్ ఆఫీసర్స్ తో నిర్వహించిన ట్రైనింగ్ కమ్ కోఆర్డినేషన్ సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొని మాట్లాడారు ఈనెల 15, 16వ తేదీల్లో 2 సెషన్స్ లలో నిర్వహించు గ్రూప్ 2 పరీక్షలను సమిష్టిగా పనిచేసి విజయవంతం చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద తగినంత పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయాలని, లా అండ్ ఆర్డర్ మెయింటైన్ చేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష జరుగు సమయంలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, ట్రాఫిక్ వల్ల అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ క్లియర్ చేయాలని పోలీస్ శాఖను, పరిక్ష జరిగే సమయంలో నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా అయ్యేలా చూడాలని, అభ్యర్థుల కోసం తగినన్ని బస్సులు ఏర్పాటు చేయాలని టిఎస్ఆర్టిసి ఎండిని, పరీక్షా కేంద్రాల వద్ద ఏఎన్ఎం, మందులు ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖను, త్రాగు నీటిని అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో 2195 మంది అభ్యర్థులు టీజీపీఎస్సీ గ్రూప్2 పరీక్ష రాస్తున్నారని వీరి కోసం 09 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా పరీక్షల విజయవంతానికి సమిష్టిగా కృషి చేయాలి అన్నారు.అదనపు కలక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు డిస్టిక్ట్ నోడల్ ఆఫీసర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై వివరించారు.

గ్రూప్ -2 పరీక్షలు రాసే అభ్యర్థులకు సూచనలు

15న ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం12.30గంటల వరకు పేపర్1(జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్) పరీక్ష( పరీక్షా కేంద్రం గేట్లు ఉదయం 9.30 గంటలకు మూసివేస్తారు). పేపర్ -2 హిస్టరీ, పోలిటి అండ్ సొసైటీ పరీక్ష ఉంటుందని, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు ( పరీక్ష కేంద్రం గేట్లు మధ్యాహ్నం 2.30 గంటలకు మూసివేస్తారు) 16 న ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12.30 గంటల పేపర్–3 ఎకానమీ అండ్ డెవలప్మెంట్ పరీక్ష ఉంటుందని, ( పరీక్షా కేంద్రం గేట్లు ఉదయం 9.30 గంటలకు మూసివేస్తారు) మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్–4 తెలంగాణ మూవ్మెంట్ మైండ్ స్టేట్ ఫార్మేషన్ తెలిపారు. ( పరీక్ష కేంద్రం గేట్లు మధ్యాహ్నం 2.30 గంటలకు మూసివేస్తారు)అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం 8:30 గంటల వరకు మధ్యాహ్నం పరీక్ష కోసం 1.30 గంటలకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. నిర్దేశించిన సమయం తర్వాత అభ్యర్థులెవరిని పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడరు అని తెలిపారుఅభ్యర్థులు (%అ%) నలుపు/ నీలం బాల్ పాయింట్ పెన్నులు (%అఅ%) పెన్సిల్ %డ% ఎరేజర్ (%అ%) హాల్ టికెట్‌ను దానిపై అతికించిన ఫోటో (%అజ%) ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా చెల్లుబాటు అయ్యే ఒరిజినల్ ఫోటో %×ణ% కార్డ్‌ని మాత్రమే పరీక్ష హాల్‌లోకి తీసుకెళ్లాలి.అన్ని సమాధానాలు బాల్ పాయింట్ పెన్ (నీలం/నలుపు)తో మాత్రమే వ్రాయాలి. సెల్ఫోన్, చేతి గడియారాలు, క్యాలిక్యులేటర్ తో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు. ట్రాఫిక్ దృష్టిలో ఉంచుకొని అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి సకాలంలో చేరుకోవాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు అమర్చడం జరిగిందన్నారు.అభ్యర్థులు టీజీపీఎస్సీ సూచనలు పాటించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్ పి సదానందం, ఆర్ సి మల్లేశం, ఏ ఆర్ సి బాలయ్య, చీఫ్ సూపర్డెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 14న జాతీయ మెగాలోక్ అదాలత్.

## -రాజీయే రాజమార్గం.

## -లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి:వరంగల్ పోలీస్ కమిషనర్ కిషోర్ ఝా




హనుమకొండ ప్రతినిధి(భారత శక్తి)డిసెంబర్12:ఈ నెల 14న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపినారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈ నెల 14న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుంది అని తెలిపినారు.

రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.జిల్లా లోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుంది.

కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలియజేశారు.

# ఎస్సీ లోని 59 ఉప కులాలకు దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలి

ఖమ్మం బ్యూరో, భారత శక్తి డిసెంబర్ 12:వర్గీకరణతో ఎస్సీలోని అన్ని కులాలకు న్యాయం జరగాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ కార్యదర్శి వక్కలగడ్డ సోమచంద్రశేఖర్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వక్కలగడ్డ సోమచంద్రశేఖర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ ప్రతిష్టంగా అమలుపరిచేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ ను ఏర్పాటుచేసి జిల్లాల వారీగా దళిత సంఘాలు, మేధావుల నుండి సలహాలు, సూచనలు స్వీకరించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర జనాభాలో ఎస్సీలోని 59 ఉప కులాలకు వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ శాతం కల్పించాలన్నారు. జిల్లా యూనిట్ గా నియమించే ఎటువంటి ఉద్యోగాలలోనైనా జిల్లాలోని ఆయా ఎస్సీ కులాల జనాభా దామషా ప్రకారం రిజర్వేషన్ల శాతం అమలు చేయాలన్నారు. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్, ప్రైవేటు రంగాలలో కూడా ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఎస్సీ అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాలలో ఎస్సీ కులాలలో ఎక్కువ శాతం ఉన్నవారికి సీట్లు కేటాయించాలన్నారు. అదేవిధంగా నామినేటెడ్, దేవాలయ కమిటీలలో కూడా ఎస్సీ వర్గీకరణను పటిష్టంగా అమలుచేసే




విధంగా చట్టం చేయాలని అన్నారు.తెలంగాణ ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీమ్ అక్తర్ కు వినతి ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఎస్సీ వర్గీకరణపై అధ్యయన కోసం ఖమ్మం కు వచ్చిన ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీమ్ అక్తర్ కు పైన తెలిపిన వివిధ అంశాలపై వినతి పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కస్తాల క్రాంతి కుమార్, ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ నాయకులు తోళ్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీ-ఫైబర్ ద్వారా ఇంటింటికీ ఇంటర్నెట్ సేవలు

ముత్తారం, డిసెంబరు 12

): రాష్ట్రం లోని ప్రతి ఇంటికీ ఇంటర్నెట్ సేవలను టీ ఫైబర్ ద్వారా అందించేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల



శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హైదరాబాద్‌లో టీ–ఫైబర్ యాప్ ను పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ అరుణశ్రీతో ద్వారా పాల్గొ న్నారు. అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో రాష్ట్రంలో 7592కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఆజాద్ ఇంజనీరింగ్, ప్రీమియర్ ఎనర్జీస్, గ్లోబల్ ఎన్విరాన్ మెంట్, లెన్స్‌కార్ట్ సంస్థలతో ఎంఓయూ కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజలకు అందించే టీ–ఫైబర్ యాప్ ద్వారా టెలిఫోన్, ఇంటర్నెట్, కేబుల్ టీవీ, కంప్యూటర్ వంటి అన్ని రకాల సౌకర్యాలు అందు బాటులో ఉంటాయని, వీటిని వినియోగించుకో వాలని సూచించారు. రాష్ట్రవ్యా ప్తంగా ముందస్తుగా 3పైలెట్ గ్రామాలను ఎంపిక చేసి టీ–ఫైబర్ యాప్, ఇం టింటికీ ఇంటర్నెట్ కనెక్షన్స్ సౌకర్యాలు కల్పించా మన్నారు. ఇందులో నుంచి వచ్చే అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా ఈ సేవలు విస్తరి స్తామని అన్నారు. టీ–ఫైబర్ ప్రాజెక్టు ద్వారా మొదటి సంవత్సరం ప్రభుత్వ కార్యాలయాల కు బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్ అందిస్తామని అన్నారు.

# రైతును రాజు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

రుద్రంగి, డిసెంబరు 12

: రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకార మహోత్సవానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, తెలంగాణ కో ఆపరే టివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి హాజరయ్యారు. చైర్మన్ గా చెలుకల తిరుపతి, వైస్ చైర్మన్‌గా బొజ్జ మల్లేశం, డైరెక్టర్లుగా మాడిశెట్టి ప్రభాకర్, అల్లూరి సంతోష్‌రెడ్డి, గోపిడి రవీందర్, అమరబండ సాయికుమార్, ఈసరి శ్రీనివాస్, గుగులోత్ గజన్‌లాల్, కరీం అబ్దుల్, బాణాల లావణ్య, మర్రి కృష్ణ, ఇందూరి మధు, ఏనుగుల లచ్చిరెడ్డి, నాగుల శంకరయ్య ప్రమాణ స్వీకారం చేశారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, తెలంగాణ కో ఆపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతిని గజమాలతో సన్మానిం చారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పీసీసీ అధ్యక్ష హోదాలో రేవంత్‌రెడ్డి కలికోట సూరమ్మ చెరువు ను సందర్శించారన్నారు. వేములవాడ నియోజకవర్గంలో రూ 1,000 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారన్నారు. రుద్రంగిలో ఏటీసీ కళాశాల మంజూరు, మేడిపల్లి మండలానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేశామన్నారు.

# ఉద్యోగుల డ్రెస్సుపై నేమ్ బోర్డు

తిరుమల, డిసెంబర్ 12,

తిరుమలకు వెళ్తున్నారా.. అయితే ఈ కొత్త రూల్ గురించి తెలుసుకోండి. శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, అన్ని చర్యలు చేపడుతున్న టీటీడీ మరో కొత్త రూల్ ప్రవేశపెట్టింది. ఈ రూల్ తో భక్తులకు మెరుగైన సేవలు అందించడమే టీటీడీ లక్ష్యంగా కనిపిస్తోంది. టీటీడీ చైర్మన్ గా నియమితులైన బీఆర్ నాయుడు మరో కొత్త రూల్ ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారు. ఇంతకు ఆ రూల్ ఏమిటి? అసలు ఈ రూల్ తో భక్తులకు ఏమేర మంచి చేకూరనుందో తెలుసుకుందాం.

కలియుగ వైకుంఠం శ్రీ శ్రీనివాసుడి దర్శనార్థం దేశ విదేశాల నుండి తిరుమలకు భక్తులు వస్తుంటారు. అటువంటి భక్తులు ప్రధాన ఎదుర్కొంటున్న సమస్యలపై టీటీడీ కొత్త చైర్మన్ ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో కొత్త రూల్ ప్రవేశపెడుతున్నట్లు స్వయంగా చైర్మన్ వెల్లడించారు. కొందరు టీటీడీ ఉద్యోగులు భక్తుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని తన దృష్టికి వచ్చిందని, భక్తుల పట్ల దురుసుగా ప్రవర్తించే ఉద్యోగులపై చర్యలకు వెనుకాడబోనని చైర్మన్ తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలిగించే టీటీడీ ఉద్యోగులను గుర్తు పట్టేందుకు ఉద్యోగుల దుస్తులపై త్వరలోనే నేమ్ బ్యాడ్జ్ ఏర్పాటు చేయాలని టీటీడీ భావిస్తోంది. ఎందుకంటే కొందరు ఉద్యోగులు భక్తుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని, అటువంటి వారిని గుర్తించేందుకు టీటీడీ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నేమ్ బ్యాడ్జ్ ఇవ్వడం ద్వారా భక్తుల పట్ల అమర్యాదగా వ్యవహరించిన వారిని గుర్తించే అవకాశం ఉంటుంది. శ్రీనివాసుని దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల పట్ల బాధ్యతాయుతంగా, అంకితభావంతో టీటీడీ ఉద్యోగులు ప్రవర్తించేందుకు ఈ బ్యాడ్జ్ విధానం ఉపయోగకరంగా ఉంటుందని టీటీడీ పాలకమండలి భావిస్తోంది. టీటీడీ అన్ని విభాగాల్లో పనిచేసే ప్రతీ ఉద్యోగికి ఈ నేమ్ బ్యాడ్జ్ త్వరలోనే ఇచ్చేందుకు టీటీడీ ప్రయత్నం చేస్తోంది. ఈ రూల్ అమల్లోకి వస్తే, ఎవరైనా టీటీడీ ఉద్యోగి అమర్యాదగా ప్రవర్తిస్తే, మీరు ఆ నేమ్ బ్యాడ్జీ ద్వారా అతని వివరాలతో నేరుగా టీటీడీకి ఫిర్యాదు చేయవచ్చు. ఈ పద్ధతి ద్వారా భక్తులకు మెరుగైన సేవలను టీటీడీ ఉద్యోగులు కూడా అందించే వీలుంటుంది. అందుకే తిరుమలలో కొత్తగా అమలయ్యే ఈ రూల్ గురించి మీరు తెలుసుకోవాల్సిందే.

====================

# గిరిజన రైతుకు బేడీలు వేయడంపై కేటీఆర్ ఆవేదన

సచివాలయం

లగచర్ల గిరిజన రైతులకు బేడీలు వేసిన అంశంపైన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ప్రెస్ మీట్ నిర్వహించారు. గిరిజన రైతు బిడ్డ హీర్యా నాయక్ కు బేడీలు వేయడంపైన కెటిఆర్ తీవ్ర అగ్రహం, అవేదన వ్యక్తం చేసారు. గుండె నొప్పి వచ్చిన రైతన్నకు బేడీలు వేయడం అమానావీయం, రేవంత్ కూ?ర మనసత్వానికి నిదర్శనం. జైలులో ఉన్న రైతు బిడ్డ హీర్యా నాయక్ కి నిన్న గుండెల్లో నొప్పి వస్తే... వైద్య సహాయం అందించడంలో ప్రభుత్వం అసనత్వం చూపిందని అన్నారు.

ఈ వ్యవహారాన్ని కుటుంబ సభ్యులకు చెప్పకుండా, బయటకు చెప్పకుండా దాచిపెట్టే ప్రయత్నం చేసింది. ఆసుపత్రికి తరలియకుండా... తగిన చికిత్స అందించకుండా అమానవీయంగా వ్యవహరించింది. ఈరోజు ఉదయం మళ్లీ గుండెపోటు వచ్చింది... సంగారెడ్డి ఆసుపత్రికి తీసుకువెళ్లారు? ఇప్పుడు మేము ఒత్తిడి తేవడంతో హైదరాబాద్ కి తరలిస్తామని చెప్తున్నారు.. వారితోపాటు రాఘవేంద్ర, బసప్ప ఆరోగ్యం కూడా తీవ్రమైన ఇబ్బందుల్లో ఉంది.. మా నాయకుడు పట్నం నరేందర్ రెడ్డి కి అనేక ఆరోగ్య సమస్యలు ఉన్నాయి. గుండెపోటు వచ్చిన రైతుబిడ్డకు బేడీలు వేసి అన్యాయంగా, అమానవీయంగా ఆసుపత్రికి తీసుకువచ్చింది ప్రభుత్వం. స్ట్రెచర్ మీదనో, అంబులెన్స్ మీదనో తీసుకురావాల్సిన మనిషిని బేడీలు వేసి తీసుకువచ్చారు. ఇంతటి దుర్మార్గమైన అమానవీయమైన ప్రవర్తన క్షమార్హం కాదు. రాజ్యాంగం లోని 14, 16, 19 ఆర్టికల్స్ ప్రకారం వారి హక్కులను హరించడమే. నూతన క్రిమినల్ చట్టం బి ఎన్ ఎస్ ఎస్ ప్రకారం కూడా, పోలీస్ మాన్యువల్స్, జైల్ మాన్యువల్స్ ప్రకారం అండర్ ట్రావెల్స్ ఖైదీల హక్కులను హరించడమేనని అన్నారు.

రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్ర గవర్నర్ ఈ అంశం లోని తగిన విచారణకు ఆదేశించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ముఖ్యమంత్రి జైపూర్లో విందులు వినోదాలలో జల్సాలు చేసుకుంటూ చిందులు వేస్తున్నారు. కానీ తెలంగాణ గిరిజన రైతులు మాత్రం జైళ్లలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. రాహుల్ గాంధీకి నిజంగానే హృదయం ఉంటే, గిరిజనుల పట్ల ప్రేమ ఉంటే వెంటనే తమ ప్రభుత్వానికి కేసులు రద్దు చేయాలని ఆదేశాలు ఇవ్వాలి. ప్రభుత్వానికి చేతకాకుంటే వారందరికీ అవసరమైన వైద్య సహకారాన్ని, సహాయన్ని మా పార్టీ తరఫున అందిస్తాం. మా సామ్రాజ్యంలోకి మేము చెప్పిందే నడవాలని అహంకారంతోనే, రేవంత్ రెడ్డి ఆయన సోదరులు గిరిజన రైతన్నల ప్రాణాలు తీస్తున్నారు. కేవలం నా మాట వినలేదు అన్న ఏకైక కారణంతోనే వారి పైన దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాని విమర్శించారు.

# బాధిత కుటుంబానికి బీజేపీ నేతలు ఆర్థిక సహాయం

జగిత్యాలమండలంలోని సిరికొండ గ్రామానికి చెందిన బిజెపి మండల ప్రధాన కార్యదర్శి, సోషల్ మీడియా ధర్మపురి నియోజకవర్గ కో-కన్వీనర్ పంచిత లక్ష్మణ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బిజెపి నాయకులు కార్యకర్తలు విరాళాలుగా సేకరించిన 34,500 రూపాయల నగదును లక్ష్మణ్ కుటుంబ సభ్యులకు అందజేశారు.

# విడుదల రజనీ అడ్డంగా బుక్కైనట్టేనా

గుంటూరు, డిసెంబర్ 12, (న్యూస్ పల్స్)

సైబరాబాద్‌లో చంద్రబాబు నాటిన మొక్కను సార్ అంటూ..పొలిటికల్ స్క్రీన్ మీద అడుగు పెట్టిన ఆమె అనతికాలంలో..అందలమెక్కారు. మొదటిసారి ఎమ్మెల్యే అయి..గత వైసీపీ హయాంలో మంత్రిగా పనిచేశారు విడదల రజిని. ఐదేళ్లు ఎమ్మెల్యేగా ఉండి, రెండేళ్లే మంత్రి పదవిలోనే కొనసాగినా..అంతలోపే లెక్కలేనన్ని ఆరోపణల పాలయ్యారు. పవర్‌లో ఉన్నప్పుడే రజినిపై తీవ్రస్థాయిలో అలిగేషన్స్ వచ్చాయి. కూటమి అధికారంలోకి వచ్చాక చిలకలూరిపేటలో రజిని కరప్షన్ ఫైల్స్ బయటికి వస్తున్నాయి. చిలకలూరిపేటలో ఓ క్వారీ యజమాని బెదిరించి మాజీ మంత్రి రజిని 2 కోట్లు తీసుకున్నారని విజిలెన్స్ రిపోర్ట్ తేల్చింది. గుంటూరు జిల్లా విజిలెన్స్ ఎస్పీ ఐపీఎస్ అధికారి జాషువా.. రజిని పిఏలు చెరో 10 లక్షలు చొప్పున తీసుకున్నారని ఆరోపించింది. రెండు కోట్లు ఇస్తారా లేక 50 కోట్ల రూపాయల ఫైన్ పడేట్లుగా విజిలెన్స్ కేసులు బుక్ చేయించాలా అని అప్పటి గుంటూరు జిల్లా విజిలెన్స్ ఎస్పీ జాషువా బెదిరించారని నివేదికలో మెన్షన్ చేశారు అధికారులు. వీరందరిపై క్రిమినల్ కేసులు పెట్టాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసింది విజిలెన్స్ విభాగంపల్నాడు జిల్లా యడ్లపాడులోని ఓ స్టోన్‌క్రషర్ యజమానులను బెదిరించి మాజీ మంత్రి విడదల రజిని, ఐపీఎస్ అధికారి పల్లె జాషువా రూ.2.20 కోట్లు అక్రమంగా వసూలు చేసినట్లు చెబుతోంది విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్. అందులో రూ.2 కోట్లు విడదల రజిని, రూ.10 లక్షలు జాషువా, మరో రూ.10 లక్షలు రజిని పీఏ తీసుకున్నట్లు నిర్ధారించింది. వీరందరిపైనా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, జాషువాపై ఆల్ ఇండియా సర్వీస్ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేస్తూ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఈ వసూళ్లే కాదు..చిలకూరిపేటలో జగనన్న కాలనీలకు సేకరించిన భూములకు చెందిన రైతుల నుంచి కోటి 16 లక్షల రూపాయల కమిషన్ తీసుకున్నారని విడదల రజినిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ బాగోతం బయటపడగానే సర్దుకున్న మాజీ మంత్రి రైతులకు ఆ మొత్తం తిరిగిచ్చేశారట. దీంతో పోలీసు కేసు నుంచి తప్పించుకున్నారు రజిని. ఎన్నికల ముందు చిలకలూరిపేట టికెట్ ఇప్పిస్తానని అప్పటి వైసీపీ ఇన్‌చార్జి మల్లుల



రాజేశ్ నాయుడు నుంచి దాదాపు 6 కోట్లు తీసుకున్నారని ఆయన ఆరోపించారు. రాజేశ్‌కు కొంత మొత్తం తిరిగిచ్చినా..ఇంకా డబ్బు రాకపోవడంతో ఆయన చర్యలకు సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు స్టోన్ క్రషర్ యజమానుల నుంచి డబ్బులు తీసుకున్నారని విజిలెన్స్ ప్రభుత్వానికి రిపోర్ట్ ఇచ్చింది. ఇలా ఆమెకు వరుస కేసులు..అలిగేషన్స్ తలనొప్పిగా మారాయిపార్టీ అధికారంలో ఉండగా హల్‌చల్ చేసిన మాజీమంత్రి విడదల రజిని, అవినీతి వ్యవహారాలతో డిఫెన్స్‌లో పడిపోయారట. కేసులు, అవినీతి ఆరోపణలు చుట్టుముట్టడంతో జంపింగ్‌కు రెడీ అయ్యారన్న టాక్ వినిపించింది. ఆమె జనసేనలో చేరుతారని వార్తలు వచ్చాయి. అంతలోనే విడదల రజినికి మళ్లీ చిలకలూరిపేట నియోజకవర్గ ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించింది వైసీపీ అధిష్టానం. అయితే ఇప్పుడు విజిలెన్స్ రిపోర్ట్‌తో ప్రభుత్వం చర్యలకు సిద్ధమవుతోన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇలా వరుస కేసులు ఆమెను చుట్టు ముట్టే అవకాశం కనిపిస్తోంది.

# 16 నుంచి ధనర్మాసం.... సుప్రభాత సేవకు బదులు తిరుప్పావై

తిరుమల, డిసెంబర్ 12,

తిరుమల శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం ముఖ్యమైన అప్డేట్ ఇచ్చింది. తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి మాసోత్సవాల్లో అత్యంత ముఖ్యమైనదిగా భావించే ధనుర్మాసం డిసెంబరు 16వ తేదీన ప్రారంభం కానున్నట్లు తెలిపింది. ఆరోజు ఉదయం 6.57 గంటలకు ధనుర్మాన ఘడియలు ప్రారంభమవుతాయని పేర్కొంది. ధనుర్మాస ఘడియాల నేపథ్యంలో డిసెంబరు 17వ తేదీ నుంచి స్వామివారికి నిర్వహించే సుప్రభాత సేవ స్థానంలో తిరుప్పావై నివేదిస్తారని టీటీడీ తాజా ప్రకటనలో వెల్లడించింది.. కాగా జనవరి 14న ధనుర్మాస ఘడియలు ముగియనున్నాయి. ధనుర్మాసం సందర్భంగా శ్రీవారికి విశేష కైంకర్యాలు నిర్వహిస్తారు. బిల్వ పత్రాలతో సహస్ర నామార్చన చేస్తారు. శ్రీవిల్లి పుత్తూరు చిలుకలను ప్రతి రోజూ స్వామివారికి అలంకరిస్తారు. ధనుర్మాసం సందర్భంగా శ్రీవారికి విశేష నైవేద్యాలుగా దోశ, బెల్లం దోశ, సుండలు, సీరా, పొంగల్ వంటి ప్రసాదాలను నివేదిస్తారని టీటీడీ తెలిపింది. పురాణాల ప్రకారం ధనుర్మాసంలో దేవతలు సూర్యోదయానికి ఒకటిన్నర గంట ముందుగా నిద్రలేచి బ్రహ్మ ముహూర్తంలో శ్రీమహావిష్ణువును ప్రత్యేకంగా ప్రార్థిస్తారు. కావున ఈ మాసానికి సౌరమానంలో ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. 12 మంది ఆళ్వార్లలో శ్రీ ఆండాళ్(గోదాదేవి) ఒకరు. ఈమెను నాచియార్ అని కూడా పిలుస్తారు. శ్రీవేంకటేశ్వరస్వామివారిని స్తుతిస్తూ ఆండాళ్ రచించిన 30 పాశురాలను కలిపి తిరుప్పావై అంటారు. ఆళ్వార్ దివ్యప్రబంధంలో తిరుప్పావై ఒక భాగం. తమిళ సాహిత్యంలో దీనికి విశేష ప్రాచుర్యం ఉంది. శ్రీవారి ఆలయంలో నెల రోజులపాటు జరిగే తిరుప్పావై పారాయణంలో రోజుకు ఒకటి వంతున అర్చకులు నివేదిస్తారు. ఈ సందర్భంలో సాధారణంగా భోగశ్రీనివాసమూర్తికి బదులుగా శ్రీకృష్ణస్వామివారికి ఏకాంతసేవ నిర్వహిస్తారు. ఈ తిరుప్పావై పఠనం పూర్తిగా ఏకాంతంగా జరుగుతుంది.



12న తిరుమలలో చక్రతీర్థ ముక్కోటి:

తిరుమలలో జరిగే ఉత్సవాల్లో అత్యంత ప్రముఖమైన చక్రతీర్థ ముక్కోటి ఈనెల 12వ తేదీన ఘనంగా జరుగనుంది. పౌరాణిక నేపథ్యంలో తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వెలసివున్న శేషగిరులమీద దక్షిణభాగంలో కొన్ని మైళ్ల దూరంలో మహా పవిత్రతీర్థమగు చక్ర తీర్థం వెలసివుంది. ప్రతి ఏడాది కార్తీక మాసం శుద్ధద్వాదశినాడు ఈ చక్రతీర్థ ముక్కోటి తిరుమలలో జరుగుతుంది. ఆరోజున స్వామివారికి ప్రాతఃకాల, మధ్యాహ్న ఆరాధనలు పూర్తి చేశారు. ఆ తరువాత అర్చకులు, పరిచారకులు, ఉద్యోగులు, భక్తులు, యాత్రికులు మంగళవాయద్యాలతో స్వామివారు ఆలయం నుండి ఊరేగింపుగా చక్రతీర్థానికి వెళతారు. చక్రతీర్థంలో వెలసివున్న శ్రీ చక్రత్తాళ్వారు వారికి, నరసింహస్వామివారికి, ఆంజనేయస్వామివారికి అభిషేకం, పుష్పాలంకారం, ఆరాధన చేస్తారు. హారతి నివేదించిన అనంతరం తిరిగి శ్రీవారి ఆలయానికి చేరుకుంటారు. వరాహ పూరాణ నేపథ్యంలో తిరుమలలోని శేషగిరులలో వెలసివున్న 66కోట్ల తీర్థాలలో అత్యంత ముఖ్యమైనవిగా చెప్పబడే సప్త తీర్థాలలో చక్రతీర్థము కూడా ఒకటిగా భాసిల్లుతోంది.

# విద్యాదీవెన పథకానికి గ్రీన్ సిగ్నల్

నెల్లూరు, డిసెంబర్ 12,

ఏపీలో రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. వైసీపీ ప్రభుత్వంలో రద్దు చేసిన పథకాలను త్వరలో పునరుద్ధరించేందుకు సిద్ధమవుతోంది. దళితులకు రద్దు చేసిన పథకాలను పునరుద్దరించనున్నట్టు మంత్రి డోలా బాలవీరాంజనేయులు ప్రకటించారు. రాష్ట్రంలో ఎస్సీ సంక్షేమ పథకాలన్నీ అర్హులైన వారికి అందిస్తామని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఎస్సీ సంక్షేమ పథకాలన్నింటినీ తిరిగి పునరుద్దరిస్తామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. గత ప్రభుత్వం కమిటీ హాల్స్ ను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహించారని, రాష్ట్ర వ్యాప్తంగా అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాల్స్ ను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. త్వరలోనే రాష్ట్రంలోని క్రిస్టియన్స్ అందరికీ క్రిస్మస్ కానుక అందిస్తామన్నారు.

అంబేద్కర్ విదేశీ విద్యా దీవెన పథకాన్ని కూడా పునరుద్ధరిస్తామన్నారు. రాష్ట్రంలో రూ. 340 కోట్లతో నూతన ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను నిర్మిస్తామన్నారు.. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా డిసెంబర్, జనవరి నెలలోనే రుణాలు అందిస్తామన్నారు. గత ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ని మూడు ముక్కలు చేసి నిధులు అందివ్వకుండా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. లిడ్ కాప్ కు నిధులు అందించి రుణాలు అందిస్తామాన్నారు. విజయవాడ ఆటోనగర్ లో విలువైన భూములను అన్యాక్రాంతం చేశారని, అక్కడ పిపిపి మోడల్ లో వాటిని అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్స్ రిపేరుకు రూ.140 కోట్లు కేటాయించినట్టు తెలిపారు. ఐదు నెలల పాలనలో హాస్టల్ విద్యార్థులకు కార్పొరేట్ వైద్యం అందించి, వారి ఆరోగ్యానికి కాపాడే చర్యలు తీసుకున్నట్టు వివరించారు. అమరావతిలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి స్థలం కేటాయిస్తే గత ప్రభుత్వం స్థలాన్ని మార్చి విజయవాడ స్వరాజ్ మైదానంలో ఆ విగ్రహం పెట్టారన్నారు.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాజెక్టుకు సంబంధించి అసంపూర్తిగా ఉన్న హాల్స్, తదితర పనులను పూర్తి చేస్తామన్నారు.. విజయవాడ నగరంలో ఉన్న హాస్టల్స్ రిపేర్ కి రూ. 42 లక్షల నిధులు కేటాయించామాన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన హాస్టల్ బకాయిలను కూడా చెల్లించకుండా విద్యార్థులను పట్టించుకోలేదని, విద్యార్థులను ఇబ్బంది పెట్టకుండా డిసెంబర్ నెలలోనే బకాయిలు చెల్లిస్తామన్నారు. నాణ్యతతో కూడిన యూనిఫామ్స్, బ్యాగులను పాఠశాలలు ప్రారంభానికి ముందే విద్యార్థులకు అందిస్తామన్నారు.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతోపాటు శానిటేషన్ కి అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు.. రాబోయే కాలంలో సాంఘిక సంక్షేమ శాఖ లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తామన్నారు.

# ఏసీబీ కస్టడికి నిఖేష్ కుమార్

హైదరాబాద్

చంచల్ గూడ జైల్లో రిమాండ్ లో ఇరిగేషన్ ఏఈ నిఖేష్ కుమార్ ను ఏసీబీ అధికాఆరులు గురువారం కు కస్టడీ కి తీసుకున్నారు. అయనను ఆదాయానికి మించిన ఆస్థుల కేసులో ఏసిబి అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు అయనను గురువారం చనీచల్ గూడా జైలు నుంచి కస్టడీకి తీసుకున్నారు. నిఖేస్ కుమార్ 500కోట్లకు పైగా అక్రమ ఆస్థులు కూడబెట్టాడని ఆరోపణలు వచ్చాయి. బీనామి ఆస్థులపై ఏసీబీ దర్యాప్తు చేయనుంది.

# ఈ దొంగ బూట్లనే టార్గెట్ చేస్తాడు

మేడ్చల్

రామంతపూర్ లో ఓ వింత దొంగ ఉప్పల్ పోలీసులకు చిక్కాడు. నగలు, బైకులు, డబ్బులు ఎత్తుకెళ్లి దొంగను చూశాం కానీ ఇంటి గేటు బయట విడిచిన బూట్లను ఎత్తుకెళ్తున్నాడు ఈ వింత దొంగ. రామంతపూర్ వాసవి నగర్ లో మల్లేష్ రేణుక గత కొంత కాలం నుండి నివాసం ఉంటున్నారు. గత రెండు నెలల నుండి సుమారుగా 100 ఇండ్ల వరకు పైగా దొంగతనం చేసి వెయ్యి బూట్లను ఎత్తుకెళ్లాడు. నాలుగు రోజులపాటు ఈ వింత దొంగ పై నిఘా ఉంచి కాలనీవాసులు అతన్ని పట్టుకున్నారు. పట్టుకున్న దొంగను ఉప్పల్ పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేసారు. అయితే ఎత్తుకెళ్లిన బూట్లను ఎర్రగడ్డలో వంద,200కు అమ్ముకుంటున్నట్టు ఉప్పల్ పోలీసులు తెలిపారు. ఐతే ఈ విషయంపై ఉప్పల్ పోలీస్ స్టేషన్ కు భార్యాభర్తలను పిలిచి విచారించగా, భార్య మద్యం మత్తులో వచ్చి పోలీస్ స్టేషన్లో హల్చల్ చేసింది.

# రావిపహాడ్ లో ఉద్రిక్తత

సూర్యాపేట

మోతే మండలం, రావిపహాడ్ లోని ఎంఎన్కే బయోఫ్యూయల్స్ కంపెనీ వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. గురువారం నాడు కంపెనీ లోపలికి వెళ్ళడానికి ఆందోళనకారులు ప్రయత్నీ చేసారు. వారిని పోలీసులు అడ్డుకున్నారు. దాంతో ఆందోళనకారులకి, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. బయోఫ్యూయల్స్ కంపెనీని మూసేయాలంటూ గ్రామస్తులు,అఖిలపక్ష నాయకులు ఆందోళనకు దిగారు.

# సచివాలయ విధినిర్వహణలో ఇకపై ఉద్యోగుల నిర్లక్ష్యానికి చెక్

హైదరాబాద్

రాష్ట్ర సచివాలయంలో ఉద్యోగులు సమయపాలన పాటించేలా చర్యలు అమలులోకి వచ్చాయి. గురువారం నుంచి నుంచి ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ అమలు లోకి వచ్చింది. సచివాలయంలో పనిచేసే అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి దీనిని వర్తింపజేయనున్నారు. ఔట్ సోర్సింగ్, సచివాలయం హెడ్ నుంచి వేతనాలు పొందే ప్రతి ఉద్యోగికి తప్పనిసరిగా ఫేషియల్ అటెండెన్స్ అమల్లో ఉంటుందని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# జెడ్పి బాలికల పాఠశాలలో కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం నిర్వహణ

మంథనిమంథని పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో గురువారం ఇండియా లిటరసీ ప్రాజెక్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై కెరీర్ గైడ్ కోట కిషోర్ బాబు విద్యార్థులకు పదవ తరగతి తరువాత వివిధ కోర్సులు,విద్య అవకాశాలు,పలు అంశాలు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్ సుమలత మాట్లాడుతూ పదవ తరగతి తరువాత ఏమిటి అనే సందేహంతో ఉన్న ప్రతి విద్యార్థి కి ఒక దిశ నిర్దేశం చేసేలా విద్యార్థులకు కోర్సులు గురించి తెలియ చేయడమే కాకుండా విద్యార్థులకు ఎప్పుడు అందుబాటు లో ఉండేందుకు డిజిటల్ రిసోర్స్ అయిన చాట్ బొట్ నంబర్, హెల్ప్ లైన్ నంబర్ , వెబ్సైట్ ఉపయోగించి కెరీర్ పై మరింత అవగాహన పెంచుకోవడానికి ఈ ప్రోగ్రాం ఎంతో ఉపయోగకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఇండియా లిటరసీ ప్రాజెక్టు వారిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గీట్ల భరత్ రెడ్డి, పరంజ్యోతి, పోచయ్య, దొంతుల కుమార్ లతో పాటు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్నారి సాయి సాన్విత ను ఘనంగా సన్మానించిన సనాతన ధర్మ గీత ప్రచార సమితి

మంథని శ్రీ భగవద్గీత కంఠస్థ పోటీలలో రాష్ట్రస్థాయిలో మూడో బహుమతి సాధించిన మంథని కాకతీయ హై స్కూల్ లో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని కందునూరి సాయి సాన్విత ను, ఆమె తండ్రి సంతోష్ ను సనాతన ధర్మ గీత ప్రచార సమితి ఆధ్వర్యంలో గురువారం పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. గీత జయంతి ని పురస్కరించుకొని మంథనిలో ఇంటింట భగవద్గీత 555వ రోజు పూర్తి చేసుకున్న సందర్భంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. సనాతన ధర్మ ప్రచారంలో భాగంగా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గుప్తా, జిల్లా ప్రముఖ కనుకుంట్ల స్వామి, సలహాదారు రామడుగు మారుతి రావు, సనాతన ధర్మ గీత ప్రచారకులు మేడగొని రాజమౌళి గౌడ్, తూర్పాటి రాము, గీతా కమిటీ ఉపాధ్యక్షురాలు గాదె లావణ్య, కాకతీయ హై స్కూల్ హెచ్ఎం ప్రదీప్ రెడ్డి, కాకతీయ హై స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని చిన్నారి సాయి సాన్విత ను అభినందించారు.

# అప్రూవర్ గా బోరుగడ్డ

గుంటూరు, డిసెంబర్ 12, (

బోరుగడ్డ అనిల్ కుమార్ అప్రూవర్ గా మారుతున్నారా? అదే సేఫ్ అని భావిస్తున్నారా? లేకుంటే ఇబ్బందులు తప్పవని అనుకుంటున్నారా? వైసీపీ నుంచి ఆయనకు సహాయ నిరాకరణ ఎదురవుతోందా? అందుకే ఈ నిర్ణయానికి వచ్చారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. గత ఐదేళ్ల వైసిపి హయాంలో బోరుగడ్డ అనిల్ కుమార్ విపరీతంగా చెలరేగిపోయారు. చిన్నా పెద్ద అన్న తేడా లేకుండా అందరిపై విరుచుకుపడేవారు. అసభ్య పదజాలాలతో దూషించేవారు. చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్ లను లక్ష్యంగా చేసుకొని ఎంతకైనా తెగించి మాట్లాడేవారు. ఆయన సోషల్ మీడియాలో పెట్టిన పోస్టింగులు కూడా దారుణంగా ఉండేవి. అదే సమయంలో గత ఐదేళ్లలో ఆయన చేసిన అక్రమాలు కూడా ఎక్కువేనని తెలుస్తోంది. కూటమి అధికారంలోకి రావడంతో అవి ఒక్కొక్కటి బయటపడుతున్నాయి. ఓ చర్చి ఫాస్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అరెస్టు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇంతలో రాష్ట్రవ్యాప్తంగా ఆయనపై ఫిర్యాదులు పెరుగుతున్నాయి. ఇంకో వైపు చూస్తుంటే వైసీపీ నుంచి ఎటువంటి సాయం అందడం లేదు. విచారణలో షాక్ ట్రీట్మెంట్ ఇస్తున్నారు పోలీసులు. దీంతో ఒక్కో నిజాలు బయటకు వస్తున్నాయి. అయితే అప్రూవర్ గా మారి సహకరిస్తే తాను బయటపడగలనని.. లేకుంటే ఇబ్బందికర పరిస్థితులు తప్పవని అనిల్ కుమార్ కు తెలుసు. అందుకే ఆయన ఆ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.బోరుగడ్డ అనిల్ కుమార్ పై రౌడీషీట్ కూడా ఉంది. న్యాయవాది అని కూడా చెప్పుకుంటారు. అయితే ఓ సాధారణ వ్యక్తి చంద్రబాబుతో పాటు పవన్ పై వ్యక్తిగత విమర్శలకు దిగడం అంత ఈజీ కాదు. ఆయన వెనుక పెద్దలు ఉన్నారు అన్నది ఒక అనుమానం. అనిల్ వ్యవహార శైలిపై రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఫిర్యాదులు కొనసాగుతున్నాయి. అయితే ఇదే పరిస్థితి కొనసాగితే తనకు జైలు జీవితమే గతి అవుతుందని బోరుగడ్డ భయపడుతున్నారట. ఇంత జరుగుతున్నా వైసిపి నుంచి న్యాయ సహాయం సైతం అందడం లేదు. దీంతో ఆయన దిక్కుతోచని స్థితికి చేరుకున్నారు. తన చుట్టూ ఉచ్చు బిగుస్తోందని.. దాని నుంచి తప్పించుకోవాలంటే అప్రూవర్ గా మారడమే మంచిదని ఆయన ఒక ఆలోచనకు వచ్చినట్లు సమాచారం.బోరుగడ్డ అనిల్ కుమార్ ఇద్దరు వ్యక్తుల పేర్లు వెల్లడించినట్లు ప్రచారం జరుగుతోంది. సోషల్ మీడియాలో భాను పెట్టి అనుచిత పోస్టుల వెనుక ఆ ఇద్దరు వ్యక్తులు ఉన్నారని విచారణలో పేర్కొన్నట్లు సమాచారం. ఆ ఇద్దరూ తాడేపల్లి కేంద్రంగానే రాజకీయాలు చేస్తారని.. బయటకు రారని బోరుగడ్డ పోలీసులకు చెప్పినట్లుగా తెలుస్తోంది. దీంతో బోరుగడ్డను మరింత లోతుగా విచారించే పనిలో పడ్డారు పోలీసులు. పనిలో పనిగా బోరుగడ్డను అప్రూవర్ గా మార్చి.. వైసీపీ కీలక నేతల చుట్టూ మరింత ఉచ్చు బిగించడమే లక్ష్యంగా పోలీసులు ముందుకు సాగుతున్నట్లు సమాచారం.

# ఇంటి వద్దకు పౌర సేవలు

నల్గొండ, డిసెంబర్ 12,

తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు శుభవార్త చెప్పింది. పౌరసేవలను మరింత సులభతరం చేయనుంది. సరికొత్త మొబైల్ యాప్ ను అందుబాటులోకి తేనుంది. దీని ద్వారా పౌరులకు సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యమని ప్రభుత్వం చెబుతోంది. ఈ యావ్‌తో ఇంటి వద్దే పౌర సేవలు అందనున్నాయి.తెలంగాణ ప్రజలు ఇంటి నుంచే పౌరసేవలు పొందేందుకు వీలుగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుకోసం ప్రత్యేకంగా మీసేవ యాప్‌ను ఐటీశాఖ సిద్ధం చేసింది. ఈ యాప్ ద్వారా దాదాపు 150 రకాల పౌర సేవలను పొందవచ్చు. హైదరాబాద్ మెట్రో స్టేషన్లు, షాపింగ్ మాల్స్, కలెక్టరేట్లు వంటి రద్దీ ప్రాంతాల్లో ఇంటరాక్టివ్ కియోస్క్ ద్వారా కూడా ప్రజలు పౌర సేవలు పొందవచ్చు. డిజిటల్ చెల్లింపులు, అప్లికేషన్లు, సర్టిఫికెట్‌లు ప్రింట్ తీసుకునే అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తోంది.మీసేవలో తెలంగాణ ప్రభుత్వం కొత్త సర్వీసులను చేర్చింది. దివ్యాంగుల గుర్తింపు కార్డులు, వృద్ధుల సంక్షేమ కేసుల పర్యవేక్షణ, సదరం సర్టిఫికెట్ల జారీ, టూరిజం హోటల్స్, ప్యాకేజీల బుకింగ్, పర్మిట్ల రెన్యూవల్, కొత్తవి జారీ చేయటం, వాల్టా చట్టం కింద చెట్ల తొలగింపు, తరలించేందుకు అనుమతులకు సంబంధించిన సర్వీసులను మీసేవలో చేర్చింది. ఈ నిర్ణయంతో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే బాధ తప్పింది.గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్‌నెట్ విప్లవానికి రేవంత్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రూ.300కే ఇంటర్‌నెట్ కనెక్షన్ అందుబాటులోకి తీసుకురానుంది. లక్షల ఇళ్లకు దశలవారీగా ప్రభుత్వం ఇంటర్ నెట్ సౌకర్యం కల్పించనుంది. ఈ కనెక్షన్ తీసుకుంటే వర్చువల్ నెట్‌వర్క్‌తో పాటు.. టెలిఫోన్, తెలుగు ఓటీటీలను ప్రజలు చూడటానికి వీలుంటుంది. మొదటి దశలో నారాయణపేట, సంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాల్లోని 2,096 పంచాయతీల్లో దీన్ని అమలు చేయనున్నారు.ఈ కనెక్షన్ తీసుకుంటే ప్రతి ఇంట్లో ఉన్న టీవీనే కంప్యూటర్‌గా మారుతుందని అధికారులు చెబుతున్నారు. 20 ఎంబీపీఎస్ స్పీడ్‌తో కనెక్షన్ ఇస్తారని చెబుతున్నారు. ఈ కనెక్షన్ ద్వారా చెల్లింపులు కూడా చేయవచ్చని.. గ్రామంలోని అన్ని కార్యాలయాలకు, స్కూళ్లకు కూడా కనెక్షన్ ఇవ్వనున్నట్టు అధికారులు వివరిస్తున్నారు. టీవీనే కంప్యూటర్‌గా మారుతుంది కాబట్టి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే అవకాశముంది.ఈ కనెక్షన్ తీసుకునేవారితో హైదరాబాద్ నుంచే ముఖ్యమంత్రి నేరుగా మాట్లాడే వీలు కలుగుతుందని.. అధికారులు చెబుతున్నారు. ప్రతి గ్రామంలోనూ జంక్షన్లు, ఇతర చోట్ల కూడా అత్యాధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి.. ఫైబర్ నెట్‌తో అనుసంధానం చేయబోతున్నారు. ఇవి ప్రతి పోలీస్ స్టేషన్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానమవుతాయని అధికారులు వివరిస్తున్నారు.

# నేటికి భారత పార్లమెంటుపై ఇస్లామిక్ ఉగ్రవాదులు చేసిన దాడి కి 23ఏళ్ళు

## -అమరులైన జవాన్లకు ఘన నివాళులు ూ

## 29సినిమాను తలపించే క్రైమ్ కథ

తన కూతురు పట్ల అసభ్యంగా ప్రవర్తించిన బంధువును కువైట్ నుంచి వచ్చి చంపిన తండ్రి శనివారం కువైట్ నుండి వచ్చి హత్య.. తిరిగి కువైట్ వెళ్లిపోయిన అతడు బుధవారం వీడియో విడుదల చేయడంతో వెలుగులోకి వచ్చిన ఉదంతం.అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె మండలం కొత్తమంగంపేటలో దివ్యాంగుడైన గుట్ట ఆంజనేయులు (59) దారుణ హత్యకు గురయ్యారు.పోలీసులు అనుమానాస్పద మృతి కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.అయితే కొత్త మంగంపేటకు చెందిన చంద్రకళ, ఆమె భర్త ఆంజనేయప్రసాద్ కువైట్లో ఉంటున్నారు. దీంతో తమ కుమార్తె(12)ను ఊళ్లో ఉంటున్న చెల్లెలు లక్ష్మి, వెంకటరమణ దంపతుల వద్ద ఉంచారు. ఇటీవల వెంకటరమణ తండ్రి ఆంజనేయులు మనవరాలి వరసయ్యే ఆ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు.

ఆ విషయాన్ని బాలిక తన తల్లి చంద్రకళకు ఫోన్ చేసి తెలిపింది. ఆమె వెంటనే చెల్లెలు లక్ష్మికి ఫోన్ చేసి అడగ్గా, ఆమె సరిగా స్పందించలేదు. ఆందోళనతో చంద్రకళ కువైట్ నుంచి వచ్చి ఓబులవారిపల్లె పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేసింది.పోలీసులు నిందితుడు ఆంజనేయులును పిలిపించి మందలించి వదిలేశారు. ఆమె ఈ విషయాన్ని భర్త ఆంజనేయ ప్రసాద్‌కు చెప్పింది.తీవ్ర ఆవేదనకు గురైన అతడు ఆడపిల్లపై అసభ్యకరంగా ప్రవర్తించినా పోలీసులు పట్టించుకోకపోవడం ఏమిటని ఆవేదన చెందాడు.కువైట్ నుంచి వచ్చి శనివారం ఇంటి ఆవరణలో నిద్రిస్తున్న ఆంజనేయులు తలపై ఇనుప రాడ్డుతో మోది హత్య చేసి వెంటనే కువైట్ వెళ్లిపోయాడు.అనంతరం ఈ విషయాన్ని వివరిస్తూ సామాజిక మాధ్యమాల్లో వీడియో పోస్టు చేశాడు. ఆడ బిడ్డ తండ్రిగా తాను చేసింది న్యాయమేనని.. పోలీసులకు లొంగిపోతానని వెల్లడించాడు.

# వైకాపాకు గుడ్ బై చెప్పిన అవంతి శ్రీనివాస్

విశాఖపట్నం

వైఎస్సార్సీపీ ముఖ్యనేత, మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ పార్టీకి గుడ్ బై చెప్పేశారు. వైసీపీకి , పార్టీ సభ్యత్వానికి, భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త పదవికి అవంతి రాజీనామా చేశారు.రాజకీయాలతో కుటుంబానికి కూడా దూరంగానే ఉన్నానని... వ్యక్తిగత కారణాల దృష్ట్యా రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు.కొంతకాలం రాజకీయాలకు దూరంగా ఉంటానని.. ఎవరి మీద విమర్శలు చేయాల్సిన అవసరం లేదన్నారు.ప్రజలకు అనేక పథకాలు ఇచ్చినప్పటికీ, అభివృద్ధి చేసినప్పటికీ ఎందుకు ఇలా జరిగిందనేది విశ్లేషణ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్థానికంగా ఉన్న వారిని కాకుండా పైన ఉన్న వారిని చూసి నిర్ణయం తీసుకున్నారని భావిస్తున్నట్లు వ్యాఖ్యలు చేశారు

# ఆకస్మిక మరణాలకు కొవిడ్ వ్యాక్సినే కారణమా

ముంబై, డిసెంబర్12, (న్యూస్ పల్స్)




కోవిడ్19 మహమ్మారి రెండేళ్ల పాటు విలయతాండవం చేసింది.. కోట్లాది మంది ఈ వైరస్ బారిన పడగా.. లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే.. కరోనా మహమ్మారి వ్యాప్తి చెందిన తర్వాత.. భారతదేశంలో ఆకస్మిక గుండెపోటు కారణంగా మరణాల సంఖ్య గణనీయంగా పెరిగింది. అయితే ఈ మరణాలకు కరోనా వ్యాక్సిన్ ప్రధాన కారణమని ప్రజల్లో అపోహ నెలకొంది.. కోవిడ్ వ్యాక్సిన్ గురించి ప్రచురించిన కొన్ని అధ్యయనాలతో ప్రజలు గుండె పోటు మరణాలకు అదే కారణమని భావిస్తున్నారు.. అయితే, దేశంలో గుండెపోటు కారణంగా ఆకస్మిక మరణాలకు కోవిడ్ వ్యాక్సిన్ ప్రధాన కారణం కాదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆకస్మిక మరణాలకు కరోనా వ్యాక్సిన్ కారణం కాదని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా అన్నారు. ఇందుకోసం భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) పరిశోధనలను కూడా ఆరోగ్య మంత్రి రాజ్యసభలో సమర్పించారు.దేశంలో గుండెపోటు కారణంగా ఆకస్మిక మరణాలకు కరోనా వ్యాక్సిన్ కారణం కాదని (ఐసీఎంఆర్) పరిశోధనలో పేర్కొంది. ఇలాంటి మరణాలకు 5 అంశాలు కారణమని నివేదికలో పేర్కొన్నారు. (ఐసీఎంఆర్) నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎపిడెమియాలజీ 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు గల ఆరోగ్యవంతమైన వ్యక్తులపై ఒక అధ్యయనం నిర్వహించింది.ఈ పరిశోధన 19 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 47 ఆసుపత్రులలో నిర్వహించింది. (ఐసీఎంఆర్) పూర్తిగా ఆరోగ్యంగా ఉన్న.. ఎటువంటి వ్యాధి లేని వ్యక్తులను పరిగణనలోకి తీసుకొని ఈ నివేదికను తయారు చేసింది. దీనిలో అక్టోబర్ 1, 2021 ? మార్చి 31, 2023 మధ్య తెలియని కారణాల వల్ల కొందరు హఠాత్తుగా మరణించినట్లు తెలిపింది. ఈ విశ్లేషణలో మొత్తం 729 ఆకస్మిక మరణాలు గురించి వివరించింది.కరోనా వ్యాక్సిన్‌తో దేశంలోని యువత, పెద్దలలో ఆకస్మిక మరణాల ప్రమాదం పెరగదని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఎఆఓఖీ) అధ్యయనం ద్వారా స్పష్టమైందని కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా పార్లమెంటుకు తెలిపారు. కరోనా వ్యాక్సిన్ అటువంటి మరణాల సంభావ్యతను తగ్గిస్తుందని ఈ అధ్యయనం చూపిస్తుంది.గత కొన్నేళ్లుగా దేశంలో ఆకస్మిక మరణాలకు కరోనా వ్యాక్సిన్ కారణమనే భయాందోళనలను దృష్టిలో ఉంచుకుని (ఐసీఎంఆర్) ఈ పరిశోధనను నిర్వహించింది. (ఐసీఎంఆర్) తన పరిశోధనలో 19 రాష్ట్రాలు ? కేంద్రపాలిత ప్రాంతాలలో 47 ఆసుపత్రులలో ఈ పరిశోధనను నిర్వహించింది..పరిశోధన సమయంలో.. (ఐసీఎంఆర్) అకస్మాత్తుగా మరణించిన 729 కేసులను శాంపిల్స్‌గా తీసుకుంది.. అయితే మొత్తంగా 2916 నమూనాలు తీసుకోన్నారు.. కొందరు గుండెపోటు వచ్చిన తర్వాత బతికి ఉన్నట్లు తెలిపారు. ఒకటి లేదా రెండు డోస్‌ల కరోనా వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల ఎటువంటి కారణం లేకుండా ఆకస్మిక మరణం సంభవించే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని పరిశోధనలో వెల్లడైంది.కరోనా వ్యాక్సినేషన్ దుష్ప్రభావాలను గుర్తించేందుకు అడ్వర్స్ ఈవెంట్ ఫాలోయింగ్ ఇమ్యునైజేషన్ (ఏఈఎఫ్ఐ) పేరుతో ఒక నిఘా వ్యవస్థను కూడా రూపొందించినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రి నడ్డా తెలిపారు. టీకా కేంద్రాలలో అనాఫిలాక్సిస్ కిట్‌లు అందుబాటులో ఉంచామన్నారు.. టీకా వేసిన తర్వాత, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా 30 నిమిషాల పాటు పరిశీలనలో ఉంచబడతారని వివరించారు.

# రాజమండ్రి - ఢిల్లీకి విమాన సర్వీసులు ప్రారంభం

రాజమండ్రి

రాజమండ్రిలో మధురపూడి విమానాశ్రయం నుంచి ఢిల్లీకి గురువారం నుండి విమాన సర్వీసులు ప్రారంభం అయ్యాయి ఈ సర్వీస్ లను కేంద్ర విమానాలు శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు.. 6ఇ 364 ఇండిగో విమాన సర్వీసు నేటి నుంచి రోజూ రాకపోకలు సాగించనుంది. ఈవిమానం ఉదయం 6.30గం.కు ఢిల్లీ నుంచి మధురపూడికి, ఇక్కడి నుంచి ఉదయం 9.30గం.లకు ఢిల్లీకి బయలుదేరుతుందని అధికారులు చెప్పారు. ఇప్పటికే రాజమండ్రి నుంచి ముంబైకి విమాన సర్వీసులు ప్రారంభం కాగా, తాజా సర్వీసుతో ఉభయ గోదావరి ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు...ఈ కార్యక్రమంలో రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుపాటి పురందేశ్వరి, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యేల రెడ్డి వాసు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జ్యోతుల నెహ్రూ గోరంట్ల బుచ్చయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు...

# బైక్ లారి ఢీకొని ఇద్దరు మృతి

నాగర్ కర్నూలు

నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం రేవల్లి స్టేజ్ సమీపంలో బుధవారం రాత్రి జడ్చర్ల కోదాడ జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదం, ఆగి ఉన్న లారీని ఢీకొన్న బైక్ ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన (రాంప్రకాష్, లవకుష్) కార్మికులుగా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలో ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య..

శ్రీకాకుళం శ్రీకాకుళం: శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలో ఇంజినీరింగ్ విద్యార్థి ప్రవీణ్ నాయక్ ఆత్మహత్య చేసుకున్నాడు. బుధవారం అర్ధరాత్రి ప్రవీణ్ హాస్టల్ భవనం మూడో అంతస్తు నుంచి కిందకు దూకాడు. తీవ్రగాయాలు కావడంతో శ్రీకాకుళం సర్వజనాసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రవీణ్ నాయక్ మృతి చెందాడు. మృతుడిని ప్రకాశం జిల్లా వాసిగా గుర్తించారు..

# తిరుమలలో భారీ వర్షం

తిరుమల గురువారం ఉదయం తిరుమలలో భారీ వర్షం కురిసింది. దాంతో భక్తులు ఇబ్బందులకు గురయ్యారు. దానికి తోడు చలి తీవ్రత పెరిగింది. ఘాట్ రోడ్డులలో వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని అధికారులు సూచించారు. కొండచరియలు విరిగేపడే ప్రమాదం ఉండడంతో అధికారులు, సిబ్బంది అప్రమత్తం అయ్యారు. పాపవినాశనం, శ్రీవారి పాదాలకు వెళ్లే మార్గాలను తాత్కాలికంగా మూసివేసారు. గోగర్భం, పాపవినాశనం పూర్తిగా నిండిపోయాయి.

# అయ్యప్ప మాల ధారణ విద్యార్థి కి అవమానం

మేడ్చల్ కొంపల్లిలోని ఢిల్లీ వరల్డ్ స్కూల్ , విద్యార్థి అయ్యప్ప స్వామి దీక్ష వహించి స్కూల్ కి వస్తే ఆ విద్యార్థి ని తరగతి గదిలో కాకుండా లైబ్రరీలో కూర్చో పెట్టిన వైనం బయటపడింది. ఇకపై దీక్షా వస్త్రాలతో స్కూల్ కు రావద్దని ఢిల్లీ వరల్డ్ స్కూల్ యాజమాన్యం సర్క్యులర్ జారీ చేసింది. ఆ విద్యార్థి ని స్కూల్ బస్సు లో ఇంటికి పంపించివేసింది. ఆ విద్యార్థి తండ్రి తో ఫోన్ లో మాట్లాడిన ఫోన్ కాల్ రికార్డింగ్ సోషల్ మీడియా లో చక్కర్లు కొడుతోంది.

=====================

# కాక రేపుతున్న కృష్ణయ్య ఎంట్రీ

హైదరాబాద్, డిసెంబర్ 12,

తెలంగాణ కాషాయంలో కృష్ణయ్య ఎంట్రీ కాక రేపుతోంది. ఉన్నట్లుండి ఆయనకెందుకు ఎంపీ పదవి ఇచ్చినట్లు అని కొందరు రుసరుసలాడతున్నారట. ఇంకొందరికి ఆయనొస్తున్నారంటే బీసీ కోటాలో ఇంకో కాంపిటేటర్..మరో పవర్ సెంటర్ తయారవుతుందని గుబులు పట్టుకుందట.తెలంగాణ బీజేపీ



లీడర్లకు ఆర్.కృష్ణయ్య గుబులు పట్టుకుందట. ఏపీ కోటాలో బీజేపీ సభ్యుడిగా రాజ్యసభకు నామినేట్ అయిన ఆర్.కృష్ణయ్య రాక..కమలం లీడర్లను కలవరపెడుతోందట. అసలే తెలంగాణకు చెందిన బీసీ నేత. ఆయనొస్తే తమకు ఎక్కడ కాంపిటేటర్ అవుతారోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పార్టీ బీసీ నినాదం ఎత్తుకోవడంతో..పలువురు నేతలు రాష్ట్ర అధ్యక్ష పదవి మీద..పార్టీ పవర్‌లోకి వస్తే సీఎం పదవి ఇంకొందరు లీడర్లు బోలెడు ఆశలు పెట్టుకున్నారు. ఇప్పుడున్న పోటీనే తలనొప్పిగా ఉందంటే..ఆర్.కృష్ణయ్య మరో పోటీదారుగా ఉంటారని ఇంటర్నల్‌గా చర్చ జరుగుతోందట.ఆర్.కృష్ణయ్య..బీసీ సంఘం నేతగా మంచి గుర్తింపు ఉన్న లీడర్. మొదట టీడీపీలో చేరి..ఎల్బీనగర్ నుంచి 2014లో ఎమ్మెల్యే అయ్యారు. అప్పుడు అధికారంలోకి వస్తే బీసీని సీఎం చేస్తామని ఆర్.కృష్ణయ్యను ముందు పెట్టి ఎన్నికలకు వెళ్లింది టీడీపీ. తర్వాత 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక జగన్ ఆయనను ఏపీ కోటాలో రాజ్యసభకు పంపారు. కూటమి అధికారంలోకి వచ్చాక..తన రాజ్యసభ సభ్యత్వానికి రిజైన్ చేసి.. ఇప్పుడు మళ్లీ ఏపీ కోటాలో బీజేపీ రాజ్యసభ సభ్యుడు అయ్యారు ఆర్.కృష్ణయ్య. ఇదే ఇప్పుడు తెలంగాణ బీజేపీలో కాక రేపుతోందట.ఆర్.కృష్ణయ్యను ఏపీ నుంచి రాజ్యసభకు పంపడాన్ని అక్కడ బీజేపీ నేతలు తీవ్రంగా వ్యతిరేకించినట్లు సమాచారం. పార్టీ కోసం కష్టపడిన చాలా మంది నేతలు ఉండగా ఆర్.కృష్ణయ్యకు ఇవ్వడం ఏంటని అంతర్గతంగా అసంతృప్తిని తెలియజేసినట్టు తెలుస్తోంది. రాకరాక అవకాశం వస్తే పార్టీ నేతలకు కాకుండా కనీసం పార్టీ సభ్యత్వం లేని అతనికి ఇవ్వడం ఏంటని.. అది కూడా పొరుగు రాష్ట్రమైన తెలంగాణ వ్యక్తికి ఇవ్వడం ఏంటని ఏపీ బీజేపీ నేతలు మదనపడుతున్నట్లు తెలుస్తోంది. ఇటు తెలంగాణ కాషాయంలోనూ ఆర్.కృష్ణయ్య రాకపై ఆందోళన వ్యక్తం అవుతోందటఏపీ నుంచి ఆర్.కృష్ణయ్యకు రాజ్యసభ సీటు ఇవ్వడం ఏపీలోనే కాదు తెలంగాణలోనూ రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఆర్.కృష్ణయ్య వల్ల పార్టీకి ఉపయోగం లేకపోగా గతంలో ఆయన వల్ల పార్టీ తీవ్రంగా నష్ట పోయిందని వాపోతున్నారట నేతలు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ బీసీ సీఎంను ప్రకటిస్తే కనీసం మద్దతు తెలపకపోగా కేసీఆర్‌కు మద్దతిచ్చారని చర్చించుకుంటున్నారు కమలం లీడర్లు. హుజూరాబాద్ ఎన్నికల్లో బీసీ నేత అయిన ఈటల రాజేందర్ పోటీ చేస్తే..ఆయనకు మద్దతు ఇవ్వకుండా అధికార పార్టీకి సపోర్ట్ చేశారని గుర్తు చేస్తున్నారు. అలాంటి నేతను బీజేపీలోకి తీసుకుని రాజ్యసభ సీటు ఇచ్చే అవసరం ఏమొచ్చిందని చర్చించుకుంటున్నట్టు సమాచారం. బీజేపీ జాతీయ నాయకత్వం బీసీలకే రాజ్యసభ సీటు ఇవ్వాలనుకుంటే అందులోనూ తెలంగాణ వ్యక్తికి ఇవ్వాలనుకుంటే చాలామంది బీజేపీకి చెందిన సీనియర్ నేతలు ఉండగా ఆర్.కృష్ణయ్యను తమ మీద రుద్దడం ఎంటన్న గుసగుసలు పార్టీ ఆఫీస్‌లో వినిపిస్తున్నాయి.తెలంగాణ బీజేపీ నేతలు ఈ స్థాయిలో ఆర్.కృష్ణయ్యపై అసహనం వ్యక్తం చేసేందుకు మరో కారణం కూడా లేకపోలేదు. తెలంగాణలో బీజేపీ బీసీ నాయకత్వానికి ముందు నుంచి ప్రాధాన్యత ఇస్తూ వస్తోంది. బీసీ నేత అయిన లక్ష్మణ్ పార్లమెంటరీ బోర్డు సభ్యుడితో పాటు యూపీ నుంచి రాజ్యసభకు పంపింది బీజేపీ హైకమాండ్. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీని సీఎంను చేస్తామని కూడా ప్రకటించింది. తెలంగాణ బీజేపీలో బీసీ నేతలుగా ఈటల రాజేందర్, బండి సంజయ్‌ను ఎక్స్‌పోజ్ చేస్తూ వచ్చింది. బీజేపీ గెలిస్తే వీరిలోనే ఒకరు సీఎం అవుతారని కూడా పెద్దఎత్తున ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు తెలంగాణకే చెందిన ఆర్.కృష్ణయ్యకు ఏపీ నుంచి రాజ్యసభ సీటు ఇచ్చినా డాక్టర్ లక్ష్మణ్ లాగా తెలంగాణలోనే ఆయనను యాక్టీవ్ చేసే అవకాశం ఉందన్న చర్చ జరుగుతోంది.ఇప్పుడిదే తెలంగాణ బీజేపీ నేతల్లో ఆందోళన కలిగిస్తుందట. బీసీ నేతగా ఇప్పటికే ఎస్టాబ్లిష్ అయిన ఆర్.కృష్ణయ్య బీజేపీలో యాక్టీవ్ అయితే బీజేపీలోనే బీసీ నేతల స్థానాలకు ఇబ్బంది వస్తుందని ఆందోళన చెందుతున్నట్లు టాక్. దీనికి తోడు ప్రధాని మోదీ తనతో స్వయంగా మాట్లాడారని..తెలంగాణ బీజేపీలో యాక్టీవ్‌గా ఉండాలని కోరారని ఆర్.కృష్ణయ్య సన్నిహితుల దగ్గర చెప్పుకుంటున్నట్టు సమాచారం.తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే తమ నేత సీఎం అవుతారని అందుకే తెలంగాణలో యాక్టీవ్ కావాలని మోదీ సూచించారని ఆర్.కృష్ణయ్య అనుచరులు చెప్పుకోవడం చర్చనీయాంశం అవుతోంది. ఒకే ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచిన ఆర్.కృష్ణయ్య..రెండుసార్లు వరుసగా రాజ్యసభకు వెళ్లారు. ఇప్పుడు బీసీ కార్డ్‌తో తెలంగాణ బీజేపీలో కాక రేపుతున్నారు. చూడాలి మరి ఆర్.కృష్ణయ్య ఎఫెక్ట్ తెలంగాణ బీజేపీలో ఎంత వరకు ఉంటుందో.

# కాజీపేట రైల్వే స్టేషన్ చూడతరమా...

వరంగల్, డిసెంబర్ 12, (న్యూస్ పల్స్)

తెలుగు రాష్ట్రాల్లో పలు రైల్వే స్టేషన్ల రూపు రేఖలు మారిపోతున్నాయి.“ అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్” రైల్వే శాఖ? ప్రయాణీకులకు ఆధునిక సౌకర్యాలను అందించేందుకు అభివృద్ధి పనులు చేపట్టింది. ఇందులో భాగంగా కాజీపేట్ రైల్వే స్టేషన్ రూపురేఖలు పూర్తిగా మారిపోనున్నాయి.రైల్వే ప్రయాణీకులకు సరికొత్త అనుభూతితో పాటు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే లక్ష్యంతో భారీ స్థాయిలో రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పనులను భారత రైల్వే చేపడుతోంది. ఇందుకోసం “ అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్” ను తీసుకొచ్చింది. ఈ స్కీమ్ లో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో ఉన్న కాజీపేట్ రైల్వే స్టేషన్ రూపురేఖలను మార్చేలా మాస్టర్ ప్లాన్ రూపొందించింది. మొత్తం 24.5 కోట్ల రూపాయాలతో కాజీపేట్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు జరగనున్నాయి. అయితే ఇందుకు సంబంధించిన డిజైన్ ఫొటోలను దక్షిణ మధ్య రైల్వే విడుదల చేసింది.అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ లో భాగంగా కాజీపేట్ రైల్వే జంక్షన్ స్టేషన్ ను ఆధునాతన స్టేషన్ గా మార్చబోతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. రైల్వే స్టేషన్ ముఖద్వారాల అభివృద్ధి, ఆకర్షణీయమైన ప్రవేశ ద్వారాలను ఈ స్కీమ్ లో భాగంగా ఏర్పాటు చేయనున్నారు. స్టేషను ఆవరణలో పచ్చదనాన్ని పెంచడం, ల్యాండ్ స్కేపింగ్ వంటి వాటిని అభివృద్ధి చేస్తారు. పార్కింగ్ కోసం కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు.మరోవైపు యాదాద్రి రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయబోతున్నట్టు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది.దీనికి సంబంధించిన ప్రతిపాదిత డిజైన్‌లపై విడుదల చేసింది. ఆలయం రూపం వచ్చేలా యాదాద్రి స్టేషన్‌ను అభివృద్ధి చేయనున్నారు. రూ.24.5 కోట్లతో పనులు చేపట్టనున్నారు.రైల్వే స్టేషన్ల అప్ గ్రేడేషన్ ప్రక్రియలో భాగంగా.. తెలంగాణలో మొత్తం 39 స్టేషన్లను రైల్వేశాఖ గుర్తించింది. వీటిని పూర్తిగా ఆధునీకరించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా మొదటి విడతలో తెలంగాణ నుంచి 21 స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నారు. ఇందులో భాగంగా? స్టేషన్లను ఆధునీకరించడంతో పాటు స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం, స్టేషన్లో స్వచ్ఛత ఉండేలా చూడటం, ప్రయాణికుల వెయిటింగ్ హాల్స్ , టాయిలెట్స్, లిఫ్ట్‌లు, ఎస్కలేటర్లు, ఉచిత వై-ఫై సదుపాయాన్ని కల్పిస్తారుఅభివృద్ధి చేసే రైల్వే స్టేషన్లలో స్థానిక ఉత్పత్తులకు సరైన గుర్తింపు కల్పించేందుకు ‘వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్’ షాపులను కూడా ఏర్పాటు చేయనున్నారు. ప్రయాణికులకు అవసరమైన సమాచారం అందించే వ్యవస్థలు, ఎగ్జిక్యూటివ్ లాంజ్‌లు, స్టేషన్ ముందు, వెనక భాగాల్లో మొక్కల పెంపకం, చిన్న గార్డెన్లు వంటివి ఏర్పాటు చేస్తారు.

# మంగపేటకు పులి...

వరంగల్, డిసెంబర్ 12,

ప్రస్తుతం శీతాకాలం.. అడవులు ఆకు రాల్చుతున్నాయి. క్రూర మృగాలకు ఆహారం లభించడం లేదు. పైగా అవి సంక్రమణ దశలో ఉండడంతో పులులు బయటికి వస్తున్నాయి. జనసంచారం ఉన్న ప్రాంతాల మీద పడుతున్నాయి. మనుషుల మీద దాడులు చేస్తున్నాయి. పశు సంపదపై పడి ప్రాణాలు తీస్తున్నాయి. తమ ఆకలి తీర్చుకుంటున్నాయి. ఇదే సమయంలో తమకు సరైన జోడి కోసం వెతుక్కుంటున్నాయి. ఇటీవల మహారాష్ట్ర లోని తడోబా ప్రాంతం నుంచి పులులు తెలంగాణ రాష్ట్రానికి వచ్చాయి. ఆదిలాబాద్ జిల్లాలో ప్రవేశించాయి. ఈ సందర్భంగా ఒక మేకల కాపరిపై దాడి చేసేందుకు ఓ పులి యత్నించింది. అతడు గట్టిగా కేకలు వేయడంతో పారిపోయింది. ఇంక మరో ఘటనలో ఓ వ్యక్తిని పులి గాయపరిచింది. ఇంకో చోట చంపేసింది. మరో ప్రాంతంలో ఓ వ్యక్తిని చంపడానికి పులి ప్రయత్నించగా.. అతడి భార్య చాకచక్యంగా పులి బారి నుంచి కాపాడింది. ఈ సంఘటనలు మర్చిపోకముందే తెలంగాణ రాష్ట్రంలో పులి సంచారం కలకాలం సృష్టిస్తోంది.తెలంగాణ రాష్ట్రంలోని ములుగు జిల్లా వెంకటాపురం గోదావరి సరిహద్దుల్లో కొద్దిరోజులుగా పోలీస్ సంచరిస్తోంది. సమీప ప్రాంత ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోంది. ఈ ప్రాంతంలో ఇటీవల విస్తారంగా మిరప తోటలు సాగు చేశారు. అవి పూత,



కాత దశలో ఉన్నాయి. అత్యంత ఏపుగా పెరిగాయి. ఈ క్రమంలో పులి ఎక్కడి నుంచి వచ్చిందో తెలియదు గాని.. ఈ ప్రాంతంలో సంచరిస్తోంది. ఇటీవల ఈ ప్రాంతానికి చెందిన ఓ రైతు తన మిరప పొలానికి నీరు పెట్టడానికి ఉదయాన్నే వెళ్ళాడు. ఆ సమయంలో ఆ పులి అతడి మిరప తోట నుంచి బయటికి వెళ్లడం కనిపించింది. దీంతో అతడు వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చాడు. రంగంలోకి దిగిన అటవీశాఖ అధికారులు గోదావరి సమీప ప్రాంతాల్లోని మిరప తోటలకు చేరుకున్నారు. అక్కడ పులి అడుగుజాడలను గుర్తించారు. అయితే పులి నడిచిన విధానాన్ని బట్టి అది మంగపేట వైపు వెళ్ళిందని తెలుస్తోంది. ఇదే క్రమంలో సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.. మంగపేట కూడా పూర్తి దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్న మండలం. ఇది ములుగు ప్రాంతానికి సమీపంలోనే ఉంటుంది. ఇక్కడ కూడా క్రూరమృగాలు సంచరిస్తుంటాయి. పులి ఇటు వైపు వచ్చిందన్న సమాచారంతో మంగపేట ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. బయటికి వెళ్లాలంటే వణికి పోతున్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో జోరుగా మిరప తోటలో కలుపుతీత పనులు, మిరపకాయలు కోసే పనులు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో పులి సంచారం వార్తలు రావడంతో రైతుల్లో కలవరం మొదలైంది. ఒంటరిగా కాకుండా గుంపుగానే వెళ్తున్నారు.

# సెకండ్ ఇన్నింగ్స్ లో కవిత...

హైదరాబాద్, డిసెంబర్ 12, (న్యూస్ పల్స్)

కేసీఆర్ కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పాలిటిక్స్ లో మళ్లీ యాక్టివ్ అయ్యారు. జైలు నుంచి విడుదలైన తర్వాత కొంతకాలం పాటు విశ్రాంతి తీసుకున్నారు. అయితే కొద్దిరోజులుగా మళ్లీ రాజకీయం క్షేత్రంలోకి దిగారు. జాగృతితో పాటు పార్టీ నిరసన కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొంటున్నారు.రాష్ట్ర రాజకీయాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మళ్లీ యాక్టివ్ అయ్యారు. లిక్కర్ కేసులో చాలా రోజుల పాటు జైల్లో ఉన్న ఆమె? ఆగస్టు



నెలలో తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. దాదాపు 160 రోజులకుపైగా జైలు జీవితాన్ని గడిపారు. జైలు నుంచి విడుదలైన తర్వాత? కవిత ఇంటికే పరిమితమయ్యారు. పలు అనారోగ్య సమస్యలు ఉండటంతో చికిత్స తీసుకోవటంతో పాటు విశ్రాంతి తీసుకున్నట్లు బీఆర్ఎస్ వర్గాలు చెప్పాయి. అయితే ఇటీవలే మళ్లీ కవిత యాక్టివ్ అయ్యారు.తెలంగాణ జాగృతి ఏర్పాటుతో రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన కవిత? టీఆర్ఎస్ లో కీలక నేతగా ఎదిగారు. 2014 పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ నుంచి పోటీ చేసి ఎంపీగా విజయం సాధించారు. అయితే 2019లో జరిగిన ఎన్నికల్లో ఓటమిపాలయ్యారు. ఈ పరిణామం ఆమెకే కాదు? బీఆర్ఎస్ పార్టీని కూడా ఉక్కిరిబిక్కిరి చేసింది. ఆ తర్వాత ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి కవిత విజయం సాధించారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్నారు.జైలు నుంచి విడుదలైన తర్వాత కవిత ఏ దిశగా అడుగులు వేస్తారనే చర్చ జోరుగా జరిగింది. నిజానికి అరెస్ట్ కంటే ముందే? కొన్ని అంశాలపై కవిత దృష్టిపెట్టారు. ముఖ్యంగా బీసీ కుల గణన, మహిళ రిజర్వేషన్ అమలు వంటి అంశాలపై పోరాటం చేశారు. ఢిల్లీ వేదికగా కూడా దీక్షలు చేశారు. మరోవైపు లిక్కర్ కేసులో విచారణ వేగవంతమైంది. దీంతో ఈడీ అధికారులు? కవితను హైదరాబాద్ లో అరెస్ట్ చేసి ఢిల్లీకి తరలించిన సంగతి తెలిసిందే.జైలు నుంచి బయటికి వచ్చిన కవిత చాలా రోజుల పాటు ఇంటికే పరిమితమయ్యారు. అయికే కొద్దిరోజులుగా రాజకీయాల్లో యాక్టివ్ గా ఉంటున్నారు. ఉద్యమ సమయంలో ఏర్పాటు జాగృతి సంస్థను బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా? జిల్లాల వారీగా సమావేశాలను నిర్వహిస్తున్నారు. ఇప్పటికే చాలా జిల్లాల నేతలతో భేటీలు పూర్తయ్యాయి. త్వరలోనే జాగృతి కొత్త కమిటీలను కూడా ఏర్పాటు చేయనున్నారు.ఇక బీసీల కుల గణనపై కవిత ప్రధానంగా ఫోకస్ చేస్తున్నారు. ఇందులో భాగంగానే? ఫూలే ఫ్రంట్ కూడా ఏర్పాటు చేశారు. అసెంబ్లీలోనూ ఫూలే విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం కులగణనపై డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటైన సంగతి తెలిసిందే. అయితే బీసీ సంఘాల నేతలతో కలిసి వెళ్లిన కవిత?డెడికేటెడ్ కమిషన్ కు ప్రత్యేకంగా ఓ నివేదికను కూడా సమర్పించారు. బీసీ కుల గణనలో తీసుకోవాల్సిన చర్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక సంస్థల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు దక్కేలా, విద్య, ఉద్యోగాల్లో బీసీల రిజర్వేషన్లు పెంచేలా సిఫార్సులు చేయాలని కవిత విన్నవించారు.ఇదిలా ఉంటే? ప్రతిరోజు బీసీ సంఘాల నేతలతో కవిత సమావేశం అవుతూ వస్తున్నారు. బీసీల సమస్యలను అడిగి తెలుసుకుంటూ.. భవిష్యత్తులో చేయాల్సిన కార్యక్రమాలపై సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. బీసీల హక్కుల కోసం భవిష్యత్తులో గల్లీ నుంచి ఢిల్లీ వరకు పోరాటం చేసే దిశగా కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల్లోనూ కవిత పాల్గొంటున్నారు. ఇటీవలే దీక్షా దివాస్ కు హాజరయ్యారు. ఇక ఇటీవలే మాజీ మంత్రి హరీశ్ రావును అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించగా? అక్కడికి కూడా కవిత వెళ్లారు. హరీశ్ రావుతో పాటు ఇతర నేతలను పరామర్శించారు. రాష్ట్రంలోని రేవంత్ సర్కార్ ను టార్గెట్ చేస్తూ విమర్శల దాడిని కూడా పెంచుతున్నారు. తెలంగాణ తల్లి విగ్రహ మార్పుపై కూడా కవిత? ఫైర్ అయ్యారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం సీఎం రేవంత్ రెడ్డికి తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్ లోని విగ్రహం వద్ద కవిత వినూత్న నిరసన తెలిపారు. హస్తం గుర్తు తల్లిని ఆమోదించేది లేదని స్పష్టం చేశారు.ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్? కాంగ్రెస్ సర్కార్ పై దూకుడుగానే ముందుకెళ్తోంది. ఓవైపు కేటీఆర్, మరోవైపు హరీశ్ రావు? ప్రభుత్వంపై ప్రశ్నలవర్షం కురిపిస్తున్నారు. ఈ క్రమంలోనే?. కవిత కూడా రీ ఎంట్రీ ఇవ్వటంతో బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బీసీల సమస్యలతో పాటు పార్టీపరంగా కూడా కీలక కార్యక్రమాలు చేపట్టే దిశగా కవిత కార్యాచరణ ఉండబోతుందని పలువురు చెబుతున్నారు. తద్వారా బీసీలను ఆకర్షించవచ్చని యోచిస్తున్నారు. ఇదే బీఆర్ఎస్ పార్టీకి కూడా మైలేజ్ పెంచే అవకాశం ఉంటుందని విశ్లేషణలు వినిపిస్తున్నాయి. వచ్చే ఎన్నికల నాటికి అంశాల వారీగా కవిత పోరాటం చేస్తారని తెలుస్తోంది..!

# భూమికి భూమి కోరుతున్న ఓరుగల్లు రైతులు

వరంగల్, డిసెంబర్ 12, (న్యూస్ పల్స్)

వరంగల్ మామునూరు ఎయిర్ పోర్టు పునరుద్ధరణకు భూ సేకరణ ప్రక్రియ ప్రభుత్వానికి తలనొప్పిగా మారింది. ఇప్పటికే ఎయిర్ పోర్టు పునరుద్ధరణకు అవసరమైన 253 ఎకరాలు సేకరించేందుకు ప్రభుత్వం రూ.205 కోట్లు విడుదల చేస్తూ నవంబర్ 17న ఉత్తర్వులు జారీ చేయగా.. రైతులు భూమి కావాలని పట్టుబడుతున్నారు.వరంగల్ విమానాశ్రయ వ్యవహారం మొదటికొచ్చింది. భూమికి భూమి పరిహారం కావాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ మార్కెట్ రేట్ ప్రకారం నామ్ కే




వాస్తే అన్నట్టుగా పరిహారం ఇచ్చి భూములు లాక్కునే ప్రయత్నాల్లో ఉందని మండిపడుతున్నారు. ఈ మేరకు ఇదే విషయమై మంగళవారం వరంగల్ ఆర్డీవో ను కలిసిన కొందరు రైతులు.. భూమికి భూమి ఇవ్వాల్సిందేనని పట్టుబట్టారు. లేదంటే తాము ఎయిర్ పోర్టు పునరుద్ధరణ కోసం తమ జీవనాధారమైన సాగు భూములను వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. దీంతో వరంగల్ మామునూరు ఎయిర్ పోర్టు భూ సమస్య మళ్లీ మొదటికి వచ్చినట్లయింది.మామునూరు విమానాశ్రయానికి గతంలో మొత్తంగా 1,875 ఎకరాల స్థలం ఉండేది. ఈ స్థలంలో 6.6 కి.మీ రన్ వే, పైలట్, సిబ్బంది క్వార్టర్స్, పైలట్ శిక్షణ కేంద్రం, ఒకటి కన్నా ఎక్కువ టెర్మినళ్లు ఉండేవి. కానీ విమానాశ్రయానికి చెందిన 468 ఎకరాల భూమిలో మామునూరు టీజీఎస్పీ ఫోర్త్ బెటాలియన్, పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేశారు.మరో 700 ఎకరాల్లో ప్రభుత్వ డెయిరీ ఫాం నిర్మించారు. దీంతో మిగిలిన స్థలం చుట్టూ రక్షణగా ఇటీవల ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు ప్రహరీ నిర్మించారు. ఇక మిగిలిన దాంట్లో విమానాశ్రయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయడానికి 943.14 ఎకరాల భూమి అవసరం కాగా ప్రస్తుతం 696.14 ఎకరాల భూమి మాత్రమే అందుబాటులో ఉంది. ఇక ఎయిర్ పోర్టు పునరుద్ధరణకు అదనంగా 253 ఎకరాల భూమి కావాలని అధికారులు గతంలోనే గుర్తించారు.ఈ మేరకు గుంటూరుపల్లి, నక్కలపల్లి, గాడిపల్లి గ్రామాల శివారులో భూమిని సేకరించేందుకు అప్పట్లోనే సన్నాహాలు చేశారు. కానీ గత బీఆర్ఎస్ సర్కారు దాదాపు పదేళ్ల పాటు నాన్చుతూ రాగా.. ఆ సమస్య అలాగే ఉండిపోయింది. ఫలితంగా మామునూరు ఎయిర్ పోర్టు కాగితాలకే పరిమితం అయింది.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మామునూరు ఎయిర్ పోర్టు పునరుద్ధరణకు ఒక అడుగు ముందుకు వేసింది. ఈ మేరకు భూసేకరణ ప్రక్రియ చేపట్టాల్సిందిగా ఆఫీసర్లకు ఆదేశాలు ఇచ్చింది. కానీ ఎయిర్ పోర్టు పునరుద్ధరణకు కావాల్సిన భూమిలో నక్కలపల్లి, గుంటూరుపల్లి, గాడిపల్లి గ్రామాలకు చెందిన 233 మంది రైతులకు సంబంధించిన వ్యవసాయం, అసైన్డ్ భూములు, లే అవుట్ ప్లాట్లు, 13 నివాస గృహాలున్నాయి.దీంతో ప్రభుత్వం భూ సేకరణ ప్రక్రియలో భాగంగా కొద్దిరోజుల కిందట జిల్లా మంత్రి కొండా సురేఖ, ఎంపీ కడియం కావ్య, పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, కేఆర్ నాగరాజు, తదితర నేతలు, ఆఫీసర్లతో కలిసి నవంబర్ 7వ తేదీన ఆ మూడు గ్రామాల రైతులు, ప్రజలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తమకు భూమికి బదులు భూమి ఇవ్వాల్సిందేనని అక్కడి రైతులు ముక్త కంఠంతో స్పష్టం చేశారు.దీంతో భూ నిర్వాసితులకు తగిన న్యాయం చేస్తామని మంత్రి కొండా సురేఖ, ఇతర నేతలు వారికి హామీ ఇచ్చారు. కానీ ఆ తర్వాత భూముకి భూమి ఇవ్వాల్సిన ప్రభుత్వం భూ సేకరణ కోసం నవంబర్ 17న 205 కోట్లు రిలీజ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో అక్కడి రైతులు గందరగోళంలో పడ్డారు.వాస్తవానికి ఎయిర్ పోర్టు పునరుద్ధరణకు కొంతమంది రైతులు మాత్రమే భూములకు బదులు పరిహారం తీసుకునేందుకు అంగీకారం తెలిపినట్లు తెలిసింది. మెజారిటీ రైతులు మాత్రం పరిహారానికి ఒప్పుకోక, వాళ్లంతా భూమికి భూమి ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు భూసేకరణను ఫండ్స్ రిలీజ్ చేసినప్పటి నుంచి ఆఫీసర్ల చుట్టూ తిరుగుతున్నారు. కాగా తమ భూములు ఎకరానికి ఐదారు కోట్లు పలుకుతున్నాయని, కానీ ప్రభుత్వ మార్కెట్ వాల్యూ నాలుగైదు లక్షలు మాత్రమే ఉందని అక్కడి రైతులు చెబుతున్నారు.ఆ రేటు ప్రకారం ప్రభుత్వం పరిహారాన్ని ఆరు రెట్లు పెంచి ఎకరానికి 24 లక్షల కంటే ఎక్కువ ఇచ్చే అవకాశం లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐదారు కోట్లు పలికే భూమికి 24 లక్షలు ఇస్తామంటే తాము భూములు వదులుకునే ప్రసక్తే లేదని అన్నదాతలు స్పష్టం చేస్తున్నారు. గతంలో సెంట్రల్ జైల్ నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని ఇస్తామని హామీ ఇచ్చారని, కనీసం ఆ భూమినైనా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. .భూమికి బదులు భూమి ఇవ్వకుంటే తాము సాగు చేసుకుంటున్న ల్యాండ్స్ ను వదులుకునే ప్రసక్తే లేదని తేల్చి చెబుతున్నారు. అలా కాదని బలవంతంగా భూములు తీసుకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరిస్తున్నారు. దీంతో మామునూరు ఎయిర్ పోర్టు పునరుద్ధరణకు ఇన్నాళ్లుగా సవాల్ గా మారిన భూ సమస్యే మళ్లీ తిరగబడినట్లైంది. ఇప్పటికే ఎయిర్ పోర్టు పునరుద్ధరణను పూర్తి చేస్తామని చెప్పుకొస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మరి ఈ భూసేకరణ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి.

# హైదరాబాద్ లో ఆపరేషన్ రెడ్ ఐ

హైదరాబాద్, డిసెంబర్ 12, (న్యూస్ పల్స్)

అమ్మ గర్భం నుంచి మొదలు పెడితే షాపింగ్ మాల్ లో డ్రెస్సులు మార్చుకునే వరకు.. ఎక్కడ కూడా అమ్మాయిలకు సేఫ్టీ లేకుండా పోతోంది. ఆడపిల్ల అని తెలియగానే అమ్మ గర్భంలోనే చిదిమేస్తున్న ఉదంతాలు.. షాపింగ్ మాల్స్ లో సీక్రెట్ కెమెరాలు పెట్టి అమ్మాయిల ప్రైవేట్ వీడియోలు తీసే దారుణాలు ఇటీవల కాలంలో పెరిగిపోయాయి. వరుసగా ఫిర్యాదులు రావడంతో పోలీసులు ఈ విషయంపై తీవ్రంగా దృష్టి సారించారు. హైదరాబాద్ మహానగరంలో షాపింగ్ మాల్స్ చాలా ఎక్కువగా ఉంటాయి. ఇక్కడ వస్తువుల నుంచి మొదలుపెడితే దుస్తుల వరకు కొనుగోలు చేయడానికి చాలామంది మహిళలు వస్తుంటారు. ఇందులో రకరకాల వయసు వాళ్ళు ఉంటారు. దుస్తులు తమకు సరిపోయాయో లేదో చూసుకోవడానికి వారు ట్రయల్స్ రూమ్ కి వెళ్తుంటారు.. అయితే కొన్ని షాపింగ్ మాల్స్ లో ట్రయల్ రూమ్స్ లో దుర్మార్గులు సీక్రెట్ కెమెరాలు ఏర్పాటు చేస్తుంటారు.. అందులోకి వెళ్లి దుస్తులు మార్చుకునే సమయంలో అమ్మాయిలకు సంబంధించిన ప్రైవేట్ వీడియోలను సీక్రెట్ గా రికార్డ్ చేస్తుంటారు. ఆ దృశ్యాలను పెద్దల చిత్రాలు, అశ్లీల దృశ్యాలు ప్రదర్శించే సైట్ లకు విక్రయిస్తుంటారు. దీనివల్ల ఆ మహిళల వ్యక్తిగత గోప్యతకు భంగం వాటిల్లడమే కాకుండా, వారిపై చెడు అభిప్రాయం కలిగేలా చేస్తుంది. అయితే ఈ తరహా ఘటనలు ఇటీవల కాలంలో పెరిగిపోవడం.. ఫిర్యాదులు కూడా ఎక్కువవడంతో హైదరాబాదు నగర పోలీసులు రంగంలోకి దిగారు. సీక్రెట్ కెమెరాల వ్యవహారానికి చెక్ పెట్టేందుకు “యాంటీ రెడ్ ఐ” ఆపరేషన్ కు శ్రీకారం చుట్టారు.యాంటీ రెడ్ ఐ ఆపరేషన్ ద్వారా హైదరాబాద్ నగర పోలీసులు.. స్టార్ హోటల్స్, లాడ్జిలు, షాపింగ్ మాల్స్, పబ్బులు, హాస్టళ్లు, హాస్పిటళ్లలో ఎక్కడ సీక్రెట్ కెమెరాలు ఉన్నా గుర్తిస్తారు. దీనికోసం ఏకంగా 2000 మంది నేషనల్ సర్వీస్ స్కీమ్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. వీరంతా కూడా షీ టీమ్స్ తో కలిసి డిటెక్టర్ తో తనిఖీలు చేపడతారు. ఈ డిటెక్టర్ బగ్ ను గుర్తిస్తుంది. సీక్రెట్ కెమెరా ఎక్కడ ఏర్పాటు చేసిందో చెప్పేస్తుంది. ఇటీవల గుడివాడలోని ఇంజనీరింగ్ కాలేజీలో అమ్మాయిలు క్యాంపస్ లో సీక్రెట్ కెమెరాలు ఏర్పాటు చేసిన ఉదంతం వెలుగులోకి రావడంతో ఒక్కసారిగా సంచలనం కలిగింది. ఆ తర్వాత గతంలో హైదరాబాదులోని స్టార్ హోటల్ లో సీక్రెట్ కెమెరా ఏర్పాటు చేసి.. దృశ్యాలు చిత్రీకరిస్తున్న ఘటన కలకలం రేపింది. ఇవే కాదు సరిగ్గా కొన్ని సంవత్సరాల క్రితం కేంద్రమంత్రి స్మృతి ఇరానికి కూడా ఇలాంటి అనుభవమే ఎదురయింది. దీంతో నాటి నుంచి సీక్రెట్ కెమెరాల నిరోధానికి ఏకంగా ఒక ఉద్యమమే నడుస్తోంది. తాజాగా హైదరాబాద్ నగరంలో సీక్రెట్ కెమెరాలు అనేవి లేకుండా చేసేందుకు పోలీసులు యాంటీ రెడ్ ఐ అనే ఆపరేషన్ చేపడుతున్నారు. ఇది గనక విజయవంతం అయితే అమ్మాయిలకు అన్ని ప్రాంతాలు సేఫ్ గా ఉంటాయని పోలీసులు భావిస్తున్నారు. ఈ దిశగా ప్రభుత్వం నుంచి కూడా సహాయ సహకారాలు అందుతున్న నేపథ్యంలో మరింత వేగంగా ఆపరేషన్ నిర్వహిస్తామని పోలీసులు వివరిస్తున్నారు.

# సివిల్స్ లో సత్తా చాటిన అభయ హస్తం అభ్యర్థులు

హైదరాబాద్, డిసెంబర్ 12,

యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్-2024 పరీక్ష ఫలితాల్లో తెలంగాణ అభ్యర్థులు సత్తా చాటారు. ఈ ఏడాది మొదటిసారిగా రాష్ట్రం నుంచి సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. సివిల్స్కు ప్రిపేర్ అవుతున్న పేద కుటుంబీకులకు అండగా నిలిచేందుకు రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేసింది. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో 135 మందికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది. ఈ ఏడాది ఆగస్ట్ 26న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సివిల్స్ అభ్యర్థులకు చెక్కులు పంపిణీ చేశారు.రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం అందుకున్న అభ్యర్థుల్లో 20 మంది యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్ ఫలితాల్లో విజేతలుగా నిలిచారు. వరంగల్ అర్బన్ జిల్లాకు చెందిన ఈ. సాయి శివాని, రాహుల్ శంకేషి, పోతరాజు హరి ప్రసాద్, విక్రమ్ బేతి, ఖమ్మం జిల్లాకు చెందిన నల్లమల సాయికుమార్ , బానోతు నాగ రాజా నాయక్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన కడారి శ్రీవాణి, గాదె శ్వేత, రాపర్తి ప్రీతి, మెదక్ జిల్లాకు చెందిన కుమ్మరి శ్రవణ్ కుమార్, రంగారెడ్డి జిల్లాకు చెందిన మొహమ్మద్ అశ్ఫాక్, తొగరు సూర్యతేజ, మహబూబాబాద్ జిల్లాకు చెందిన బెస్త ప్రియాంజలి, సిద్ధిపేటకు చెందిన నరిగె స్వామి, నాగర్‌కర్నూలుకు చెందిన గోకమల్ల ఆంజనేయులు, ఆదిలాబాద్‌కు చెందిన ఆర్. ప్రమోద్ కుమార్, వికారాబాద్‌కు చెందిన బి. ప్రహ్లాద్, జగిత్యాలకు చెందిన బురుగుపెల్లి నీరజ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన జస్వంత్ కుమార్, అసిఫాబాద్-కుమ్రంభీం జిల్లాకు చెందిన రామ్టెంకి సుధాకర్ సివిల్స్ మెయిన్స్ క్వాలిఫై అయిన జాబితాలో ఉన్నారు.తెలంగాణ నుంచి మెయిన్స్ ఫలితాల్లో విజయం సాధించి ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్థులందరికీ సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం కింద ప్రభుత్వం లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన వారిలో 20 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు ఎంపిక కావడం పట్ల సీఎం అభినందనలు తెలిపారు. తెలంగాణ నుంచి ఎక్కువ మంది సివిల్స్ సాధించేలా తదుపరి దశల్లోనూ అభ్యర్థులు రాణించాలని సీఎం ఆకాంక్షించారు. మెయిన్స్‌లో ఉత్తీర్ణులై ఇంటర్వ్యూకు అర్హత సాధించిన వారికి మరో రూ.లక్ష అందిస్తామని సీఎం గతంలో హామీ ఇచ్చారు.యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) సివిల్ సర్వీసెస్ మెయిన్స్ ఎగ్జామ్ 2024 ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. అభ్యర్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ బీజూబఇ‌నీనిశ్రీతినివ.నితిఇ.తిని, బీజూబఇ.ఐనీల.తినిలో చూసుకోవచ్చు. మెయిన్ సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఇప్పుడు ఇంటర్వ్యూ రౌండ్ కు హాజరు కావాల్సి ఉంటుంది.

# బ్రిస్బేన్ టెస్ట్ కోసం వ్యూహం మార్చిన భారత్

బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు చేపట్టి అడిలైడ్ టెస్ట్‌లో చేతులు కాల్చుకొన్న భారత్.. తాజాగా వ్యూహాన్ని మార్చుకొన్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి రోహిత్ శర్మ ) కీలక సంకేతాలు పంపినట్లు ప్రచారం జరుగుతోంది. అతడి స్థానం మరికొంత పైకి జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా నెట్స్ సెషన్‌లో దీనికి సంబంధించిన ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకొన్నాయి.



సాధారణంగా కొత్త బంతిని ఎదుర్కొనేందుకు నెట్స్‌లో ఓపెనర్లు వస్తుంటారు. బ్రిస్బేన్‌లో తాజాగా జరిగిన సెషన్‌లలో రోహిత్ కూడా బంతి మెరుపు కోల్పోని సమయంలోనే సాధన చేశాడు. ఇక బుమ్రా, సిరాజ్ ఆకాశ్‌దీప్‌లు కెప్టెన్‌కు బౌలింగ్ చేశారు. దీంతోపాటు జైస్వాల్, జడేజా వ్యూహాలపై చర్చించాడు. మరోవైపు విరాట్ కూడా ఎక్కువసేపు నెట్స్ సెషన్‌లో పాల్గొన్నాడు.

ఇక ఈ సెషన్స్ మొత్తం తన కోచింగ్ బృందంతో కలిసి గంభీర్ పర్యవేక్షించాడు. విరాట్‌తో ఏదో విషయంలో సుదీర్ఘంగా చర్చించాడు. అనంతరం జట్టు మొత్తం ఫీల్డింగ్ డ్రిల్స్ చేసింది.

రోహిత్ టెస్ట్‌ల్లో బ్యాటింగ్‌కు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నాడు. అతడు గత 12 మ్యాచ్‌ల్లో కేవలం ఒక్క అర్ధశతకం మాత్రమే నమోదు చేశాడు. ఎనిమిది సార్లు పది పరుగుల్లోపే చేశాడు. ఆస్ట్రేలియా సిరీస్ తొలి టెస్ట్‌లో అతడు ఆడలేదు. దీంతో జైస్వాల్, రాహుల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించారు. మ్యాచ్ విజయంలో వీరు కీలక పాత్ర పోషించారు. దీంతో రెండో టెస్ట్‌లో కూడా ఈ జంటను కొనసాగించి.. రోహిత్ 6వ స్థానంలో బ్యాటింగ్‌కు దిగాడు. కానీ, ఘోరంగా విఫలం అయ్యాడు. అటు రాహుల్ కూడా పెద్దగా పరుగులు సాధించిందేమీ లేదు. దీంతో సీమర్లకు స్వర్గధామమైన గబ్బా మైదానంలో రోహిత్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించవచ్చని ప్రచారం జరుగుతోంది. సీమర్లను ఎదుర్కోవడంలో అతడికి ఉన్న అనుభవం దృష్ట్యా జట్టు ఈ వ్యూహాన్ని అనుసరించే అవకాశం ఉంది. దాదాపు 30 ఏళ్లకుపైగా ఆసీస్‌కు ఓటమి అనేది లేకుండా కొనసాగిన మైదానం గబ్బా. ఈ రికార్డును 2021లో రిషభ్ పంత్ అద్భుతమైన బ్యాటింగ్‌తో బద్ధలు కొట్టిన విషయం తెలిసిందే.



# కోహ్లీ బలహీనత ఓపెన్ సీక్రెట్

## భారత మాజీ బ్యాటర్

బోర్డర్-గావస్కర్ ట్రోఫీ సిరీస్‌లో విరాట్ కోహ్లీ ( అంచనాలకు తగ్గట్లుగా ఆడట్లేదు. పెర్త్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీ కొట్టినా, మిగతా మూడు ఇన్నింగ్స్‌ల్లో విఫలమయ్యాడు. ఆఫ్ స్టంప్ మీద పడిన బంతిని వెంటాడుతూ వికెట్ల వెనుకే క్యాచ్ ఔటవుతున్నాడు. అడిలైడ్ టెస్టులో రెండుసార్లు ఆఫ్‌సైడ్ ఆవల పడే బంతులను వెంటాడి పెవిలియన్‌కు చేరాడు. తొలి ఇన్నింగ్స్‌లో స్టార్క్, రెండో ఇన్నింగ్స్‌లో బోలాండ్ కోహ్లీ బలహీనతను ఉపయోగించుకొని వికెట్ రాబట్టారు. ఈనేపథ్యంలో కోహ్లీ బ్యాటింగ్ తీరు గురించి భారత మాజీ బ్యాటర్ మహ్మద్ కైఫ్ ( మాట్లాడాడు. ఆఫ్ స్టంప్ మీద బంతులు సంధిస్తే కోహ్లీ ఔటవుతాడని బౌలర్లందరికీ తెలుసని, అది ఓపెన్ సీక్రెట్ అని కైఫ్ పేర్కొన్నాడు. ఆసీస్ బ్యాటర్ ట్రావిస్ హెడ్‌కు కూడా ఈ బలహీనత ఉన్నా భారత బౌలర్లు సరైన వ్యూహం అమలు చేయడం లేదన్నాడు.

‘ఏడాదికి రెండు, మూడు టెస్టులు మాత్రమే ఆడే బోలాండ్ లాంటి బౌలర్‌కు కూడా విరాట్ కోహ్లీ ఔటవ్వాలంటే ఎక్కడ బౌలింగ్ చేయాలో బాగా తెలుసు. ఆఫ్ స్టంప్ వెలుపల బంతులేస్తే దాన్ని వెంటాడి స్లిప్‌లో లేదా వికెట్‌కీపర్‌కు క్యాచ్ ఇస్తాడని తెలుసు. ఇది ఓపెన్ సీక్రెట్. కోహ్లీని ఎలా ట్రాప్ చేయాలో బోలాండ్‌కు తెలిసినప్పుడు ట్రావిస్ హెడ్ విషయంలో మన బౌలర్లు ఎందుకు ఇలా చేయడం లేదు. హెడ్ కూడా ఆఫ్ స్టంప్ వెలుపల పడే బంతులను సరిగ్గా ఆడలేడు. ఆ లైన్‌లో మనం ఎందుకు నిలకడగా బౌలింగ్ చేయకూడదు? ప్రతి బ్యాటర్‌కు బలహీనతలు ఉంటాయి. హెడ్ విషయంలో భారత్ ఇదే ప్లాన్‌ను అనుసరించాల్సిన అవసరముంది.

మొదటి బంతి నుంచి అతడిని లక్ష్యంగా చేసుకోవాలి. హెడ్ బలహీనతను ఉపయోగించుకోవడానికి ఒక స్థిరమైన ప్రణాళికను రూపొందించాలి. టీమ్ఇండియా కొన్ని తప్పులు చేస్తోంది. ప్రస్తుతం ఉన్న ఆసీస్ జట్టు చాలా బలంగా ఉందని నేను అనుకోవడం లేదు. మనం (భారత్) వారంటే భయపడాల్సిన అవసరం లేదు. మొదటి మ్యాచ్‌లో మనం గెలిచాం. ఆస్ట్రేలియా బాగా ఆడింది కాబట్టి రెండో మ్యాచ్‌లో గెలిచింది. ఇప్పుడు సిరీస్ 1%-%1తో సమంగా ఉంది. భారత జట్టు బలంగా ఉంది. గబ్బా టెస్టులో గెలుస్తాం’ అని మహ్మద్ కైఫ్ ఆశాభావం వ్యక్తం చేశాడు. ఆసీస్, భారత్ జట్ల మధ్య మూడో టెస్టు డిసెంబరు 14న ప్రారంభం కానుంది.

# గబ్బాలో గెలిచిన జట్టే సిరీస్ సాధిస్తుంది: రవిశాస్త్రి

బోర్డర్-గావస్కర్ ట్రోఫీ సిరీస్ ఆసక్తికరంగా మారింది. తొలి టెస్టులో భారత్ ( గెలుపొందగా.. రెండో టెస్టు (పింక్ బాల్ టెస్టు)లో ఆస్ట్రేలియా విజయం సాధించింది. దీంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్ 1-1తో సమం అయింది. డిసెంబరు 14 నుంచి బ్రిస్బేన్‌లో మూడో టెస్టు ప్రారంభంకానుంది. గబ్బా స్టేడియంలో జరిగే ఈ మ్యాచ్ )లో విజయం సాధించడం కోసం ఇరుజట్లు వ్యూహాలు రచిస్తున్నాయి. గత మ్యాచ్‌లో భారీ విజయం సాధించి కంగారులు ( ఆత్మవిశ్వాసంతో కనిపిస్తున్నారు. భారత్ మాత్రం కాస్త డీలా పడింది. బ్యాటింగ్‌లో పేలవ ప్రదర్శన టీమ్ఇండియాను కలవరపెడుతోంది. ఈ నేపథ్యంలో టీమ్ఇండియా మేనేజ్‌మెంట్‌కు మాజీ కోచ్ రవిశాస్త్రి ( కీలక సూచన చేశాడు. కెప్టెన్ రోహిత్ శర్మ ను తిరిగి ఓపెనర్‌గా బరిలోకి దించాలని సూచించాడు. ఆతిథ్య జట్టుపై మొదట ఎదురుదాడి ప్రారంభించేందుకు రోహిత్‌కు అదే సరైన స్థానమని భారత మాజీ కోచ్ అభిప్రాయపడ్డాడు.



పెర్త్ టెస్టుకు పతు కారణాలతో రోహిత్ దూరమైన సంగతి తెలిసిందే. సాధారణంగా ఓపెనర్‌గా వచ్చే భారత కెప్టెన్ అడిలైడ్‌లో జరిగిన పింక్ బాల్ టెస్టులో ఆరో స్థానంలో వచ్చి విఫలమయ్యాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి తొమ్మిది పరుగులే చేశాడు. ‘రోహిత్ గత తొమ్మిదేళ్లుగా ఓపెనర్‌గా బాగా రాణిస్తున్నాడు. కెప్టెన్‌గా జట్టును ముందుండి నడిపించడానికి అతను ఆ స్థానంలో రావడమే బెస్ట్. ఓపెనర్‌గా అయితేనే దూకుడుగా ఆడి ప్రత్యర్థి జట్టుపై ఎదురుదాడికి దిగుతాడు. భారత్‌లో మూడో టెస్టులో గెలవడం చాలా ముఖ్యం. ఎందుకంటే సిరీస్‌లో 1-1 సమంగా ఉంది. ఈ మ్యాచ్ ఫలితంతోనే సిరీస్ గమనం మారుతుంది. గబ్బా టెస్టులో ఏ జట్టు గెలిస్తే ఆ టీమ్ సిరీస్‌ను కైవసం చేసుకుంటుందని భావిస్తున్నాను. ఇందులో నాకేలాంటి సందేహం లేదు. గత మ్యాచ్‌లో విజయంతో ఆస్ట్రేలియా తిరిగి ఆత్మవిశ్వాసాన్ని పొందింది. కాబట్టి, టీమ్ఇండియా సమతూకం సాధించడం చాలా చాలా ముఖ్యం’ అని రవిశాస్త్రి వివరించాడు.

# ఎవరో ఛాంపియన్?

సింగపూర్: వరుసగా ఫలితాలు తేలిన రెండు గేమ్‌ల తర్వాత ప్రపంచ చదరంగ ఛాంపియన్‌షిప్‌లో ఓ డ్రా. మంగళవారం విశ్రాంతి తర్వాత ఈ ప్రతిష్ఠాత్మక సమరం కోసం భారత యువ సంచలనం దొమ్మరాజు గుకేశ్, డిఫెండింగ్ ఛాంపియన్ డింగ్ లిరెన్ (చైనా) మళ్లీ బోర్డుపై పోరును కొనసాగించారు. బుధవారం సుదీర్ఘంగా అయిదు గంటల పాటు సాగిన 13వ రౌండ్లో ఈ ప్రత్యర్థులిద్దరూ పాయింట్ పంచుకున్నారు. విజయం కోసం 18 ఏళ్ల గుకేశ్ గట్టిగానే ప్రయత్నించినా.. ప్రశాంతంగా ఆడిన 32 ఏళ్ల లిరెన్ ఆ అవకాశం ఇవ్వలేదు. దీంతో 68 ఎత్తుల తర్వాత ఇద్దరు ఆటగాళ్లు ఫలితం తేలకుండానే గేమ్ ముగించేందుకు అంగీకరించారు.



‘‘ఈ మ్యాచ్ చివరి రౌండ్‌కు చేరుకుంది. ఆఖరి గేమ్‌లో అత్యుత్తమంగా %ా%: ప్లేఆఫ్స్‌లో హరియాణా స్టీలర్స్

తెల్లపావులతో ఆడిన గుకేశ్ ఆరంభంలో దూకుడు ప్రదర్శించాడు. రాజు ముందున్న పావును కదిపి పోరు ఆరంభించిన అతను చాకచక్యంగా ఎత్తులు వేశాడు. కానీ ఫ్రెంచ్ డిఫెన్స్‌తో లిరెన్ దీటుగా బదులిచ్చాడు. మిడిల్ గేమ్‌లో గుకేశ్‌కు కాస్త ప్రయోజనం ఉన్నట్లు అనిపించింది. కానీ ఇద్దరు ఆటగాళ్లు రాణులను త్యాగం చేసుకోవడంతో డ్రా తప్పదని స్పష్టమైంది. ఆఖరి వరకూ గుకేశ్ పట్టుదలతో ప్రయత్నించినా.. చివరకు డ్రాతో సరిపెట్టుకోకతప్పలేదు.

ఈరోజు తేలుతుందా?

ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌లో కీలక ఘట్టానికి సమయం ఆసన్నమైంది. గురువారం చివరిదైన 14వ రౌండ్ జరుగుతోంది. 13 రౌండ్లు ముగిసే సరికి గుకేశ్, లిరెన్ చెరో 6.5 పాయింట్లతో సమానంగా ఉన్నారు. నేడు ఈ చివరి క్లాసికల్ గేమ్‌లో గుకేశ్ గెలిస్తే ప్రపంచ ఛాంపియన్‌గా నిలుస్తాడు. ఓడిపోతే మాత్రం లిరెన్‌కే టైటిల్ సొంతమవుతుంది. అలా కాకుండా గేమ్ డ్రాగా ముగిస్తే ఇద్దరు ఆటగాళ్లు 7-7తో సమానంగా నిలుస్తారు. అప్పుడు విజేతను నిర్ణయించేందుకు తక్కువ కాల వ్యవధి కలిగిన గేమ్‌లతో టైబ్రేక్ నిర్వహిస్తారు. ఈ టైబ్రేక్ శుక్రవారం జరుగుతుంది.



# ఫ్స్‌లో హరియాణా స్టీలర్స్

# ప్లేఆఫ్స్‌లో హరియాణా స్టీలర్స్

పుణె: ఈ సీజన్ ప్రొ కబడ్డీ లీగ్‌లో ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించిన తొలి జట్టుగా హరియాణా స్టీలర్స్ నిలిచింది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో ఆ జట్టు 37-26తో బెంగళూరు బుల్స్‌పై గెలిచింది. హరియాణా తరఫున వినయ్ (9), శివమ్ (8).. బెంగళూరు జట్టులో జతిన్ (5) రాణించారు.

హరియాణా 19 మ్యాచ్‌ల నుంచి 77 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. ఆ జట్టు నాలుగు మ్యాచ్‌ల్లో మాత్రమే ఓడిపోయింది. బుధవారం మరో మ్యాచ్‌లో యు ముంబా 47-31తో తమిళ్ తలైవాస్‌ను ఓడించింది. ముంబా తరఫున అజిత్ (10), జాఫర్‌దనేష్ (9), మంజీత్ (8) మెరిశారు. తలైవాస్ జట్టులో మొయిన్ (10) రాణించాడు.

# ఇలాంటి నాయకుడిని ఎప్పుడూ చూడలేదు..

## ధోనీపై ఐపీఎల్ ఫ్రాంచైజీ యజమాని ప్రశంసలు

ఇంటర్నెట్ డెస్క్: ఎంఎస్ ధోనీ కి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పి కేవలం ఐపీఎల్‌లో మాత్రమే ఆడుతున్న ధోనీ ఫ్యాన్‌బేస్ ఏమాత్రం తగ్గలేదు. ఐపీఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్ ఫ్యాన్స్‌తోపాటు మిగతా జట్ల అభిమానులు కూడా ధోనీని ఇష్టపడుతుంటారు. ఐపీఎల్ యజమానులు కూడా మిస్టర్ కూల్‌ను గౌరవిస్తారు. అందుకు ఓ ఉదాహరణ లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ యజమాని సంజీవ్ గోయెంకా . ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆయన ధోనీపై ప్రశంసలు కురిపించాడు. అతనితో మాట్లాడిన ప్రతిసారీ ఏదోఒక కొత్త విషయాన్ని నేర్చుకుంటానని చెప్పాడు. తన మనవడి, ధోనీల మధ్య సంభాషణ గురించి కూడా లఖ్‌నవూ యజమాని వివరించాడు.



‘ఎంఎస్ ధోనీ లాంటి నాయకుడిని నేను ఎప్పుడూ చూడలేదు. అతని ఆలోచనా విధానం, ప్రవర్తించే తీరు తన వయసులో ఉన్న వ్యక్తి తనను తాను ఎలా ఆవిష్కరించుకోగలడో తెలియజేస్తుంది. మతిశా పతిరన లాంటి యువ బౌలర్‌ను డేంజరస్ మ్యాచ్ విన్నర్‌గా తీర్చిదిద్దాడు. తన ఆటగాళ్లను ఎప్పుడు, ఎలా ఉపయోగించుకోవాలో అతనికి తెలుసు. నేను ధోనీతో సంభాషించినప్పుడల్లా ఏదోఒక కొత్త విషయం నేర్చుకుంటా. నా మనవడికి క్రికెట్ అంటే పిచ్చి. ఒకసారి ఐపీఎల్ మ్యాచ్ సందర్భంగా ధోనీతో మాట్లాడా. అప్పుడు నా మనవడు కూడా నావెంట ఉన్నాడు. వాడు ధోనీని అనేక ప్రశ్నలు అడగాడు. ‘ఇక చాలు’ అని నా మనవడికి చెబితే.. ఉండండి నేను ఈ సంభాషణను ఆస్వాదిస్తున్నానని ధోనీ చెప్పాడు’ అని సంజీవ్ గోయెంకా గుర్తు చేసుకున్నాడు. ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందు ధోనీని సీఎస్కే రూ.4 కోట్లకు అన్‌క్యాప్‌డ్ ప్లేయర్‌గా రిటైన్ చేసుకున్న సంగతి తెలిసిందే.

# ఎన్‌పీఎస్ వాత్సల్య: ఏడాదికి 10వేల పెట్టుబడితో రిటైర్మెంట్ నాటికి 10 కోట్లు



బడ్జెట్‌లో ప్రకటించిన ఎన్‌పీఎస్ వాత్సల్య పథకాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ( తాజాగా ప్రారంభించారు. తమ పిల్లల భవిష్యత్ కోసం దీర్ఘకాలం పెట్టుబడి పెట్టాలనుకునే వారి కోసం దీన్ని తీసుకొచ్చినట్లు వెల్లడించారు. మదుపు అలవాట్లను ప్రోత్సహించడంలో ఈ పథకం సాయపడుతుందన్నారు. ఇంతకీ అసలేంటీ పథకం? ఎవరు అర్హులు? ఎంత పెట్టుబడితో ఎంత సమకూరుతుంది?

18 ఏళ్లలోపు బాలబాలికల () పేరుతో తల్లిదండ్రులు/ సంరక్షకులు ఈ ఖాతా తీసుకోవచ్చు. పిల్లలు మేజర్లు అయ్యాక ఈ ఖాతా సాధారణ ఎన్‌పీఎస్ ( టైర్- 1 ఖాతాగా మారుతుంది. ఎన్‌పీఎస్ ఖాతా తెరవాలంటే కనిష్ఠంగా రూ.1,000తో మదుపు ప్రారంభించొచ్చు. గరిష్ఠంగా ఎంతవరకైనా మదుపు చేసుకోవచ్చు. దేశ పౌరులను దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళిక, భద్రతను ప్రోత్సహించడంలో భాగంగా కేంద్రం ఈ పథకాన్ని తీసుకొచ్చింది.

రాబడి ఎంత?

ఎన్‌పీఎస్ పెట్టుబడులతో మంచి రాబడి అందినట్లు పథకం ప్రారంభం సందర్భంగా నిర్మలా సీతారామన్ వెల్లడించారు. పదేళ్లలో 1.86 కోట్ల మంది ఎన్‌పీఎస్‌లో చేరారని పేర్కొన్నారు. ఈ పథకం నిర్వహణలోని ఆస్తుల విలువ రూ.13 లక్షల కోట్లకు చేరిందన్నారు. ఎన్‌పీఎస్‌లో భాగంగా ఈక్విటీ పథకాల్లో మదుపు చేసిన వారికి 14%, కార్పొరేట్ డెట్‌లో 9.1%, ప్రభుత్వ సెక్యూరిటీల్లో 8.8% రాబడి అందిందన్నారు.

ఇన్‌స్టాలో బ్యూటీ ఫిల్టర్లకు మెటా గుడ్‌బై.. కారణం ఇదే..!

పీఐబీ చండీగఢ్ 'ఎక్స్'లో వెల్లడించిన డేటా ప్రకారం.. ఏడాదికి రూ.10 వేలు చొప్పున 18 ఏళ్ల పాటు మదుపు చేస్తే.. 18వ ఏడాదికి 10% రాబడి అంచనాతో రూ.5 లక్షలు సమకూరుతుంది. అదే 60 ఏళ్లు వచ్చేసరికి (పదవీ విరమణ వయసు) 10% రాబడి అంచనాతో రూ.2.75 కోట్లు, 11.59% రాబడి అంచనాతో రూ.5.97 కోట్లు, 12.86% ప్రతిఫలం వస్తుందీ అనుకుంటే రూ.11.05 కోట్లు పొందొచ్చు. గత డేటా ఆధారంగా రాబడిని అంచనా వేశామని, వాస్తవ ప్రతిఫలంలో మార్పులుండొచ్చని పీఐబీ పేర్కొంది.

ఖాతా తెరవాలంటే..

ఎన్‌పీఎస్ వాత్సల్య ఖాతాను బ్యాంక్ లేదా పోస్టాఫీసులో ప్రారంభించొచ్చు. %వచీూా% వెబ్‌సైట్ సాయంతో ఆన్‌లైన్‌లోనూ ఖాతా తెరిచే సదుపాయం ఉంది. %వచీూా% వెబ్‌సైట్‌లో ఎన్‌పీఎస్‌పై క్లిక్ చేయగానే ''%చీూా ఖీయిశ్రీఖి%' అని కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేసి పుట్టిన తేదీ, పాన్‌నంబర్, మొబైల్, ఇ- మెయిల్ ఐడీ వివరాలను సమర్పించి '%దీవస్త్రఱఅ =వస్త్ర- అర్‌తీశ్రీఱశీఅ%' పై క్లిక్ చేయాలి. వెంటనే ఓటీపీని ఎంటర్ చేసి వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేసి ఖాతా తెరవచ్చు.

ఎన్‌పీఎస్‌తో ప్రయోజనాలు ఇవీ..

ఈ పథకం కింద బ్యాంకు లేదా పోస్టాఫీసులో 18 ఏళ్ల లోపు పిల్లల పేరుమీద ఎన్‌పీఎస్ ఖాతా తీసుకోవచ్చు.

ఏడాదికి కనీస పెట్టుబడి రూ.1,000. పిల్లలు మేజర్లు కాగానే ఇది సాధారణ ఖాతాగా మారుతుంది. 60 ఏళ్లు వచ్చాక పింఛను అందుతుంది.

పిల్లల పేరు మీద వారి తల్లిదండ్రులు, సంరక్షకులు ఈ ఖాతాను తెరవొచ్చు.

విద్య, అనారోగ్యం వంటి అవసరాల కోసం ముందస్తు ఉపసంహరణ సదుపాయం ఇస్తున్నారు.

మూడేళ్ల కనీస లాక్-ఇన్ పీరియడ్ తర్వాత 25 శాతం వరకు మొత్తాన్ని ఉపసంహరించుకునేందుకు గరిష్ఠంగా మూడుసార్లు అనుమతిస్తారు.

ఈ పథకం వల్ల ముందుగానే పెట్టుబడులు ప్రారంభించడానికి వీలు పడుతుంది. దీనివల్ల చక్రవడ్డీ ప్రయోజనం పొందొచ్చు.

మైనర్లుగా ఉన్నప్పుడే ఎన్‌పీఎస్ ఖాతా తెరవడం వల్ల రిటైర్మెంట్ నాటికి పెద్ద మొత్తంలో కార్పస్ సమకూరుతుంది.

చిన్నతనం నుంచే పిల్లలకు నుంచే పొదుపు అలవాటు చేయొచ్చు. దీర్ఘకాలిక పెట్టుబడుల ప్రయోజనాలను తెలియజేయొచ్చు.

మార్కెట్ రిస్కును ఆధారంగా %బాజ-75, రాజ-50, రాజ%-25.. ఇలా ఎంపికలు ఉంటాయి. ఇందులో మీకు నచ్చిన దాన్ని ఎంచుకొనే సదుపాయం ఉంటుంది.

18 ఏళ్ల తర్వాత..?

ఎన్‌పీఎస్ వాత్సల్య పథకంలో చేరిన వారు 18 ఏళ్లు వచ్చాక పథకం నుంచి వైదొలగొచ్చు. అప్పటికి సమకూరిన మొత్తం రూ.2.5 లక్షల కంటే తక్కువ ఉంటే మొత్తం ఉపసంహరించుకోవచ్చు. అదే మొత్తం రూ.2.5 లక్షలు కంటే ఎక్కువ ఉంటే.. 80% యాన్యుటీ స్కీమ్‌లో పెట్టాల్సి ఉంటుంది. 20% విత్‌డ్రా చేసుకొనే సదుపాయం ఉంది. కావాలనుకుంటే 18 ఏళ్ల తర్వాత కూడా ఖాతాను కొనసాగించొచ్చు. 18 ఏళ్ల పూర్తయిన 3 నెలల్లోపే కేవైసీని పూర్తి చేయాల్సి ఉంటుంది. అప్పుడు సాధారణ టైర్-1 ఖాతాగా కొనసాగుతుంది. అప్పుడు సాధారణ ఎన్‌పీఎస్ ఖాతాకు వర్తించే నియమాలే వర్తిస్తాయి.

# 108ఎంపీ కెమెరాతో ఆనర్ కొత్త మొబైల్.. ధర, ఫీచర్లు ఇవే

చైనాకు చెందిన మొబైల్ తయారీ కంపెనీ ఆనర్ కొత్త స్మార్ట్‌ఫోన్‌ను మార్కెట్లోకి తీసుకొచ్చింది. ఆనర్ 200 లైట్ 5జీ 200ఎరిట దీన్ని లాంచ్ చేసింది. 108ఎంపీ కెమెరా, ఏఐ ఫీచర్లతో ఆవిష్కరించిన ఈ మొబైల్ ధర, ఇతర స్పెసిఫికేషన్లపై ఓ లుక్కేయండి.



ఆనర్ కొత్త మొబైల్ ఒక వేరియంట్‌లో మాత్రమే లభిస్తుంది. 8జీబీం 256జీబీ వేరియంట్ ధర రూ.17,999గా కంపెనీ నిర్ణయించింది. సియాన్ లేక్, మిడ్‌నైట్ బ్లూ, స్టేరీ బ్లాక్.. రంగుల్లో లభిస్తుంది. సెప్టెంబర్27 నుంచి వీటి విక్రయాలు ప్రారభం కానున్నాయి. కంపెనీ అధికారిక వెబ్‌సైట్, అమెజాన్‌తో పాటు కంపెనీ మెయిన్‌లైన్ స్టోర్‌లలో కొనుగోలు చేయొచ్చు. ఎస్‌బీఐ కస్టమర్లకు రూ.2వేల వరకు ఇన్‌స్టంట్ డిస్కౌంట్ అందించనుంది. అంటే ఈ బ్యాంక్ కస్టమర్లకు రూ.15,999కే ఈ మొబైల్ లభిస్తుందన్నమాట.

ఇన్‌స్టాలో బ్యూటీ ఫిల్టర్లకు మెటా గుడ్‌బై.. కారణం ఇదే..!

మొబైల్ ఫీచర్ల విషయానొస్తే.. ఆనర్ 200లైట్ 5జీని 6.7 అంగుళాల ఫుల్ హెచ్‌డీం అమోలెడ్ డిస్‌ప్లేతో తీసుకొచ్చారు. ఇది 2,000నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌ను ఇస్తుంది. మీడియా టెక్ డైమెన్సిటీ 6080 ప్రాసెసర్‌తో వస్తోంది. ఆండ్రాయిడ్ 14 ఆధారిత మ్యాజిక్‌ఓఎస్ 8.0 ఔటాఫ్‌ది బాక్స్‌తో దీన్ని రూపొందించారు. మ్యాజిక్‌ఎల్‌ఎం, మ్యాజిక్‌పోర్టల్, మ్యాజిక్ క్యాప్సుల్, మ్యాజిక్ లాక్ స్క్రీన్.. వంటి ఏఐ ఫీచర్లు ఇందులో జోడించారు. వెనకవైపు ఐఓఎస్‌కు సపోర్ట్ చేసే 108ఎంపీ ప్రైమరీ సెన్సర్, 5ఎంపీ డెప్త్ సెన్సర్, 2ఎంపీ మ్యాక్రో సెన్సర్ ఇచ్చారు. ముందు వైపు సెల్ఫీ కోసం 50ఎంపీ సెన్సర్ అమర్చారు. 4,500%పొూష్ట్ర% బ్యాటరీ, 35%ఔ% ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయంతో దీన్ని తీసుకొచ్చారు. 5జీ, వై-ఫై, బ్లూటూత్ 5.1, యూఎస్‌బీ టైప్- సీ పోర్ట్ వంటి కనెక్టివిటీ ఫీచర్లు ఉన్నాయి.

# ఫెడ్ రేట్ల కోత.. రికార్డు గరిష్ఠాలకు సూచీలు

ఎ ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు రికార్డు గరిష్ఠాల వద్ద ముగిశాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ ప్రామాణిక వడ్డీ రేట్లను 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన నేపథ్యంలో ఈ ఉదయం ఉత్సాహంగా ప్రారంభమైన మన మార్కెట్లు.. రోజంతా లాభాల్లో కొనసాగాయి. ఈ క్రమంలోనే రికార్డు గరిష్ఠాల వద్ద ముగిశాయి. ఎఫ్ఎంసీజీ, బ్యాంకింగ్ షేర్లు ప్రధానంగా రాణించాయి.



సెన్సెక్స్ ఉదయం 83,359.17 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 83,773.61 వద్ద తాజా జీవనకాల గరిష్ఠాన్ని తాకిన సూచీ.. 236.57 పాయింట్ల లాభంతో 83,184.80 వద్ద ముగిసింది. నిఫ్టీ 38.25 పాయింట్ల లాభంతో 25,415.80 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో ఎన్టీపీసీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, టైటాన్, నెస్లే ఇండియా, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అదానీ పోర్ట్స్, ఎల్‌అండ్‌టీ, టీసీఎస్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 74.39 డాలర్లు వద్ద.. బంగారం ఔన్సు 2615 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# ఇన్‌స్టాలో బ్యూటీ ఫిల్టర్లకు మెటా గుడ్‌బై.. కారణం ఇదే..

ఇన్‌స్టాలో ఎక్కువ మంది ఇష్టపడే బ్యూటీ ఫిల్టర్ల విషయంలో మెటా కీలక నిర్ణయం తీసుకుంది. థర్డ్‌పార్టీ ఏఆర్ ఫిల్టర్లకు మంగళం పాడింది. 2025 జనవరి నుంచి తమ యాప్స్‌లో ఈ బ్యూటీ ఫిల్టర్లు అందుబాటులో ఉండవని ప్రకటించింది. దీంతో వాట్సప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాలో యూజర్లు రూపొందించిన సుమారు 20 లక్షలకు పైగా ఫిల్టర్లు మాయం కానున్నాయి. ఇటీవల 18 ఏళ్లలోపు వయసు వారికి టీన్ ఖాతాలు ప్రకటించిన ఆ సంస్థ.. తాజాగా బ్యూటీ పిల్టర్లపై నిర్ణయం తీసుకోవడం గమనార్హం.



ఇన్‌స్టాగ్రామ్ ప్రధాన ఫీచర్లలో బ్యూటీ ఫీచర్లు చాలా ప్రాచుర్యం పొందాయి. వ్యక్తులు తమ రూప సౌందర్యం మెరుగుపర్చడానికి వీటిని వాడుతూ ఉంటారు. మెటా స్పార్క్ స్టూడియో ఉపయోగించి యూజర్లు వీటిని రూపొందిస్తుంటారు. అయితే, ఈ బ్యూటీ ఫిల్టర్లు యువతుల మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందన్న నిర్ధరణకు వచ్చిన మెటా.. వీటికి చరమగీతం పాడాలని నిర్ణయించింది.

అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్.. స్మార్ట్ ఫోన్లపై ఆఫర్లు ఇవే

అయితే, ఇన్‌స్టా తాజా నిర్ణయంతో ఉన్నట్లుండి ఇన్‌స్టాలో ఫిల్టర్లన్నీ మాయమైపోవు. మెటా అందించే ఫస్ట్ పార్టీ ఫిల్టర్లు యథావిధిగా కొనసాగుతాయి. అయితే, థర్డ్‌పార్టీ ఫిల్టర్లతో పోలిస్తే వీటి సంఖ్య చాలా తక్కువ. సుమారు 140 ఫిల్టర్లు అందుబాటులో ఉన్నాయి. ఇన్‌స్టాతో పాటు ఇతర యాప్స్‌లోనూ ఈ ఫస్ట్ పార్టీ ఫిల్టర్లు కొనసాగుతాయి. వినియోగదారులకు అవసరమైన ఉత్పత్తులపైనే దృష్టిపెట్టాలని మెటా వ్యూహంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. జనవరి వరకు యూజర్లు, క్రియేటర్లు ఈ ఫిల్టర్లను ఉపయోగించుకోవచ్చు.

# ఈ ఏడాది మనకు రేట్లు తగ్గవేమో: ఎస్‌బీఐ ఛైర్మన్ శ్రీనివాసులు శెట్టి

%దిల్లీ: ఆహార ద్రవ్యోల్బణంపై అనిశ్చితి కారణంగా 2024లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) కీలక రేట్లలో



కోత విధించకపోవచ్చని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి పేర్కొన్నారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్, నాలుగేళ్ల అనంతరం వడ్డీ రేట్లను తగ్గించిన నేపథ్యంలో ఇతర దేశాల కేంద్ర బ్యాంకులు కూడా ఆ బాటలోనే నడవచ్చన్న అంచనాలు వెలువడుతుండగా, ఎస్‌బీఐ ఛైర్మన్ ఇలా వ్యాఖ్యానించారు. 'రేట్ల విషయంలో చాలా వరకు కేంద్ర బ్యాంకులు తమ సొంత నిర్ణయం తీసుకుంటున్నాయి. ఫెడ్ రేట్ల కోత అందరినీ ప్రభావితం చేయొచ్చు. మన దేశానికి వస్తే, ఆహార ద్రవ్యోల్బణం తగ్గాకే, రేట్ల కోతపై ఆర్‌బీఐ అడుగులు వేయొచ్చు. మా అభిప్రాయం ప్రకారం ఈ క్యాలెండర్ ఏడాదిలో రేట్ల కోత ఉండదు. ఇందుకోసం 2025 జనవరి - మార్చి వరకు వేచిచూడాల్సి రావొచ్చు' అన్నారు. ఆర్‌బీఐ తదుపరి పరపతి విధాన కమిటీ (ఎమ్‌పీసీ) సమావేశంలో అక్టోబరు 7-9 తేదీల్లో జరగనుంది.

రూ.7500 కోట్ల సమీకరణ: బాసెల్ 3 నిబంధనల కింద టైర్ 2 బాండ్లను సంస్థాగత మదుపర్లకు జారీ చేయడం ద్వారా రూ.7,500 కోట్లు సేకరించినట్లు ఎస్‌బీఐ బుధవారం తెలిపింది.

# 'రామాయణ'తో నా కల నిజమైంది

%'బ్రహ్మాస్త్ర', 'యానిమల్' చిత్రాల్ని మూడు భాగాలుగా రూపొందించనున్నామని అంటున్నారు బాలీవుడ్ కథానాయకుడు రణ్‌బీర్ కపూర్ గతేడాది 'యానిమల్'తో తనలోని మరో కోణాన్ని ప్రేక్షకులకు పరిచయం చేసి అందరి దృష్టినీ ఆకర్షించారు. కానీ.. ఈ ఏడాది పూర్తి కావొస్తున్నా ఇప్పటి వరకు తెరపై తన సందడి కనిపించనేలేదు. మళ్లీ రణ్‌బీర్ రాక కోసం, ఆయన నటిస్తున్న చిత్రాల వివరాల కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు ఆయన అభిమానులు. ఇప్పుడు వారందరికీ సమాధానంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన తన రాబోయే ప్రాజెక్టులకు సంబంధించిన కొన్ని ఆసక్తికర వివరాల్ని పంచుకున్నారు (

''బ్రహ్మాస్త్ర' నా కెరీర్‌లో చాలా ప్రత్యేకం. ఎందుకంటే ఈ సినిమాతోనే అలియాతో మంచి అనుబంధం ఏర్పడింది. బాక్సాఫీసు దగ్గర మేము ఆశించిన దాని కంటే భారీ విజయాన్ని అందుకున్న ఈ సినిమాను ఫ్రాంచైజీగా తీర్చిదిద్దాలను కుంటున్నాం. ఇందులో భాగంగా 'బ్రహ్మాస్త్ర 2'కు సంబంధించిన స్క్రిప్ట్ ముగింపు దశలో ఉంది 2). దీనికి 'బ్రహ్మాస్త్ర: పార్ట్ 2 దేవ్' అనే పేరును ఖరారు చేస్తున్నాం. తొలి సినిమా కన్నా మరింత ఉత్తేజకరంగా ఉ ఒంటుందీ చిత్రం. నా మిత్రుడు అయాన్ ఈ ఫ్రాంచైజీ కోసం చాలా కష్టపడుతున్నాడు. మరికొద్ది రోజుల్లో పూర్తి వివరాల్ని ప్రకటిస్తారు''.



మన సంస్కృతిని చాటి చెప్పే 'రామాయణ'..

''చిన్నప్పటి నుంచి వింటూ పెరిగిన ఓ గొప్ప కథ ఆధారంగా రూపొందుతున్న చిత్రం 'రామాయణ' నా చిన్న నాటి మిత్రుడు నమిత్ మల్హోత్రా.. దర్శకుడు నితేశ్ తివారీ లాంటి అద్భుతమైన వ్యక్తులు ఈ ప్రాజెక్టు కోసం చాలా కష్టపడుతున్నారు. ఎంతో మంది ప్రతిభావంతులైన కళాకారులు ఇందులో పనిచేస్తున్నారు. ఇప్పటికే మొదటి భాగానికి సంబంధించిన చిత్రీకరణ పూర్తి చేశా. త్వరలో రెండో భాగానికి సంబంధించిన చిత్రీకరణను మొదలు పెడతా. మన భారతీయ సంస్కృతి, గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పే ఈ సినిమా ఇది. ఇలాంటి పాత్రలో నటించాలనేది నా కల. అది ఈ చిత్రంతో నిజమైంది''.

విలన్ నేనే.. హీరో నేనే..

''ప్రేక్షకులు ఆత్రుతగా ఎదురు చూస్తున్న మరో చిత్రం 'యానిమల్' సీక్వెల్) . ఈ సినిమా చిత్రీకరణ 2027లో మొదలవుతుంది. దీన్ని కూడా మేము మూడు భాగాలుగా తీయాలని నిర్ణయించుకున్నాం. ఈ సారి దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఈ సినిమాతో ఎలాంటి మ్యాజిక్ సృష్టిస్తారోనని ఆసక్తిగా ఉంది. దీనికి 'యానిమల్ పార్క్' అని పేరు పెట్టిన సంగతి తెలిసిందే ఇందులో విలన్‌గా, హీరోగా రెండు భిన్నమైన పాత్రల్లో కనిపిస్తా. ఈ కథను ఇంకా ఎలా ముందుకు తీసుకెళ్తే బాగుంటుందని ఆలోచిస్తున్నాం. నాలోని కొత్త కోణాన్ని ఆవిష్కరించిన ఇలాంటి ప్రాజెక్టుల్లో భాగమైనందుకు సంతోషంగా ఉంది''.

# పడ్డానేమో ప్రేమలో బహుశా

'ది గర్ల్‌ఫ్రెండ్'గా సినీప్రియుల్ని ప్రేమ మత్తులోకి దింపనుంది రష్మిక ఆమె టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి సంయుక్తంగా నిర్మించారు. దీక్షిత్ శెట్టి హీరో. అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. ఈ చిత్ర టీజర్‌ను హీరో విజయ్ దేవరకొండ ) సోమవారం విడుదల చేశారు. "నయనం నయనం కలిసే తరుణం.. యదనం పరుగే పెరిగే వేగం.. నా కదిలే మనసుని అడిగా సాయం.. ఇక మీదట నువ్వే దానికి గమ్యం.. విసిరిన నవ్వుల వెలుగుని చూశా.. నవ్వాపితే పగలే చీకటి తెలుసా.. నీకని మనసుని రాసిచ్చేశా.. పడ్డానేమో ప్రేమలో బహుశా" అంటూ టీజర్‌లో విజయ్ వినిపించిన కవితతో ఈ ప్రేమకథలోని గాఢతను పరిచయం చేసింది చిత్ర బృందం. ఈ ప్రచార చిత్రంలో రష్మిక ఆద్యంతం హావభావాలతోనే అలరించే ప్రయత్నం చేసింది. దీంట్లో తను భావోద్వేగాలతో నిండిన బరువైన పాత్రను చేస్తున్నట్లు అర్థమవుతోంది. "ఇదేదో పికప్ లైన్ అయితే కాదుగా.. అస్సలు పడను" అంటూ ఆఖర్లో రష్మిక చెప్పిన డైలాగ్ ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. "టీజర్‌లో (%ఝప్త్రవ +అతీశ్రీ ఖీతీఅవఅ ఎముంవతీ%)ప్రతి సన్నివేశం ఆకట్టుకుంది. రష్మికకు ఈ సినిమా నటిగా మరింత బాధ్యతను ఇచ్చింది. దాన్ని తను విజయవంతంగా పూర్తి చేసిందని నమ్ముతున్నా. అలాగే ప్రతి ప్రేక్షకుణ్ని కదిలించే మంచి కథను ఈ సినిమాతో దర్శకుడు రాహుల్ చూపిస్తాడని నమ్ముతున్నా'' అన్నారు. ఈ సినిమాకి సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్, ఛాయాగ్రహణం: కృష్ణన్ వసంత్.




# 'గోల్డెన్ గ్లోబ్స్' రేసులో భారతీయ చిత్రం

పలు అంతర్జాతీయ వేదికలపై ఇప్పటికే ఎన్నో అవార్డులు దక్కించుకున్న భారతీయ చిత్రం 'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్' ) 82వ గోల్డెన్ గ్లోబ్స్ పురస్కారాలకు నామినేట్ అయ్యింది. బెస్ట్ నాన్ ఇంగ్లిష్ లాంగ్వేజ్ మోషన్ పిక్చర్, బెస్ట్ డైరెక్టర్ విభాగాల్లో ఈ చిత్రం నామినేషన్లు దక్కించుకుంది ( ముంబయిలోని ఓ నర్సింగ్ హోమ్‌లో పనిచేసే ఇద్దరు నర్సుల కథతో పాయల్ కపాడియా తెరకెక్కించిన చిత్రమిది. కని కుశ్రుతి, దివ్య ప్రభ కీలక పాత్రల్లో నటించారు. గతంలో బెస్ట్ నాన్ ఇంగ్లిష్ ఫిల్మ్, బెస్ట్ ఒరిజినల్‌సాంగ్ (నాటు నాటు) విభాగాల్లో పోటీపడిన 'ఆర్ఆర్ఆర్' చిత్రం 'నాటు నాటు' పాటకు అవార్డు దక్కించుకుంది. పది నామినేషన్లతో ఫ్రెంచ్ చిత్రం 'ఎమిలియా పెరేజ్' దూసుకుపోతుంది. జనవరి 5న ఈ పురస్కార వేడుక జరగనుంది.



# ఎట్టకేలకు ఓటీటీలోకి వచ్చిన 'తంగలాన్'.. స్ట్రీమింగ్ ఎక్కడంటే

విక్రమ్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'తంగలాన్'. ఆగస్టులో ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా ఓటీటీ విడుదల ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వచ్చింది. 'తంగలాన్' ఓటీటీ విడుదల ఆపేయాలంటూ మద్రాను కోర్టులో ప్రజాప్రయోజన పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఇందులో కొన్ని మతాలను కించపరిచారని పేర్కొన్నారు. అయితే ప్రభుత్వ నిబంధనల మేరకు సెన్సార్ సర్టిఫికెట్ పొంది థియేటర్‌లో విడుదలైంది కాబట్టి ఓటీటీ విషయంలో నిర్ణయం తీసుకోలేమని కోర్టు తెలిపింది. ఓటీటీ విడుదల చేయడానికి ఎలాంటి అడ్డంకి లేదని ఆదేశించింది. దీంతో దీని ఓటీటీ రిలీజ్‌కు లైన్ క్లియర్ అయింది. తాజాగా నెట్‌ఫ్లిక్స్ వేదికగా అందుబాటులోకి వచ్చింది. తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లో ఇది స్ట్రీమింగ్ అవుతోంది. పా.రంజిత్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో మాళవిక మోహనన్, పార్వతి తిరువొత్తులు ఇందులో కీలక పాత్రలు పోషించారు.



కథేంటంటే: 1850ల్లో ఆంగ్లేయుల పాలనా కాలంలో జరిగే కథ ఇది. కర్ణాటక సరిహద్దున ఉన్న వేపూరు గ్రామంలోని ఓ గిరిజన తెగకు చెందిన నాయకుడు తంగలాన్ (విక్రమ్). అతని భార్య గంగమ్మ (పార్వతి తిరువొత్తు). వీళ్లకు ఐదుగురు పిల్లలు. వాళ్లు పండించిన పంటను ఓసారి కొందరు గుర్తుతెలియని వ్యక్తులు తగలబెడతారు. సరిగ్గా అప్పుడే తెల్లదొర క్లైమెంట్ (డేనియల్) వేపూరుకు వస్తాడు. ఆ ఊరికి సమీపంలోని అటవీ ప్రాంతంలో ఉన్న బంగారాన్ని వెలికితీయడానికి తనతో వస్తే పెద్ద మొత్తంలో కూలీ ఇవ్వడంతో పాటు బంగారంలో వాటా ఇస్తానని ఆశ చూపుతాడు. అయితే ఆ అడవిలో బంగారాన్ని నాగజాతికి చెందిన మాంత్రికురాలు ఆరతి (మాళవిక మోహనన్) తన అతీంద్రియ శక్తులతో రక్షిస్తున్నట్లు తంగలాన్‌కు కలలో కనిపిస్తుంటుంది మరి నిజంగా ఆరతి ఉ ందా? బంగారాన్ని వెలికి తీసేందుకు బ్రిటిషర్లతో కలిసి అడవిలోకి వెళ్లిన తంగలాన్‌కు.. అతని బృందానికి ఎలాంటి సవాళ్లు ఎదురయ్యాయి? ఈ ప్రయాణంలో తంగలాన్ ఏం తెలుసుకున్నాడు? అన్నది తెలియాలంటే సినిమా చూడాల్సిందే!

# దుష్టులకు రాక్షసుడు 'బేబీ జాన్'

"ఒక మిలియన్ మందిలో అన్నింటినీ ధైర్యంగా ఎదుర్కొనే ఓ డేగ ఉంటుంది. అది తన పాత రెక్కలను వదిలి పెట్టి సమయం కోసం వేచి చూస్తుంది. కానీ ఈసారి దాని వేట ఆహారం కోసం కాదు.. తన శక్తిని ప్రపంచానికి చూపించడానికి'' అంటున్నారు జాకీ ష్రాఫ్. మరి ఆయన మాట్లాడుతున్నది ఎవరి గురించి? అనేది తెలుసుకోవాలంటే 'బేబీ జాన్' చూడాల్సిందే. బాలీవుడ్ కథానాయకుడు వరుణ్ ధావన్, కీర్తి సురేశ్ జంటగా నటిస్తున్న చిత్రమిది. కాలీస్ దీన్ని తెరకెక్కిస్తున్నారు. వామికా గబ్బీ, జాకీ ష్రాఫ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. సోమవారం ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. 'మంచి వాళ్లకు దేవుడు, దుష్టులకు రాక్షసుడు' లాంటి సంభాషణలు ఆసక్తికరంగా ఉన్నాయి. ఈ సినిమా ఈ నెల 25న విడుదల కానుంది.



# ప్రతి ప్రేమికుడూ విలనే

'బాఘీ' చిత్రాలు కళ్లు చెదిరే యాక్షన్ సన్నివేశాలతో సినీప్రియులను అలరించాయి. బాలీవుడ్ కథానాయకుడు టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రలో నటించిన ఈ ఫ్రాంచైజీలో 'బాఘీ 4' రాబోతున్నట్లు ఇటీవలే ప్రకటించింది చిత్రబృందం. ఎ.హర్ష దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో విలక్షణ నటుడు సంజయ్ దత్ కీలక పాత్ర పోషిస్తున్నారు. సోమవారం ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ.. సామాజిక మాధ్యమాల వేదికగా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది చిత్రబృందం. "ప్రతి ప్రేమికుడు ఒక విలనే" అనే వ్యాఖ్యను జోడించింది. పోస్టర్‌లో సింహాసనంపై కూర్చొని..రక్తంతో తడిసిన ఓ మహిళను చేతుల్లో పట్టుకున్న సంజయ్‌ని చూస్తే.. ఇందులో ఆయన శక్తిమంతమైన పాత్రలో కనిపించనున్నట్లు అర్థమవుతోంది. ఈ యాక్షన్ థ్రిల్లర్‌ను సాజిద్ నడియాడ్‌వాలా నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది సెప్టెంబరు 5న విడుదల కానుందీ చిత్రం.



# గోపీచంద్.. మరో సాహసం

మాచో స్టార్ గోపీచంద్ () సరైన హిట్ చూసి చాలా కాలమే అయింది. గత ఏడాది వచ్చిన 'భీమా' చిత్రంతో కాస్త ఊపిరి పీల్చుకున్నారు. ఇటీవల వచ్చిన 'విశ్వం' మళ్లీ కింద పడేసింది. జిల్' దర్శకుడు రాధాకృష్ణతో ఓ సినిమా ప్లాన్ చేసింది యూవీ క్రియేషన్స్ సంస్థ. ఇందులో గోపీచంద్ హీరో. అయితే ఈ ప్రాజెక్ట్ అనివార్య కారణాల వల్ల ఆగిపోయింది. తాజాగా గోపీచంద్ దగ్గరకు మరో కథ వెళ్లింది. ఘాజీ చిత్ర దర్శకుడు సంకల్ప్ రెడ్డి ఓ కథ వినిపించారు. ఘాజీ సక్సెస్ తర్వాత అంతరిక్షం సినిమా చేశారు సంకల్ప్‌రెడ్డి.



'ఐబీ– 71' సినిమా కూడా ఆశించిన మేర ఫలితాన్ని తీసుకురాలేకపోయింది. అయితే ఇప్పుడు ఓ కొత్త కాన్సెప్ట్ కథతో గోపీచంద్ ముందుకు వెళ్లారు. ఈ కథ గోపీచంద్‌కు కూడా బాగా నచ్చింది. చిట్టూరి శ్రీనివాస్ ఈ చిత్రానికి నిర్మాతగా వ్యవహరించబో తున్నారు. 'విశ్వం' తరవాత గోపీచంద్ చేయబోయే సినిమా ఇదే. త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

అయితే కథల ఎంపికలో గోపీచంద్ జాగ్రత్త వహించాల్సిన తరుణమిది. భారీదనం, హెవీ యాక్షన్ లేకపోతే.. సినిమాలు చూడడం లేదు నేటి ప్రేక్షకులు. ముఖ్యంగా వరల్డ్ బిల్డింగ్‌పై మోజు పెరిగింది. దాన్ని సరిగా వాడుకొన్న సినిమాలే వర్కవుట్ అవుతున్నాయి.

# మధుమేహులకు ఉపవాస మేలు

మధుమేహానికి ఊబకాయం కలిస్తే అగ్నికి ఆజ్యం తోడైనట్టే. ఇది రక్తంలో గ్లూకోజు నియంత్రణను దెబ్బతీస్తుంది. అందుకే మధుమేహం గలవారు బరువు తగ్గించుకోవాలని డాక్టర్లు సూచిస్తుంటారు. ఇందుకోసం ఎక్కువగా ఉపయోగించే పద్ధతి ఆహారంలో కేలరీలను తగ్గించుకోవటం. కానీ దీన్ని పాటించటంలో చాలామంది వెనక పడుతుంటారు. మరెలా? దీన్ని దృష్టిలో పెట్టుకునే నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ పరిశోధకులు వేరే పద్ధతిని గుర్తించటంపై అధ్యయనం నిర్వహించారు. మధుమేహం, ఊబకాయం రెండూ గలవారిని ఎంచుకొని, మూడు బృందాలుగా విభజించారు. ఒక బృందానికి నిర్ణీత కాల ఉపవాసం చేయాలని సూచించారు. వీళ్లు మధ్యాహ్నం నుంచి రాత్రి 8 గంటల లోపే ఆహారం తిన్నారు. మరో బృందం 25% కేలరీలు తగ్గించుకోగా.. ఇంకో బృందం ఎలాంటి ఆహార నియమాలు పాటించలేదు. ఆరు నెలల తర్వాత పరిశీలించగా.. నిర్ణీతకాల ఉపవాసం పాటించినవారు తమ శరీర బరువులో సగటున 3.6% తగ్గినట్టు తేలింది. కేలరీలు తగ్గించుకున్నవారు పెద్దగా బరువు తగ్గలేదు. అయితే రెండు బృందాల్లోనూ గ్లూకోజు తగ్గటం విశేషం. బరువు తగ్గేందుకు సంప్రదాయ ఆహార పద్ధతులు పాటించటంలో ఇబ్బంది పడేవారికి నిర్ణీతకాల ఉపవాసం మేలు చేస్తున్నట్టు ఈ అధ్యయన ఫలితాలు చెబుతున్నాయి. అయితే మధుమేహులు దీన్ని పాటించటానికి



ముందు డాక్టర్ సలహా తీసుకోవటం తప్పనిసరని పరిశోధకులు సూచిస్తున్నారు.

# పెంపుడు జ్ఞాపకం

ఒంటరిగా నివసించే వృద్ధులకు పెంపుడు జంతువులు మేలు చేస్తున్నట్టు, ఇవి విషయగ్రహణ సామర్థ్యం త్వరగా తగ్గకుండా కాపాడుతున్నట్టు జామా పత్రికలో ప్రచురితమైన అధ్యయనం పేర్కొంది. సగటున 66 ఏళ్ల వయసుగల సుమారు 8వేల మందిని పరిశీలించి ఈ విషయాన్ని గుర్తించారు. వయసు మీరుతున్న కొద్దీ విషయగ్రహణ సామర్థ్యం తగ్గుతూ వస్తుంటుంది. దీంతో జ్ఞాపకశక్తి, ఆలోచన సామర్థ్యం తగ్గుతాయి. 65 ఏళ్లు పైబడ్డవారిలో సుమారు 10-20% మందిలో స్వల్పంగా విషయగ్రహణ తగ్గుతున్నట్టు అంచనా. ఇది డిమెన్షియాకు ముందస్తు సూచన. ఇలాంటివారిపై పెంపుడు జంతువుల ప్రభావాన్ని గుర్తించటానికి పరిశోధకులు ప్రయత్నించారు. పూర్తిగా ఒంటరిగా జీవించే వృద్ధులతో పోలిస్తే పెంపుడు జంతువులు గల ఒంటరి వృద్ధుల్లో



విషయగ్రహణ సామర్థ్యం నెమ్మదిగా తగ్గుతున్నట్టు గుర్తించారు. అయితే ఇతరులతో కలిసి జీవించే వృద్ధులతో పోలిస్తే మాత్రం వీరిలో పెద్ద తేడా ఏమీ లేకపోవటం గమనార్హం. కార్య నిర్వహణ, కార్య కారణ వివేచన, ఏకాగ్రత వంటి వాటిని పరిశీలించక పోవటం వల్ల తమ అధ్యయనానికి కొన్ని పరిమితులు లేకపోలేదని పరిశోధకులు చెబుతున్నారు.

# చలికాలంలో చుండ్రుతో బాధపడుతున్నారా?

చలికాలం సమస్యల్లో చుండ్రు ఒకటి. దీనివల్ల మాడు పొడిబారడం, దురద వంటి సమస్యలతో చాలామంది ఇబ్బంది పడుతుంటారు. ఈ డాండ్రఫ్ సమస్య ఎక్కువ అయితే వెంట్రుకలు కూడా రాలిపోతాయి. జుట్టు కూడా పలచబడుతుంది. కాబట్టి చుండ్రు సమస్యను వీలైనంత తొందరగా వదిలించుకుంటే మంచిదని అందరూ భావిస్తుంటారు. అయితే చుండ్రు రావడానికి ప్రత్యేకంగా ఒకటే కారణం ఉంటుందని చెప్పలేం. వాతావరణ మార్పులు, షాంపూలు, కొవ్వు పదార్థాలు మితిమీరి తినడం, అధిక చెమట, కాలుష్యం ఇలా రకరకాల సమస్యలతో డాండ్రఫ్ సమస్యలు వస్తుంటాయి. ఇలా ఏ కారణంతో చుండ్రు వచ్చినప్పటికీ.. కొన్ని టిప్స్ పాటించడం ద్వారా వాటిని దూరం చేసుకోవచ్చు. అవేంటో ఇప్పుడు చూద్దాం..

హెయిర్ డ్రయర్‌ను ఉపయోగించడం వల్ల మాడుకు నేరుగా వేడి తగులుతుంది. అధిక వేడి చుండ్రు తీవ్రతను పెంచుతుంది. పొడి టవల్‌తో తుడుచుకుంటూ జుట్టును ఆరబెట్టుకోవాలి.

ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్-బి, జింక్ అందించే పదార్థాలు బాగా తీసుకోవాలి. పండ్లు, పచ్చి కూరగాయల సలాడ్లు రోజువారీ భోజనంలో చేర్చుకోవాలి. గుడ్లు, చేపలు, అరటిపండ్లు, పాలకూర వంటి పోషకాలున్న ఆహారం తీసుకోవాలి.



మాడులో రక్త ప్రసరణ బాగా జరగాలంటే తరచూ జుట్టును దువ్వుతూ ఉండాలి. దానివల్ల మాడులో నూనెలు ఉత్పత్తి అవుతాయి. చుండ్రు తగ్గుతుంది.

# ఆడవాళ్లు మెంతులు తింటే ఎన్ని లాభాలో తెలుసా!

భారతీయ వంటకాల్లో మెంతుల స్థానం కీలకం. చేదుగానే ఉన్నా, ఓ నాలుగు మెంతులు జోడిస్తే ఏ ఆహారమైనా రుచి అదిరిపోవాల్సిందే. ఇక మెంతికూర గురించి చెప్పేదేముంది? చపాతీ నుంచి పప్పు వరకు.. మెంతికూరను చేరిస్తే రుచితోపాటు, ఆరోగ్యానికి కూడా ఢోకా ఉండదు. మెంతికి సంబంధించి కొన్ని విషయాలు..

ఒంట్లోని చెడు కొవ్వును కరిగించే లక్షణం మెంతులకు ఉందని చెబుతారు. ఊబకాయాన్ని తగ్గించుకోవాలని అనుకునేవారు, ఆహారంలో మెంతులు లేదా మెంతికూర చేర్చుకోవచ్చు.

జీర్ణ సంబంధమైన సమస్యలకు మెంతులు దివ్యౌషధం. జీర్ణ సమస్యలు తగ్గడమే కాకుండా ఆహారంలోని పోషకాలు కూడా ఒంటికి అందుతాయి.

రుతుక్రమంలో మహిళలకు వచ్చే కండరాల నొప్పులను తగ్గించడంలో మెంతులు సాయపడతాయి. ఐరన్ లోపాన్ని



సరిదిద్దేందుకు కూడా ఉపయోగపడతాయి.

మెంతులకు ఆకలిని తగ్గించే గుణం ఉంది. ఎప్పుడు పడితే అప్పుడు, ఏది పడితే అది తినేవారు నోరు కట్టేసుకోడానికి సాయపడుతాయి.

నీళ్లలో నానబెట్టిన మెంతులతో మధుమేహం అదుపులో ఉంటుందనే విషయం ప్రచారంలో ఉంది. దీనికి శాస్త్రీయ రుజువులూ ఉన్నాయి.

మెంతులు లేదా మెంతికూరలో పొటాషియం లాంటి పోషకాలు, విటమిన్స్, ప్రొటీన్స్, పీచుపదార్థాలు పుష్కలంగా ఉంటాయి. కాబట్టి, తప్పనిసరిగా వంటకాల్లో చేర్చుకోవాలి.

# ఎర్ర ఉల్లిగడ్డ? తెల్ల ఉల్లిగడ్డ? ఆరోగ్యానికి ఏది మంచిది?

మన వంటకాలను ఉల్లిగడ్డలు లేకుండా ఊహించలేం. ఏ కూర వండినా సరే అందులో ఒక ఉల్లిగడ్డ వేయాల్సిందే. ఉల్లిపాయ వేస్తేనే కర్రీ టేస్ట్ అనిపిస్తుంది. అంతేకాదు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి.. అందుకే.. ఉల్లి చేసిన మేలు తల్లి కూడా చేయదని పెద్దలు అంటుంటారు. అయితే మన మార్కెట్‌లో ఎర్ర ఉల్లితో పాటు తెల్ల ఉల్లిగడ్డ కూడా ఎక్కువగా కనిపిస్తుంటాయి. మరి వీటిలో ఏది బెటర్? ఏ రంగు ఉల్లిపాయలు తింటే ఆరోగ్యానికి ఎక్కువ ప్రయోజనం అనే సందేహం చాలామందిలో ఉండే ఉంటుంది.

2/6నిజానికి ఎర్ర ఉల్లితో పోలిస్తే తెల్ల ఉల్లిగడ్డల్లోనే ఆరోగ్యానికి మేలు చేసే గుణాలు ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా తెల్ల ఉల్లిగడ్డలో ఉండే విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్, ఫైటోన్యూట్రియెంట్ ఆరోగ్యానికి అంతే శ్రేయస్కరం కూడా.



పచ్చిగా కానీ, ఉడికించి కానీ తెల్ల ఉల్లిగడ్డలను తీసుకోవచ్చు. రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేసే శక్తి ఉల్లిగడ్డలకు ఉందని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. తెల్ల ఉల్లిగడ్డలను ఔషధాల తయారీలో ఉపయోగిస్తారు.

4/6తెల్ల ఉల్లిలోని క్రోమియం, సల్ఫర్‌లు రక్తంలోని చక్కెర నియంత్రణకు సహాయపడతాయి. తెల్ల ఉల్లిపాయలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మధుమేహాన్ని అదుపులో పెట్టవచ్చు.

తెల్ల ఉల్లిలోని క్రోమియం, సల్ఫర్‌లు రక్తంలోని చక్కెర నియంత్రణకు సహాయపడతాయి. తెల్ల ఉల్లిపాయలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మధుమేహాన్ని అదుపులో పెట్టవచ్చు.

5/6తెల్ల ఉల్లిలోని సల్ఫర్ సమ్మేళనాలు, ఫ్లేవనాయిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కారకాలతో పోరాడుతాయి. ఒంట్లో కణితి పెరుగుదలను నిరోధించే సుగుణాలు కూడా ఇందులో ఉన్నాయి.

తెల్ల ఉల్లిలోని సల్ఫర్ సమ్మేళనాలు, ఫ్లేవనాయిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కారకాలతో పోరాడుతాయి. ఒంట్లో కణితి పెరుగుదలను నిరోధించే సుగుణాలు కూడా ఇందులో ఉన్నాయి.

6/6తెల్ల ఉల్లి యాంటీ ఆక్సిడెంట్స్‌ను పెంచుతుంది. ఇవి ట్రైగ్లిజరైడ్లను, కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి.

ఇంకా అధిక రక్తపోటును తగ్గించడానికి, రక్తం గడ్డ కట్టకుండా నిరోధించడానికి కూడా తెల్ల ఉల్లి సహాయ పడుతుంది.

ఏ రంగు ఉల్లిపాయలు తింటే ఆరోగ్యానికి ఎక్కువ ప్రయోజనం అనే సందేహం చాలామందిలో ఉండే ఉంటుంది.

మన వంటకాలను ఉల్లిగడ్డలు లేకుండా ఊహించలేం. ఏ కూర వండినా సరే అందులో ఒక ఉల్లిగడ్డ వేయాల్సిందే. ఉల్లిపాయ వేస్తేనే కర్రీ టేస్ట్ అనిపిస్తుంది. అంతేకాదు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి.. అందుకే.. ఉల్లి చేసిన మేలు తల్లి కూడా చేయదని పెద్దలు అంటుంటారు. అయితే మన మార్కెట్‌లో ఎర్ర ఉల్లితో పాటు తెల్ల ఉల్లిగడ్డ కూడా ఎక్కువగా కనిపిస్తుంటాయి. మరి వీటిలో ఏది బెటర్?

నిజానికి ఎర్ర ఉల్లితో పోలిస్తే తెల్ల ఉల్లిగడ్డల్లోనే ఆరోగ్యానికి మేలు చేసే గుణాలు ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా తెల్ల ఉల్లిగడ్డలో ఉండే విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్, ఫైటోన్యూట్రియెంట్ ఆరోగ్యానికి అంతే శ్రేయస్కరం కూడా.

3/6పచ్చిగా కానీ, ఉడికించి కానీ తెల్ల ఉల్లిగడ్డలను తీసుకోవచ్చు. రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేసే శక్తి ఉల్లిగడ్డలకు ఉందని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. తెల్ల ఉల్లిగడ్డలను ఔషధాల తయారీలో ఉపయోగిస్తారు.

# వింటర్‌లో ఈ పండును అసలు మిస్ అవకండి..!

జలుబు, జ్వరం, దగ్గు వంటి వైరల్ ఇన్ఫెక్షన్ల ముప్పు అధికంగా ఉండే శీతాకాలంలో ఇమ్యూనిటీని బలోపేతం చేసుకోవాలంటే ఆరోగ్యకర ఆహారం అధికంగా తీసుకోవాలి. ఎన్నో సీజనల్ ఫ్రూట్స్ మన శరీరానికి మేలు చేస్తుండగా వాటిలో శీతాఫలం ముందువరసులో ఉంటుంది. ఈ స్వీట్ ఫ్రూట్ ఎంతో రుచికరంగా ఉండటమే కాకుండా పోషకాల గనిగా వింటర్ డైట్‌లో అగ్రభాగాన నిలుస్తుంది. విటమిన్ సహా యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే శీతాఫలాలు రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి.

వీటిలో ఉండే ఏ విటమిన్లు, బీ6 గుండె, ఊపిరితిత్తులు మెరుగ్గా ఉండేందుకు కీలకం కాగా, కుంగుబాటు సమస్యల నుంచి బయటపడేందుకు కూడా ఈ పండులో ఉండే పదార్ధాలు ఉపకరిస్తాయి. శీతాఫలాల్లో ఉండే ఫైబర్‌తో మలబద్ధకం దూరమై జీర్ణక్రియ సాఫీగా సాగుతుంది. ఈ పండు శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడంతో చర్మం ఆరోగ్యంగా, యవ్వనంగా



మెరుస్తుంది.

ఇక శీతాఫలాల్లో ఉండే ఫ్లేవనాయిడ్లు, ఫెనోలిక్ కాంపౌండ్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను తగ్గిస్తాయి. దీంతో క్యాన్సర్, హృద్రోగం వంటి తీవ్ర అనారోగ్యాల ముప్పు తగ్గుతుంది. శీతాఫలాలు తరచూ తీసుకుంటే ఒత్తిడి తగ్గుతుందని డైటీషియన్ భావనా శర్మ చెప్పుకొచ్చారు. శీతాఫలాల్లో ఉండే పొటాషియంతో అధిక రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. ఇక శీతాఫలాలతో ఈ ఆరోగ్య ప్రయోజనాలు సొంతం చేసుకోవచ్చు

కంటి ఆరోగ్యం మెరుగు

బీపీకి చెక్

జీర్ణక్రియ మెరుగుదల

ఆర్థరైటిస్ నియంత్రణ

చర్మ సంరక్షణ

# వంటింట్లో ఇన్ని దివ్యౌషధాలున్నాయా.. మీరూ ట్రై చేయండి!



కూరగాయలు, దినుసులే వాడేవారు. అమ్మలూ, అమ్మమ్మలూ పూర్వకాలం నుంచీ వచ్చిన పద్ధతుల్లోనే వంటలు చేసేవారు. మనవాళ్లు వంటింట్లో ఉండితీరాలి అని చెప్పిన పదార్థాలకు ఎన్నో సుగుణాలున్నాయి. ఉదాహరణకు పోపులో వాడే ఇంగువ ఆహారానికి రుచిని అద్దడమే కాదు, జీర్ణశక్తిని వృద్ధి చేస్తుంది. అలాగే వంటల్లో జోడించే అల్లం జీర్ణకోశ సమస్యలను నివారిస్తుంది. పైత్యాన్ని, కీళ్ల నొప్పుల్నీ తగ్గిస్తుంది. వెల్లుల్లిలో క్యాన్సర్‌ను నివారించే సుగుణాలున్నాయి.

హైబీపీని నియంత్రించడంలోనూ పనికొస్తుంది. దాల్చిన చెక్క కూడా వాపుల్ని తగ్గించే స్వభావం ఉన్నదే. షుగర్ నియంత్రణలోనూ ఇది సహకరిస్తుంది. అంతెందుకు, వాసన కోసం వేసుకునే బిర్యానీ ఆకు జలుబు ఉపశమనానికి ఉపకరిస్తుంది. ఇందులో ఉండే సీనియోల్ సైనసైటిస్ వల్ల తలెత్తే అసౌకర్యాన్ని తగ్గిస్తుంది. పుదీనా ఆకు శ్వాసను తాజాగా ఉంచడమే కాదు, ఇరిటబుల్ బావెల్ సిండ్రోమ్‌ను తగ్గించడంలోనూ తోడ్పడు తుంది.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy